# Law should evolve to keep pace with tech advancements: TGCHE chief

## Urges students to embrace emerging technological and knowledge fields with their application

VRC PHANIHARAN
HYDERABAD

TELANGANA Council of Higher Education (TGCHE) Chairman Prof V Balakista Reddy stressed that laws must evolve to keep pace with rapid technological advances.

Delivering a keynote address at a seminar held at the Palamuru University College of Law on Saturday, he said, "when technology advances, the law must also move forward in alignment with it." He emphasised the need to frame laws with future requirements in mind, given the emergence of new technologies in sectors such as aviation, space, defence, maritime, information technology, and intellectual property." He explained that technology plays a pivotal role in the service sector amidst globalisation and noted that international agreements—such as the General Agreement on Trade in Services (GATS) under the WTO—are creating new opportunities for the sector. He further highlighted that digital communication, e-mail, and other technological mediums are enabling the exchange of services between providers and recipients located in different parts of the world. He highlighted that space technology currently benefits the public across various sectors, including communication, weather forecasting, agriculture, navigation, and disaster management. He explained that, alongside scientists' technological successes, an effective legal framework is needed to regulate this technology and safeguard public interests.



# పరిశ్రమే పాఠం



**అకాడమీ-ఇండస్ట్రీ మధ్య అంతరాన్ని తగ్గిచేందుకు 'రీచ్'**

- అవసరాలకు తగ్గట్టుగా సిలబస్‌లో మార్పులు
- 3న భారీ ఎత్తున జరిగే 'రీచ్'కార్యక్రమంలో విస్తృత స్థాయి మేధోమథనం
- 40 వర్సిటీలు.. 40 పరిశోధన కేంద్రాలు.. 20 టీ హబ్‌లు
- ఉన్నత విద్య నాణ్యతకు సరికొత్త అడుగులు

**-'రీచ్' ఏర్పాట్లపై 'సాక్షి'ఇంటర్వ్యూలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాల కిష్టారెడ్డి**

సాక్షి, హైదరాబాద్: సమాజాన్ని చదివినప్పుడే యువతకు ఉపాధి మార్గం సుగమం అవుతుంది. పరిశ్రమతో అనుబంధం పెరిగితేనే సంబంధం బలపడుతుంది. ఇది జరగాలంటే పరిశ్రమ-విద్యార్థి జీవితానికి వారధి అవసరం. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఇదే సరైన మార్గం. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి పలు అధ్యయనాల్లో ఇదే విషయం వెల్లడైంది. దీని ఆధారంగానే రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కంక్లేవ్ ఇన్ హైదరాబాద్ (రీచ్) పేరుతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వచ్చే నెల 3న జేఎన్‌టీయూహెచ్‌లో భారీ ఎత్తున ఈ కార్యక్రమం చేపడుతున్నారు. దేశంలోనే ఇది తొలి ప్రయోగం అంటున్న మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి 'సాక్షి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో 'రీచ్'కార్యక్రమం ఉద్దేశాలను వెల్లడించారు.

### ఏమిటీ 'రీచ్'?

పాలమూరులో పరిశ్రమలున్నాయి. అదే జిల్లాలో నిరుద్యోగులూ ఉన్నారు. పరిశ్రమల్లో పనిచేసే నైపుణ్యం వారికి ఉండటం లేదు. ఇది అకాడమీ-పరిశ్రమకు మధ్య అంతరాన్ని చెబుతోంది. దీన్ని తగ్గించడానికే రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కంక్లేవ్ ఇన్ హైదరాబాద్ (రీచ్) అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పరిశ్రమలకు ఏం కావాలి? ఎలాంటి పరిశోధనలు జరగాలి? ఎలాంటి విద్యా బోధన ఉండాలి? పరిశ్రమల అనుభవమే పాఠాలుగా మార్చడం ఎలా? వీటిని క్షుణ్ణంగా తెలుసుకోవడమే రీచ్ ఉద్దేశం.

### ఎవరు పాల్గొంటారు?

ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని 40 విశ్వవిద్యాలయాలు... మరో 40 పరిశోధన సంస్థలు... 20 వరకూ తెలంగాణ హబ్‌లకు ఆహ్వానాలు పంపాం. డీఆర్‌డీవో, బీడీఎల్, సీసీఎంబీ, భారత్ బయోటెక్, శాంత బయోటెక్ వంటి సంస్థలనూ ఆహ్వానించాం. డిగ్రీ నుంచి పీజీ వరకూ, సాంకేతిక కోర్సులు సహా... వాటి స్వరూపం ఎలా ఉండాలనే దానిపై స్పష్టమైన అభిప్రాయాలు వెల్లడిస్తారు. విదేశీ సంస్థలతో ఎంవోయూలు చేసుకునే కన్నా, మనకు దగ్గరలో ఉన్న సంస్థల భాగస్వామ్యం విద్య నాణ్యతను పెంచుతుంది. ఉపాధి అవకాశాలను రెట్టింపు చేస్తుంది. ఈ తరహా విజన్ ఉంటే, విద్యా రంగంలో పెట్టుబడులు తేవడం సులభమవుతుంది.

### ఎవరేం చేస్తారు?

భిన్నాభిప్రాయాలు సరికొత్త మార్పు తెస్తాయి. వర్సిటీలు మాత్రమే ప్రస్తుతం కోర్సుల సిలబస్‌ను రూపొందిస్తున్నాయి. ఇది పరిశ్రమల అవసరాలకు తగ్గట్లు ఉండటం లేదు. ఇందులో పరిశ్రమల అనుభవాన్ని తీసుకుంటే సిలబస్ మారుతుంది. అకాడమీ-ఇండస్ట్రీ మధ్య సంబంధం పెరిగితే ఇంటర్న్‌షిప్ సాధ్యం. ఇది నైపుణ్యాన్ని పెంచుతుంది. కొన్ని కొత్త కోర్సులకు నిపుణులైన అధ్యాపకుల కొరత ఉంది. పారిశ్రామిక రంగంలోని నిపుణులే అధ్యాపకులుగా తీసుకునే ప్రయత్నం కూడా రీచ్‌లో భాగం. ఈ తరహా మేధోమథనం ఈ కార్యక్రమంలో జరుగుతుంది. పరిశోధన సంస్థల భాగస్వామ్యం ఉన్నత విద్యలో నాణ్యమైన అనుభవ పూర్వక పరిశోధనలకు ఆస్కారం ఉంది. హైదరాబాద్ సంస్థల భాగస్వామ్యంతోనే భారత్‌లో ఎక్కడా లేని సరికొత్త కోర్సులు తేవడానికి ఇది దోహదపడుతుంది.

### ఏ తరహా అంతరాలున్నాయి?

భారత్‌లో నాలుగు వేల కాలేజీలున్నాయి. తెలంగాణలో 400 వరకూ ఉన్నాయి. వీటిలో ఎన్ని కాలేజీలు డిమాండ్ కోర్సులు అందిస్తున్నాయి. ఉదాహరణకు యానిమేషన్ రంగంలో రూ.వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. కానీ ఇందుకు తగ్గ కోర్సులు కాలేజీల్లో లేవు. మెరైన్ రంగం భారీగా విస్తరిస్తోంది. అవసరమైన నైపుణ్యంతో కూడిన కోర్సులు లేవు. ఈ రంగాల్లో పనిచేసేందుకు మానవ వనరులు ఎక్కడ్నుంచి వస్తాయి. ఉపాధి ఎక్కువ... వనరులు తక్కువ ఉన్న కోర్సుల అంతరం పూడ్చడానికి రీచ్ సహకరిస్తుంది.

### చర్చలో కీలకాంశాలేంటి?

రీచ్‌కు వచ్చే సంస్థల నుంచి అనేక అంశాలపై నివేదికలు కోరాం. విద్యా సంస్థలను బలోపేతం చేయడం, వాటి అవసరాలు ఏమిటి? ఇప్పటి వరకూ ఉన్న విధానాలు.. వాటి వల్ల జరిగేదేమిటి? ఏ సంస్థ నుంచి ఎలాంటి స్కిల్ పొందే వీలుంది? అకాడమీ- ఇండస్ట్రీ సమన్వయంతో పరిశోధన బలోపేతం ఎంత వరకూ సాధ్యం? ఎమర్జింగ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఏరియాలు ఏమిటి? స్కిల్ ట్రైనింగ్, పరిశోధనలకు నిధుల సమీకరణ ఇలా అనేక అంశాలపై ఆయా సంస్థలు నివేదికలు ఇస్తాయి. వీటిని క్రోడీకరించి విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తాం. వీలైనంత త్వరగా వీటిని కార్యాచరణలోకి తెచ్చే ప్రయత్నం చేయాలన్నది ఆలోచన.

INDIAN CHRONICLE
epaper.indianchronicledaily.com
16 Sep 2026 - Page 3

# Learners Academy Holds 24th Investiture Ceremony“




“Hyderabad, September 15 (Indian Chronicle) : Learners Academy conducted its 24th Investiture Ceremony at Lal Bahadur Indoor Stadium in Hyderabad with grandeur. More than 1,500 students, parents and staff members attended the event. The newly appointed student leadership team was presented with badges and administered the leadership oath. The march-past, flag formations, skating and karate demonstrations were among the highlights of the ceremony. The chief guest, Prof.(Dr.)V.Balakista Reddy, Chairman of the Telangana State Council of Higher Education, advised students to pursue higher goals and develop a strong sense of responsibility and leadership. Dr.Raj Narayan Mudiraj, State President of the Telangana Intellectuals Forum; Dr. Mohammed Akhtar Ali, Associate Professor at Osmania University; Dr.Sheikh Yasar Aman, Secretary of London Academy; and Sayeed Sophia, Board of Director, also participated and addressed the gathering. Learners Academy stated that for the past 24 years, it has been focusing not only on quality education but also on sports, leadership and the overall development of students. The academy is continuing its expansion with smart classrooms and a new school, it said.

# Begumpet cab driver murder: Maharashtra gang held for allegedly stealing cab

Hyderabad: The police have solved the murder case of Rajshekar (35), a cab driver from Begumpet, who was found dead at Rudraram in Patancheru.

The investigation revealed that a four-member gang from Maharashtra allegedly planned the murder to steal his cab. Rajshekhar, who was working as a cab driver and providing transportation services to employees of a software company, had gone missing after taking passengers in his vehicle.

# లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక




**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా సంగ్రామం) :**

లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక లాల్ బహదూర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరిగింది. 1,500 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కొత్త విద్యార్థి నాయకత్వ బృందానికి బ్యాడ్జిలు అందజేసి నాయకత్వ ప్రమాణం చేయించారు. మార్చ్‌పాస్ట్, జెండా విన్యాసాలు, స్కేటింగ్, కరాటే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.(డా.)వి. బాలకిష్టా రెడ్డి పాల్గొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు, బాధ్యత, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్‌నారాయణ్ ముదిరాజ్, ఓయూ అసోసియేట్ ప్రొ.డా.మొహమ్మద్ అక్తర్ ఆలీ, లండన్ అకాడమీ కార్యదర్శి డా.షేక్ యాసర్ అమన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయీద్ సోఫియా పాల్గొని ప్రసంగించారు. 24 ఏళ్లుగా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న లెర్నర్స్ అకాడమీ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లతో పాటు కొత్త పాఠశాల ద్వారా విస్తరణ కొనసాగిస్తున్నట్లు తెలిపింది.

ప్రజా సంగ్రామం

THE Rahnuma

# لرنرز اکیڈمی کی 24ویں تقریبِ حلف برداری کا شاندار انعقاد

## 1,500 سے زائد طلبہ، والدین اور عملے کی شرکت؛ نوجوان قائدین نے قیادت کا حلف اٹھایا

حیدرآباد۔15۔ستمبر (راست) لرنرز اکیڈمی کے زیرِ اہتمام 12 ستمبر 2026 کو لال بہادر انڈور اسٹیڈیم میں 24ویں تقریبِ حلف برداری (investiture ceremony) کا شاندار انعقاد عمل میں آیا۔ تقریب میں 1,500 سے زائد طلبہ، والدین اور عملے کے ارکان نے شرکت کی۔




اس موقع پر قیادت، ذمہ داری اور طلبہ کی کامیابیوں کا جشن منایا گیا۔ تقریب کے دوران نئی طلبہ قیادت کی ٹیم کی باقاعدہ تقرری عمل میں آئی۔ منتخب نوجوان قائدین کو بیاچس عطا کیے گئے، جس کے بعد انہوں نے قیادت کا حلف اٹھایا۔ تقریب میں شاندار مارچ پاسٹ، پرچم کشی کی مشق، اسکیٹنگ اور کراٹے کے مظاہرے بھی پیش کیے گئے، جنہیں شرکاء نے بے حد سراہا۔ تقریب کے مہمانِ خصوصی پروفیسر ڈاکٹر وی۔ بالا کستا ریڈی، چیئرمین تلنگانہ کونسل فار ہائر ایجوکیشن تھے۔ تین دہائیوں سے زائد عرصے پر محیط تجربہ رکھنے والے ممتاز ماہرِ تعلیم اور منتظم ڈاکٹر ریڈی، جے این ٹی یو حیدرآباد اور نالسار یونیورسٹی آف لا کے قائم مقام وائس چانسلر کے طور پر بھی خدمات انجام دے چکے ہیں۔ وہ فضائی، خلائی، دفاعی اور بحری قوانین کے معروف ماہر بھی ہیں۔ نوجوان قائدین سے خطاب کرتے ہوئے پروفیسر ریڈی نے طلبہ کو بلند مقاصد متعین کرنے، قائدانہ صلاحیتیں پیدا کرنے اور مستقبل کے پیشوں کے انتخاب میں سوچ سمجھ کر فیصلے کرنے کی ترغیب دی۔ انہوں نے مقصد، ذمہ داری اور بہترین کارکردگی کی اہمیت پر زور دیا۔ تقریب میں معروف سماجی کارکن اور کمیونٹی رہنما ڈاکٹر راج نارائن مدیراج کے علاوہ عثمانیہ یونیورسٹی کے شعبہ جغرافیہ کے اسوسی ایٹ پروفیسر اور لرنرز اکیڈمی کے مشاورتی بورڈ کے رکن ڈاکٹر محمد اختر علی نے بھی شرکت کی۔ لرنرز اکیڈمی گزشتہ 24 برسوں سے معاشرے کی خدمت انجام دے رہی ہے اور مناسب فیس میں معیاری تعلیم فراہم کرنے کے لیے پُرعزم ہے۔ ادارہ تعلیمی سرگرمیوں کے ساتھ ساتھ کھیلوں، قیادت اور طلبہ کی ہمہ جہت ترقی پر بھی یکساں توجہ دیتا ہے۔ ادارے کے مطابق، حال ہی میں اس کی چاروں موجودہ شاخوں میں اسمارٹ کلاس روم کی سہولیات کو مزید مستحکم کیا گیا ہے۔ داخلوں کی بڑھتی ہوئی طلب کے پیشِ نظر ایک نئے اسکول کا بھی آغاز کیا گیا ہے، جہاں تمام کلاس رومز کو اسمارٹ اسکرینوں سے آراستہ کیا گیا ہے۔ تقریب فخر، جوش اور خوشی کے ماحول میں اختتام پذیر ہوئی۔

ورزش ۔۔۔ کے ذریعہ بیماریوں کا علاج

www.vanajaupdates.com
వనజ అప్డేట్స్
తెలుగు దిన పత్రిక
RNI NO: TGTEL/26/A8853
అక్షరంతో సమరం
www.vanajaupdates.com
16 Sep 2026 - Page 4

# లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక




**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (వనజ అప్డేట్స్) :**
లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక లాల్ బహదూర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరిగింది. 1,500 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కొత్త విద్యార్థి నాయకత్వ బృందానికి బ్యాడ్జ్‌లు అందజేసి నాయకత్వ ప్రమాణం చేయించారు. మార్చ్‌పాస్ట్, జెండా విన్యాసాలు, స్కేటింగ్, కరాటే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.(డా.)వి.బాలకిష్టా రెడ్డి పాల్గొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు, బాధ్యత, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్‌నారాయణ్ ముదిరాజ్, ఓయూ అసోసియేట్ ప్రొ.డా.మొహమ్మద్ అక్తర్ ఆలీ, లండన్ అకాడమీ కార్యదర్శి డా.షేక్ యాసర్ అమన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయీద్ సోఫియా పాల్గొని ప్రసంగించారు. 24 ఏళ్లుగా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న లెర్నర్స్ అకాడమీ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లతో పాటు కొత్త పాఠశాల ద్వారా విస్తరణ కొనసాగిస్తున్నట్లు తెలిపింది.

అక్షర వేదం
16/09/2026 07:40 am
https://aksharavedam.in/epaper/

# లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక




**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (అక్షర వేదం)** లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక లాల్ బహదూర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరిగింది. 1,500 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కొత్త విద్యార్థి నాయకత్వ బృందానికి బ్యాడ్జిలు అందజేసి నాయకత్వ ప్రమాణం చేయించారు. మార్చ్‌పాస్ట్, జెండా విన్యాసాలు, స్కేటింగ్, కరాటే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.(డా.)వి.బాలకిష్టా రెడ్డి పాల్గొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు, బాధ్యత, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్‌నారాయణ్ ముదిరాజ్, ఓయూ అసోసియేట్ ప్రొ.డా.మొహమ్మద్ అక్తర్ ఆలీ, లండన్ అకాడమీ కార్యదర్శి డా. షేక్ యాసర్ అమన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయీద్ సోఫియా పాల్గొని ప్రసంగించారు. 24 ఏళ్లుగా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న లెర్నర్స్ అకాడమీ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లతో పాటు కొత్త పాఠశాల ద్వారా విస్తరణ కొనసాగిస్తున్నట్లు తెలిపింది.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
16 Sep 2026 - Page 4
epaper.visionandhra.in

# లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక




హైదరాబాద్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక లాల్ బహదూర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరిగింది. 1,500 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కొత్త విద్యార్థి నాయకత్వ బృందానికి బ్యాడ్జ్‌లు అందజేసి నాయకత్వ ప్రమాణం చేయించారు. మార్చ్‌పాస్ట్, జెండా విన్యాసాలు, స్కేటింగ్, కరాటే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.(డా.)వి.బాలకిష్టా రెడ్డి పాల్గొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు, బాధ్యత, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్‌నారాయణ్ ముదిరాజ్, ఓయూ అసోసియేట్ ప్రొ.డా.మొహమ్మద్ అక్తర్ ఆలీ, లండన్ అకాడమీ కార్యదర్శి డా.షేక్ యాసర్ అమన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయాద్ సోఫియా పాల్గొని ప్రసంగించారు. 24 ఏళ్లుగా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న లెర్నర్స్ అకాడమీ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లతో పాటు కొత్త పాఠశాల ద్వారా విస్తరణ కొనసాగిస్తున్నట్లు తెలిపింది.

# నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోండి

**నారాయణగూడ, న్యూస్‌టుడే:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవాలని, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ డా.బాలకిష్టారెడ్డి అన్నారు. మంగళవారం ఎల్బీ స్టేడియంలో లెర్నర్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కవాతు, జెండా విన్యాసాలు, స్కేటింగ్, కరాటే వంటి అంశాలు పిల్లల ప్రతిభకు అద్దంపట్టాయి. ముఖ్యఅతిథి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ... పిల్లలు భవిష్యత్తులో ఏ వృత్తి ఎంపిక చేసుకున్నా.. ఆయా విషయాల్లో ఆలోచనాత్మక నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజ్‌నారాయణ ముదిరాజ్, ఉస్మానియా అసోసియేట్ ప్రొ.డా.ముహమ్మద్ అక్తర్ అలీ, లండన్ అకాడమీ కార్యదర్శి డా.షేక్ యాసర్ అమన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయీద్ సోఫియాలు పిల్లలను అభినందించారు.




**విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసిన ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి తదితరులు**

# లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా

- విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపునకు ప్రాధాన్యం
- లక్ష్యం, బాధ్యత, అత్యుత్తమతతో ముందుకు సాగాలి: ప్రొ. బాలకిష్టా రెడ్డి

ఖైరతాబాద్ సెప్టెంబర్ 15( నవభూమి ప్రతినిధి)- లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుకను శనివారం లాల్ బహదూర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 1,500 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరై విద్యార్థుల నాయకత్వ ప్రతిభ, బాధ్యత, విజయాలను ఘనంగా చాటుకున్నారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థి నాయకత్వ బృందాన్ని అధికారికంగా నియమించారు. ఎంపికైన యువ నాయకులకు బ్యాడ్జిలు అందజేసి, నాయకత్వప్రమాణంచేయించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్, జెండా విన్యాసాలు, స్కేటింగ్, కరాటే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ప్రతిభను ఈ ప్రదర్శనలు ప్రతిబింబించాయి. కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. (డా.) వి. బాలకిష్టా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో అనుభవం కలిగిన డా. రెడ్డి విద్యావేత్తగా, పరిపాలకుడిగా విశేష సేవలందించారు. జేఎన్‌టీయూ-హైదరాబాద్, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా సంస్థలకు ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్‌గా కూడా సేవలందించారు. వాయు, అంతరిక్ష, రక్షణ, సముద్ర చట్టాలపై నిపుణుడిగా ఆయనకు గుర్తింపు ఉంది.

యువ విద్యార్థి నాయకులను ఉద్దేశించి ప్రొ. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. నాయకత్వ లక్షణాలను చిన్ననాటి నుంచే పెంపొందించుకోవాలని, భవిష్యత్ విద్య, వృత్తి ఎంపికల విషయంలో ఆలోచనాత్మక నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. లక్ష్యం, బాధ్యత, అత్యుత్తమత జీవితంలో విజయానికి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డా. రాజ్‌నారాయణ్ముదిరాజ్, ఉస్మానియావిశ్వవిద్యాలయం భూగోళశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డా. మొహమ్మద్ అక్తర్ అలీ, లండన్ అకాడమీ కార్యదర్శి డాక్టర్ షేక్ యాసర్ అమన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయీద్ సోఫియా తదితరులు పాల్గొని ప్రసంగించారు. గత 24 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలందిస్తున్న లెర్నర్స్ అకాడమీ అందుబాటు ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. విద్యతో పాటు క్రీడలు, నాయకత్వ నైపుణ్యాలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసానికి సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోంది. ఇటీవల సంస్థ తన నాలుగు ప్రస్తుత శాఖల్లో స్మార్ట్ క్లాస్‌రూమ్ సదుపాయాలను మరింత బలోపేతం చేసింది. విద్యార్థుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో స్మార్ట్ స్క్రీన్‌లతో కూడిన కొత్త పాఠశాలను కూడా ప్రారంభించి విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. విద్యార్థి నాయకుల నియామకంతో పాటు వారి ప్రతిభను ప్రదర్శించే కార్యక్రమాలతో వేడుక ఉత్సాహభరితంగా సాగింది. ఆత్మవిశ్వాసం, బాధ్యత, క్రమశిక్షణ, లక్ష్యసాధనతో భవిష్యత్ నాయకులుగా ఎదగడానికి విద్యార్థుల ప్రయాణానికి ఈ ఇన్వెస్టిచర్ వేడుక నాంది పలికింది.











# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి

- ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి



బహుమతి అందజేస్తున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**దిశ, హైదరాబాద్ బ్యూరో:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని ముందుకు సాగాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి అన్నారు. వారు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. లెర్నర్స్ అకాడమీ తన 24వ ఇన్వెస్టిచర్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్, వృత్తి ఎంపికల విషయంలో ఆలోచనాత్మక నిర్ణయాలు తీసుకోవాలని ప్రోత్సహించారు. లక్ష్యం, బాధ్యతలను గుర్తించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భూగోళశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ మొహమ్మద్ అక్తర్ అలీ, లండన్ అకాడమీ కార్యదర్శి డాక్టర్ షేక్ యాసర్ అమన్ ,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయీద్ సోఫియా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. లెర్నర్స్ అకాడమీ 24 సంవత్సరాలుగా సమాజానికి సేవలందిస్తూ నాణ్యమైన విద్యను అందించడానికి కట్టుబడి ఉందని కొనియాడారు. విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సంస్థ సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

METRO UDAYAM
Sunday September 13 2026

# The future of the country depends on the youth







**-Telangana Higher Education Council Chairman Professor V. Balakrishna Reddy**

**Chikkadapally, 12 September Metro Udayam** : The future of the country depends on the youth, said Professor V. Balakrishna Reddy, Chairman of the Telangana Higher Education Council. He said that it is the responsibility of the government to provide necessary guidelines to provide extensive job and employment opportunities to students in the fields of education, employment and technology. He attended the Graduation Day-2026 program of students of Avanti Educational Institutions organized at Madam Anjaiah Hall in Kacheguda as the chief guest and awarded degrees to the students. Speaking on the occasion, Professor V. Balakrishna Reddy advised the youth to develop their skills in accordance with the rapidly changing conditions in the context of globalization. He said that the youth, who constitute more than 50 percent of the country's population, have the power to change the future shape of the country. He warned that if students neglect education, they will have to face serious consequences in the future. He said that revolutionary changes are being made at the graduation level to further develop the education system in the state. He advised students to develop skills, technology and values along with their degrees. Avanti Group of Colleges Founder Chairman and former Minister M. Srinivasa Rao said that in the coming academic year, many new courses like Aviation, Airports, Airlines Management, Cyber Security, Environmental Studies, Security Studies etc. are being introduced. He said that his educational institution is working to make Telangana a beacon for the country through these new courses. He said that the main objective of his institutions is to provide education with high values. Srinivasa Rao said that he is very happy that lakhs of students who have studied in Avanti educational institutions are serving in high positions in the country and abroad. JNTU Director Prof. N. Venkataramana, Times of India Senior Manager, Osmania University Director Prof. Vijay Charan, Vice President Gautam Modi, Avanti Group of Colleges General Secretary Dr. Priyanka, Vice President Gautam Modi, Times of India Senior Managing Director Dominic Godfred, Avanti Group of Educational Institutions Director Y. Jayaprada, College Principal Prof. Naga Raju, Vice Principal Prof. Venugopal, College faculty, staff and others participated in the program.

ABN ఆంధ్రజ్యోతి

# ఉన్నత విద్య, ఉపాధి రంగాల్లో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్




పట్టాలు అందుకున్న విద్యార్థులతో ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, శ్రీనివాస్‌రావు, తదితరులు

బర్కత్‌పుర, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి):నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెడుతూ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి అన్నారు. శనివారం కాచిగూడలోని మున్నూరుకాపు భవనంలో అవంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి ముత్యంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్ఠం చేస్తూ గ్రాడ్యుయేషన్ స్థాయిలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని చెప్పారు. ముత్యంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ... తమ సంస్థలలో అన్ని రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, నాణ్యమైన విద్యతో పాటు నూటికి నూరు శాతం ప్లేస్‌మెంట్స్ కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వెంకటరమణ, ఓయూ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ చరణ్, ఉపాధ్యక్షుడు గౌతమ్ మోదీ, అవంతి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రియాంక, హెచ్ఆర్ డైరెక్టర్ వై. జయప్రద, ప్రిన్సిపాళ్లు పీహెచ్‌డీ శేష, డాక్టర్ పి.ఉమాపతిరెడ్డి, ప్రొఫెసర్ ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ పట్టా పండగ

- ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి.



ముషీరాబాద్,విశాల భారతి: దేశ జనాభాలో దాదాపు 50 శాతం మంది 26 27 ఏళ్ల లోపు యువతే ఉన్నారని వారికి నాణ్యమైన విద్యతో పాటు సరైన ఉపాధి మార్గదర్శకత్వం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాల కిష్టారెడ్డి పేర్కొన్నారు. కాచిగూడ లోని మున్నూరుకాపు భవన్ మ్యాడం అంజయ్య వేదికలో శనివారం నిర్వహించిన అవంతి కళాశాల పట్టభద్రుల దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. అనంతరం బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ యువత విద్యను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, అందుకే రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రాడ్యుయేషన్ స్థాయిలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. డిగ్రీ దండగ కాదు.. పండగ' అనే నినాదాన్ని నిజం చేస్తూ, మూడేళ్లు లేదా నాలుగేళ్ల చదువు పూర్తయిన వెంటనే విద్యార్థులకు ఉద్యోగావకాశాలు లభించేలా గత ఏడాది కాలంగా కసరత్తు చేసి సరికొత్త పాఠ్య ప్రణాళికను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వినూత్న కోర్సులను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. రక్షణ రంగం, విమానయానం, విమానాశ్రయాల నిర్వహణ, సముద్ర తీర భద్రత, అంతర్జాల రక్షణ, పర్యావరణ అధ్యయనం, రక్షణ అధ్యయనం వంటి మార్కెట్ ఆధారిత నూతన కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఇప్పటికే కొన్ని కళాశాలల్లో భద్రతా అధ్యయనాలు ప్రారంభించామని, రానున్న విద్యా సంవత్సరం నుంచి విమానయాన, సముద్ర భద్రత, రక్షణ రంగాలకు అవసరమైన నైపుణ్య కోర్సులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని వివరించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు మానవ వనరులను తీర్చిదిద్దడంలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆచార్య ఎన్. వెంకటరమణ, అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. ప్రియాంక, శ్రవణ్ కుమార్, ఎం.వి.ఎస్.ఎస్. నందీశ్, డాక్టర్ వై. జయప్రద, డాక్టర్ శేష తలసాయి, డాక్టర్ ఉమాపతి రెడ్డి, ఆచార్య ఎస్. అప్పారావు, డాక్టర్ బైస స్వాతి, డాక్టర్ బి. రాజ్ కమల్, డాక్టర్ ఎస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుప్రభ

# దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంది

## తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణా రెడ్డి




ఆబిడ్స్, సెప్టెంబర్ 12 (తెలుగుప్రభ) : దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణా రెడ్డి అన్నారు. నారాయణగూడలోని మాడం అంజయ్య హాల్‌లో శనివారం నిర్వహించిన అవంతి విద్యా సంస్థల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచీకరణ నేపథ్యంలో వేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. దేశ జనాభాలో దాదాపు 50 శాతానికి పైగా ఉన్న యువతకు దేశ భవిష్యత్తు రూపురేఖలను మార్చగల శక్తి ఉందని అన్నారు. విద్యార్థులు విద్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను మరింత అభివృద్ధి చేసేందుకు గ్రాడ్యుయేషన్ స్థాయిలో విప్లవా త్మక మార్పులు తీసుకువస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి, సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు విస్తృతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన మార్గదర్శకాలను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు డిగ్రీతో పాటు నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. అవంతి గ్రూప్స్ ఆఫ్ కాలేజెస్ ఫౌండర్ చైర్మన్, మాజీ మంత్రి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాబోయే విద్యా సంవత్సరంలో ఏవియేషన్, ఎయిర్‌పోర్ట్స్ అండ్ ఎయిర్‌లైన్స్ మేనేజ్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, సెక్యూరిటీ స్టడీస్ తదితర పలు నూతన కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ కొత్త కోర్సుల ద్వారా తెలంగాణను దేశానికి దిక్సూచిగా నిలిపేందుకు తమ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించడమే తమ సంస్థల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అవంతి విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన లక్షలాది మంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత పదవుల్లో సేవలందిస్తుండటం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. వెంకటరమణ, టైమ్స్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్, ఉస్మానియా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీ విజయ్ చరణ్, వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ మోడీ, అవంతి గ్రూప్స్ ఆఫ్ కాలేజెస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రియాంక, వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ మోడీ, టైమ్స్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ డొమినిక్ గాడ్‌ఫ్రెడ్, అవంతి గ్రూప్స్ విద్యాసంస్థల డైరెక్టర్ వై. జయప్రద, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ

# యువతపైనే దేశ భవిష్యత్

## తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి

**మన తెలంగాణ/కాచిగూడ :** దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండ లి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి అ న్నారు. విద్య, ఉపాధి, సాంకేతిక రంగా ల్లో విద్యార్థులకు విస్తృతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవ సరమైన మార్గదర్శకాలను అందించా ల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన పేర్కొన్నారు. కాచిగూడలోని మాదం అంజయ్య హాల్‌లో శనివారం నిర్వహించిన అవంతి విద్యాసంస్థల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే 2026 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచీక రణ నేపథ్యంలో వేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవా లని సూచించారు. దేశ జనాభాలో దాదా పు 50 శాతానికి పైగా ఉన్న యువతకు దేశ భవిష్యత్తు రూపురేఖలను మార్చ గల శక్తి ఉందని అన్నారు. అవంతి గ్రూప్స్ ఆఫ్ కాలే జెస్ ఫౌండర్ చైర్మన్, మాజీ మం త్రి ఎం. శ్రీని వాసరావు మాట్లాడుతూ రాబోయే వి ద్యా సంవత్సరంలో ఏవియేషన్, ఎయిర్ పో ర్ట్స్, ఎయిర్‌లైన్స్ మేనేజ్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, ఎన్విరాన్ మెంటల్ స్టడీస్, సెక్యూరిటీ స్టడీ స్ తదితర పలు నూతన కోర్సు లను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ కొత్త కోర్సుల ద్వారా తెలంగాణ ను దేశానికి దిక్సూచిగా నిలిపేందుకు తమ విద్యాసం స్థలు కృషి చేస్తున్నాయ ని చెప్పారు.




ఈ కార్యక్రమంలో జేఎన్టీ యూ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. వెంకటరమణ, టైమ్స్ ఆఫ్ ఇండియా సీని యర్ మేనేజర్, ఉస్మానియా యూని వర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ చరణ్, వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ మోడీ, అవంతి గ్రూప్స్ ఆఫ్ కాలేజెస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రియాంక, వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ మోడీ, టైమ్స్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ డొమినిక్ గాడ్‌ఫ్రెడ్, అవంతి గ్రూప్స్ విద్యా సంస్థల డైరెక్టర్ వై.జయప్రద, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. వేణుగోపాల్, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE. XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD
OS NO 568 2026
BETWEEN:
YESHAMALLA MERCY VIC-

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# గ్రాడ్యుయేషన్ స్థాయిలో విప్లవాత్మక మార్పులు

## ‘అవంతి’ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి




ప్రజాపక్షం / హిమాయత్‌నగర్:రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రాడ్యుయేషన్ స్థాయిలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి అన్నారు. డిగ్రీ దండగ కాదు.. పండగ' అనే నినాదాన్ని నిజం చేస్తూ మూడేళ్లు, నాలుగేళ్లు చదివిన వెంటనే విద్యార్థులకు కొలువులు లభించేలా సరికొత్త సిలబస్‌ను సిద్ధం చేసినట్టు తెలిపారు. శనివారం హైదరాబాద్ కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో అవంతి కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన బాలకిష్టా రెడ్డి విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేసి, మాట్లాడారు. రానున్న విద్యాసంవత్సరం నుంచి ఏవియేషన్, సముద్ర భద్రత, రక్షణ రంగాలకు అవసరమైన నైపుణ్య కోర్సులు అందుబాటులోకి తెస్తామన్నారు. మానవ వనరులను తీర్చిదిద్దడంలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జెఎన్‌టియుహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వెంకటరమణ, అవంతి విద్యాసంస్థల ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంక, శ్రవణ్ కుమార్, ఎం.వి.ఎస్.ఎస్. నందీశ్, డాక్టర్ వై.జయప్రద, డాక్టర్ శేష తలసాయి, డాక్టర్ ఉమాపతి రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

వార్త

13 Sep 2026 - Page 2

# డిగ్రీ దండగ కాదు.. పండగ

**-ఏవియేషన్, సముద్ర భద్రత, రక్షణ రంగాల్లో కోర్సులు**

**-రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.బాలకిష్టారెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

దేశ జనాభాలో దాదాపు 50 శాతం మంది 26-27 ఏళ్ల లోపు యువతే ఉన్నారని, వారికి నాణ్యమైన విద్యతో పాటు సరైన ఉపాధి మార్గదర్శకత్వం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. యువత విద్యను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, అందుకే రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రాడ్యుయేషన్ స్థాయిలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని ఆయన తెలిపారు. శనివారం కాచిగూడలోని మ్యాడం అంజయ్యహాల్‌లో అవంతి కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు డిగ్రీ పట్టాలను వారు అందజేశారు. డిగ్రీ విద్యలో మార్కెట్ ఆధారిత సంస్కరణలు తీసుకొస్తున్నామని, డిగ్రీ దండగ కాదు.. పండగ అనే నినాదాన్ని నిజం చేస్తూ, మూడేళ్లు లేదా నాలుగేళ్లు చదివిన వెంటనే విద్యార్థులకు కొలువులు లభించేలా గత ఏడాది కాలంగా కసరత్తు చేసి సరికొత్త సిలబస్‌ను సిద్ధం చేసినట్లు చైర్మన్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సరికొత్త కోర్సులను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రవేశపెడుతున్న నయా కోర్సులు: బీబీఏ డిఫెన్స్, ఏవియేషన్, ఎయిర్‌పోర్ట్స్ ఎయిర్‌లైన్ మేనేజ్‌మెంట్ బీబీఏ మ్యారిటైమ్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ సెక్యూరిటీ స్టడీస్ ఇప్పటికే కొన్ని కళాశాలల్లో సెక్యూరిటీ స్టడీస్ ప్రారంభించామని, రానున్న విద్యా సంవత్సరం నుంచి ఏవియేషన్, సముద్ర భద్రత, రక్షణ రంగాలకు అవసరమైన నైపుణ్య కోర్సులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అవంతి విద్యాసంస్థ చైర్మన్, మాజీ మంత్రి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, కొత్త కోర్సుల ద్వారా తెలంగాణను దేశానికి దిక్సూచిగా నిలిపేందుకు తమ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. వెంకటరమణ, ఉస్మానియా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీ విజయ్ చరణ్, వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ మోడీ, అవంతి గ్రూప్స్ ఆఫ్ కాలేజెస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రియాంక, వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ మోడీ, టైమ్స్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ డొమినిక్ గాడ్‌ఫ్రెడ్, అవంతి గ్రూప్స్ విద్యాసంస్థల డైరెక్టర్ వై. జయప్రద, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



**అవంతి కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి. చిత్రంలో అవంతి శ్రీనివాసరావు, ప్రొ. వెంకటరమణ, అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. ప్రియాంక తదితరులు**

సాక్షి

# డిగ్రీ విద్యలో విప్లవాత్మక మార్పులు

**ఉన్నత విద్యామండలి చైర్మన్**
**ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి**




విద్యార్థులతో బాలకిష్టారెడ్డి, శ్రీనివాస్‌రావు తదితరులు

**కాచిగూడ:** రాష్ట్ర విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ.. గ్రాడ్యుయేషన్ స్థాయిలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. యువతకు నాణ్యమైన విద్యతో పాటు సరైన ఉపాధి మార్గదర్శకత్వం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, యువతను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అన్నారు. కాచిగూడలోని మున్నూరుకాపు భవన్, మ్యాడం అంజయ్య హాల్లో అవంతి కళాశాల గ్రాడ్యుయేషన్ వేడుకలు శనివారం జరిగాయి. అవంతి సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. 'డిగ్రీ దండగ కాదు.. పండగ' అనే నినాదాన్ని నిజంచేస్తూ, మూడేళ్లు/నాలుగేళ్లు చదివిన వెంటనే విద్యార్థులకు కొలువులు లభించేలా విప్లవాత్మక మార్పులు చేపడుతున్నట్లు వెల్లడించారు. దీని కోసం ఏడాది కాలంగా కసరత్తు చేసి సరికొత్త సిలబస్ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మార్కెట్ అవసరాలకు తగ్గట్టు సరికొత్త కోర్సులను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. డిఫెన్స్ స్టడీస్, బీబీఏ మారిటైమ్ సెక్యూరిటీ, సైబర్‌సెక్యూరిటీ, ఎన్విరాన్‌మెంట్ స్టడీస్, ఎయిర్‌లైన్ మేనేజ్‌మెంట్, వంటి ఆధునిక కోర్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు మానవ వనరులను తీర్చిదిద్దడంలో రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని ఆకాంక్షించారు. జేఎన్టీయూ హెచ్, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. వెంకట రమణ, ప్రొఫెసర్ జి.విజయ చరణ్, ఎం.గౌతమ్, అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంక, శ్రవణ్ కుమార్, ఎంవిఎస్ఎస్.నందీశ్, డాక్టర్ వై.జయప్రద, డాక్టర్ శేష తలసాయి, డాక్టర్ ఉమాపతి రెడ్డి, ప్రొఫెసర్ ఎస్.అప్పారావు, డాక్టర్ బైస స్వాతి, డాక్టర్ బి.రాజ్ కమల్, డాక్టర్ ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# సాంకేతిక నైపుణ్యాలతో న్యాయ విద్యార్థులు రాణించాలి

-ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : మారుతున్న కాలానికి అనుగుణంగా న్యాయ విద్యార్థులు చట్టపరమైన పరిజ్ఞానంతో పాటు సాంకేతిక, ఆర్థిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్. వి.బాలకిష్టా రెడ్డి సూచించారు. కె.వి. రంగారెడ్డి లా కాలేజీ ఆధ్వర్యంలో వాణిజ్య చట్టాలు–సాంకేతిక పరిజ్ఞానం అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ గురు, శుక్రవారాల్లో నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటిఒ) పాత్రపై న్యాయ విద్యార్థులకు అవగాహన అవసరమన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. 21వ శతాబ్దం సాంకేతిక పరిజ్ఞానానికి చెందినదని, న్యాయ



విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. కీనోట్ స్పీకర్ ఇక్ఫాయ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వారికి సాంకేతిక, ఆర్థిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలు కీలకమన్నారు. వాణిజ్య, సాంకేతిక రంగాల్లో వేగంగా వస్తున్న మార్పులు న్యాయ రంగంపైనా ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.గౌరవ అతిథిగా పాల్గొన్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుత ప్రపంచంలో పోషిస్తున్న పాత్రపై మాట్లాడారు. సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా న్యాయ వ్యవస్థలోనూ మార్పులు అవసరమన్నారు. కె.వి. రంగారెడ్డి లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదులు తమ వృత్తిలో నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పాటించాలని సూచించారు.

సెమినార్‌లో దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, న్యాయ విద్యార్థులు 70కిపైగా పరిశోధనా పత్రాలను సమర్పించి, వాణిజ్య చట్టాలు, అంతర్జాతీయ వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృతంగా చర్చించారు. కళాశాల అధ్యక్షుడు ప్రొ. రాంచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ కె. వినోద్‌రెడ్డి, ఎ.వి. కాలేజ్ కరస్పాండెంట్ డా. కె. గౌతమి, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# న్యాయ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అవసరం



మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి

రాంనగర్: న్యాయ విద్యార్థులు చట్ట పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ప్రొ. వి. బాలకిష్టారెడ్డి సూచించారు. శుక్రవారం దోమలగూడ ఏవీ కళాశాలలో కేవీ రంగారెడ్డి లా కాలేజీ ఆధ్వర్యంలో 'వాణిజ్య చట్టాలు- సాంకేతిక పరిజ్ఞానం'పై సదస్సు జరిగింది. కార్యక్రమంలో కేవీ రంగారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Date : 12/09/2026 EditionName : TELANGANA( HYDERABAD ) PageNo :

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# సాంకేతిక నైపుణ్యాలతో న్యాయ విద్యార్థులు రాణించాలి

-ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మారుతున్న కాలానికి అనుగుణంగా న్యాయ విద్యార్థులు చట్టపరమైన పరిజ్ఞానంతో పాటు సాంకేతిక, ఆర్థిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్. వి.బాలకిష్టా రెడ్డి సూచించారు. కె.వి. రంగారెడ్డి లా కాలేజీ ఆధ్వర్యంలో వాణిజ్య చట్టాలు–సాంకేతిక పరిజ్ఞానం అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ గురు, శుక్రవారాల్లో నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటిఒ) పాత్రపై న్యాయ విద్యార్థులకు అవగాహన అవసరమన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. 21వ శతాబ్దం సాంకేతిక పరిజ్ఞానానికి చెందినదని, న్యాయ




విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. కీనోట్ స్పీకర్ ఇక్ఫాయ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వారికి సాంకేతిక, ఆర్థిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలు కీలకమన్నారు. వాణిజ్య, సాంకేతిక రంగాల్లో వేగంగా వస్తున్న మార్పులు న్యాయ రంగంపైనా ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.గౌరవ అతిథిగా పాల్గొన్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుత ప్రపంచంలో పోషిస్తున్న పాత్రపై మాట్లాడారు. సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా న్యాయ వ్యవస్థలోనూ మార్పులు అవసరమన్నారు. కె.వి. రంగారెడ్డి లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదులు తమ వృత్తిలో నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పాటించాలని సూచించారు.

సెమినార్‌లో దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, న్యాయ విద్యార్థులు 70కిపైగా పరిశోధనా పత్రాలను సమర్పించి, వాణిజ్య చట్టాలు, అంతర్జాతీయ వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృతంగా చర్చించారు. కళాశాల అధ్యక్షుడు ప్రొ. రాంచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ కె. వినోద్‌రెడ్డి, ఎ.వి. కాలేజ్ కరస్పాండెంట్ డా. కె. గౌతమి, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

# అంతర్జాతీయ వాణిజ్య చట్టాలకు ప్రాధాన్యం

కవాడిగూడ: న్యాయ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వృత్తిలో రాణించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణరెడ్డి అన్నారు. శుక్రవారం దోమలగూడలోని ఏవి కాలేజీలో కెవి రంగారెడ్డి లా కాలేజీ ఆధ్వర్యంలో వాణిజ్య చట్టాలు, సాంకేతిక పరిజ్ఞానం అనే అంశం పై జాతీయ స్థాయి సెమినార్ జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో అంతర్జాతీయ వాణిజ్య చట్టాల ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. భారత్‌లో అధిక సంఖ్యలో యువత ఉండడం గొప్ప మానవ వనరుగా మారిందని పేర్కొన్నారు. యువత విద్యతో పాటు నైపుణ్యాలను పెంచుకొని భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా సిద్ధం కావాలని పేర్కొన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వాణిజ్య రంగంలో వస్తున్న



సెమినార్‌లో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి తదితరులు

మార్పులకు అనుగుణంగా న్యాయ వ్యవస్థలో మార్పులు అవసరమన్నారు. కార్యక్రమంలో ఇక్ఫాయ్ యూనివర్సిటీ బీసీ ప్రొ.ఏ.వినయ్ కుమార్, లా కళాశాల ప్రిన్సిపాల్ డా.జైపాల్‌రెడ్డి, ప్రొ.రాంచంద్ర రెడ్డి, కరస్పాండెంట్ కె.వినోద్‌రెడ్డి, కె.గౌతమి, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి



ఏపీ కళాశాలలో జరిగిన సెమినార్‌లో మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ప్రొ. బాలకృష్ణారెడ్డి తదితరులు

# న్యాయ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో రాణించాలి

**కవాడిగూడ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** న్యాయవిద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో రాణించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి అన్నారు. దోమలగూడ ఏవీ కళాశాలలోని కేవీ రంగారెడ్డి లా కళాశాల ఆధ్వర్యంలో 'వాణిజ్య చట్టాలు-సాంకేతిక పరిజ్ఞానం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో అంతర్జాతీయ వాణిజ్య చట్టాల ప్రాధాన్యత పెరిగిపోతున్నదన్నారు. అత్యధిక సంఖ్యలో యువత ఉండటం భారతదేశానికి గొప్ప మానవ వనరుగా మారిందన్నారు. విద్యతోపాటు యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. న్యాయవిద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని దేశానికి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఇక్ఫాయ్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయ విద్య కేవలం చట్టాల పరిజ్ఞానానికే పరిమితం కాకుండా ఆర్థిక సాంకేతిక కమ్యూనికేషన్ నైపుణ్యాలతో కలిసి ఉండాలన్నారు. పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో న్యాయవాదులకు ప్రత్యేక గుర్తింపు, గౌరవ మర్యాదలు ఉన్నాయని, వాటిని నిలబెట్టుకునేలా న్యాయవాదులు తమ వృత్తిని బాధ్యతతో నిర్వహించాలన్నారు. కేవీ రంగారెడ్డి కళాశాల అధ్యక్షుడు ప్రొ॥ రాంచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. జైపాల్‌రెడ్డి, కరస్పాండెంట్ వినోద్‌రెడ్డి, ఏవీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.గౌతమి, అధ్యాపకులు, పరిశోధకులు, న్యాయ విద్యార్థులు, పలువిశ్వ విద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో రాణించాలి



## ● ప్రొ. వి. బాలకిష్టా రెడ్డి

**నవతెలంగాణ - ముషీరాబాద్**

న్యాయ విద్యార్థులు చట్టపరమైన పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా సిద్ధం కావాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షులు ప్రొ. వి. బాలకిష్టా రెడ్డి సూచించారు. శుక్రవారం కె.వి. రంగారెడ్డి లా కాలేజీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో దోమలగూడ ఏవీ కాలేజీలో 'వాణిజ్య చట్టాలు, సాంకేతిక పరిజ్ఞానం' అంశంపై జాతీయ సెమినార్ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ వాణిజ్య చట్టాల ప్రాధాన్యత రోజు రోజుకూ పెరుగుతోందన్నారు. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు, ప్రపంచ వాణిజ్య సంస్థ పాత్ర, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావాన్ని వివరించారు. భారత్‌లో యువత అధికంగా ఉండటం గొప్ప మానవ వనరని, దేశాభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషించాలన్నారు. 19వ శతాబ్దం యూరప్‌కు, 20వ శతాబ్దం అమెరికాకు చెందినవైతే, 21వ శతాబ్దం సాంకేతిక పరిజ్ఞానానికి చెందినదని, న్యాయ విద్యార్థులు కష్టపడి చదివి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. కీనోట్ స్పీకర్‌గా ఇక్ఫాయ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. ఎ. వినయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వారికి చట్ట పరిజ్ఞానంతో పాటు సాంకేతిక, ఆర్థిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అవసరమన్నారు. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుత ప్రపంచంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. సాంకేతిక అభివృద్ధితో వాణిజ్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా న్యాయ వ్యవస్థలోనూ మార్పులు అవసరమని వివరించారు. కె.వి. రంగారెడ్డి లా కాలేజీ ప్రిన్సి పాల్ డా. బి. జైపాల్ రెడ్డి సెమినార్ ఉద్దేశాలు, లక్ష్యాలను వివరించారు. న్యాయవా దులకు సమాజంలో ఉన్న ప్రత్యేక గుర్తింపు, గౌరవాన్ని నిలబెట్టుకునేలా వృత్తిని నిర్వ హించాలని సూచించారు. విద్యార్థులు చట్టపరమైన పరిజ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత, నైతిక విలువలను పెంపొందించుకోవాలన్నారు.కె.వి. రంగారెడ్డి లా కాలేజీ అధ్యక్షులు ప్రొ. రాంచంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల కర స్పాండెంట్ కె. వినోద్ రెడ్డి, ఏవీ కాలేజీ కరస్పాండెంట్ డా. కె. గౌతమి, అధ్యాపకులు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, పరిశోధకులు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ

# పేదలకు చట్టాలపై అవగాహన కల్పించాలి



**మన తెలంగాణ/హిమాయత్‌నగర్:** న్యాయ శాస్త్రంలో నేటి న్యాయ శాస్త్ర విద్యార్థులు సమాజంలో ఉన్న నిరుపేదలకు చట్టాల పట్ల అవగాహన కల్పించి వారిని జాగృతి పరుచాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి .బాలకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో లండన్ కేంబ్రిజ్ యూనివర్సిటీ మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో లండన్ న్యాయస్థానంలో పనిచేస్తున్న బారిష్టర్ డాక్టర్ మరియన్ కామిల్ ను మంగళవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు ఎలా సద్వినియోగం చేసుకోవాలో వాటి పరిరక్షణకు న్యాయ శాస్త్రంలో ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రొ. ధరం పాల్, న్యాయవాదులు డా. యాసర్, వశీయుద్దీన్, డా. సాజిద్ అలీ ఖాన్, కోఆర్డినేటర్ జి. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నవభూమి

2026 | నవభూమి | www.epaper.navabhoomi.in

# లండన్ బారిస్టర్ డాక్టర్ మరియం కామిల్‌కు

# తెలంగాణ మేధావుల ఫోరం ఘన సన్మానం!

■ ప్రముఖ మీడియా చట్టంలో లండన్‌లోని న్యాయస్థానంలో న్యాయవాది బారిష్టర్ డాక్టర్ మరియం కామిల్‌కి తెలంగాణ మేధావుల ఫోరంచే ఘన సన్మానం





**ఖైరతాబాద్ సెప్టెంబర్ 08 (నవభూమి ప్రతినిధి)**- తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో లండన్ కేంబ్రిజ్ యూనివర్సిటీ మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో లండన్ న్యాయస్థానంలో పనిచేస్తున్న బారిష్టర్ డాక్టర్. మరియం కామిల్‌కు తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్యాయశాస్త్రంలో అపారమైన అనుభవజ్ఞులు నల్సార్ లా యూనివర్సిటీ మాజీ రిజిస్టర్, హయ్యరికేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి .బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయ శాస్త్రంలో నేటి న్యాయ శాస్త్ర విద్యార్థులు సమాజంలోఉన్న నిరుపేదలకు చట్టాల పట్ల అవగాహన కలిగించి వారిని జాగృతి పరిచాలని సూచించారు. మానవ హక్కులు ఎలా సద్వినియోగం చేసుకోవాలో వారి వాటి పరిరక్షణకై న్యాయ శాస్త్రంలో ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఈ సందర్భంగా శాలువా, పూలమాల జ్ఞాపిక, ప్రశంసాపత్రంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో బారిష్టర్ డాక్టర్ మరియన్ కామిల్‌ను సన్మానించి అభినందించారు. డాక్టర్ బారిష్టర్ డాక్టర్ కామెంట్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుచదివి ప్రతిభతో పట్టబద్రులు అయ్యారు. అనంతరం భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక సంవత్సరం పాటు జ్యుడిషియల్ అసిస్టెంట్‌గా సేవలందించారు. ఆ తర్వాత ఆక్స్ఫర్డ్ లండన్లోని ఆక్స్ఫర్డ్విశ్వవిద్యాలయం నుండి బీసీఎల్ ,ఎంఫిల్ పిహెచ్డి న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు ప్రస్తుతం లండన్ కోర్టులో బారిస్టర్‌గా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ ముఖ్యంగా మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో నిష్ణాతతో పనిచేస్తున్నారు డాక్టర్ కామిల్ న్యాయ శాస్త్రంలో సుదీర్ఘమైన విశిష్టమైన సంప్రదాయ సంప్రదాయం కలిగిన కుటుంబానికి చెందినవారు ఈమె భర్త కూడా లండన్ కోర్టులో బారిస్టర్ గాపనిచేస్తున్నారు. ఆమె తండ్రి వాజిద్ అలీ కామిల్ తెలంగాణ హైకోర్టు, భారత సుప్రీంకోర్టు ముందు న్యాయమాదిగా న్యాయమూర్తి వాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు ఆమె సోదరుడు ఇబ్రహీం అలీ ఖాన్ తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల కోసం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రొఫెసర్ ధరం పాల్, న్యాయవాదులు డాక్టర్ యాసర్, వశీయుద్దీన్, డాక్టర్ సాజిద్ అలీ ఖాన్, కోఆర్డినేటర్ జి. వేణుగోపాల్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ న్యాయ కళాశాల విద్యార్థి విద్యార్థినిలు బారిష్టర్ డాక్టర్ మరియం కామిల్ లండన్ లో ఉన్న న్యాయ వ్యవస్థ పై ప్రశ్నోత్తరాలు వేసి న్యాయ శాస్త్రంపై , అక్కడి న్యాయ శాస్త్రం ఏ విధంగా ఉంటుందో దానిపై చర్చించి చర్చించారు

విజయక్రాంతి
VOICE OF TELANGANA

# బారిష్టర్ డాక్టర్ మరియం కామిల్‌కు ఘన సన్మానం



ముషీరాబాద్, సెప్టెంబర్ 8 (విజయ క్రాంతి): లండన్ కోర్టులో ప్రముఖంగా మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో బారిష్టర్గా పనిచేస్తున్న డాక్టర్ మరియం కామిల్‌ను తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలి చైర్మన్, న్యాయశాస్త్ర నిపుణులు, నల్సార్ లా యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి ఆమెను శాలువా, పూలమాల, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు నిరుపేదలకు చట్టాలపై అవగాహన కల్పించి, మానవ హక్కుల పరిరక్షణపై ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్బీ పూర్తి చేసిన డాక్టర్ మరియం కామిల్, భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఏడాది పాటు జ్యుడీషియల్ అసిస్టెంట్గా సేవలందించారు. అనంతరం ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో బీసీఎల్, ఎంఫిల్, పీహెచ్డీ పూర్తి చేసి ప్రస్తుతం లండన్ కోర్టులో బారిష్టర్గా కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రొఫెసర్ ధరం పాల్, న్యాయవాదులు డాక్టర్ యాసర్, వశీయుద్దీన్, డాక్టర్ సాజిద్ అలీ ఖాన్, కోఆర్డినేటర్ జి. వేణుగోపాల్ పాల్గొన్నారు. వివిధ న్యాయ కళాశాలల విద్యార్థులు లండన్ న్యాయ వ్యవస్థపై డాక్టర్ మరియం కామిల్తో ప్రశ్నోత్తరాలు నిర్వహించారు.

సూర్య
www.suryaa.com
09 Sep 2026 - Page 5

# లండన్ న్యాయస్థాన న్యాయవాదికి ఘన సన్మానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో లండన్ కేంబ్రేజ్ యూనివర్సిటీ మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో లండన్ న్యాయస్థానంలో పనిచేస్తున్న బారిష్టర్ డాక్టర్. మరియం కామిల్ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ న్యాయశాస్త్రంలో అపారమైన అనుభవజ్ఞులు నల్సార్ లా యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ , హయ్యరికేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి .బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయ శాస్త్రంలో నేటి న్యాయ శాస్త్ర విద్యార్థులు సమాజంలో ఉన్న నిరుపేదలకు చట్టాల పట్ల అవగాహన కలిగించి వారిని జాగృతి పరిచాలని సూచించారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాల జ్ఞాపిక మరియు ప్రశంసాపత్రంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో బారిష్టర్ డాక్టర్ మరియన్ కామిల్ ను సన్మానించి అభినందించారు. డాక్టర్ బారిష్టర్ డాక్టర్ కామెంట్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గాాదీచదివి ప్రతిభతో పట్టబద్రులు అయ్యారు. అనంతరం భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక సంవత్సరం పాటు జ్యుడిషియల్ అసిస్టెంట్ గా సేవలందించారు. ఆ తర్వాత ఆక్స్ఫర్డ్ లండన్ లోని ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి బీసీఎల్ ,ఎంఫిల్ పిహెచ్డి న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు ప్రస్తుతం లండన్ కోర్టులో బారిస్టర్ గా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ ముఖ్యంగా మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో నిపృ నాన్నతో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల కోసం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రొఫెసర్ ధరం పాల్, న్యాయవాదులు డాక్టర్ యాసర్, వశీయుద్దీన్, డాక్టర్ సాజిద్ అలీ ఖాన్, కోఆర్డినేటర్ జి. వేణుగోపాల్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ న్యాయ కళాశాల విద్యార్థి విద్యార్థినిలు బారిష్టర్ డాక్టర్ మరియం కామిల్ లండన్ లో ఉన్న న్యాయ వ్యవస్థ పై ప్రశ్నోత్తరాలు వేసి న్యాయ శాస్త్రంపై , అక్కడి న్యాయ శాస్త్రం ఏ విధంగా ఉంటుందో దానిపై చర్చించి చర్చించారు.

# قانون کے علم کو انسانی حقوق کے تحفظ کا وسیلہ بنایا جائے : پروفیسر وی بالا کستا ریڈی

## تلنگانہ انٹلیکچول فورم کی جانب سے لندن کی معروف بیرسٹر ڈاکٹر مریم کامل کی تہنیت

حیدرآباد (راست) قانون محض کتابوں اور عدالتوں تک محدود علم نہیں بلکہ انسانی حقوق کے تحفظ، معاشرتی انصاف کے قیام اور کمزور طبقات کو ان کے حقوق سے آگاہ کرنے کا ایک موثر ذریعہ ہے۔ قانون کے طلبہ کو چاہیے کہ وہ اپنی علمی صلاحیتوں کو سماج کے پسماندہ اور معاشی طور پر کمزور طبقات کی رہنمائی اور ان کے قانونی حقوق کے تحفظ کے لیے استعمال کریں۔ ان خیالات کا اظہار پروفیسر وی بالا کستا ریڈی (چیئرمین تلنگانہ اسٹیٹ کونسل فار ہائر ایجوکیشن) نے کیا۔ تلنگانہ انٹلیکچول فورم (TIF) کے زیرِ اہتمام تلنگانہ اسٹیٹ کونسل فار ہائر ایجوکیشن، مانصاحب ٹینک میں لندن میں پریکٹس کرنے والی ممتاز بیرسٹر ڈاکٹر مریم کامل کی تہنیتی تقریب منعقد ہوئی۔ اس موقع پر انہیں قانون اور



بالخصوص میڈیا و انفارمیشن لا کے شعبہ میں نمایاں خدمات کے اعتراف میں شال، گلپوشی، مومنٹو اور توصیفی سند پیش کی گئی۔ تقریب سے خطاب کرتے ہوئے پروفیسر وی بالا کستا ریڈی نے قانون کے طلبہ پر زور دیا کہ وہ انسانی حقوق، ان کے صحیح استعمال اور تحفظ سے متعلق گہری واقفیت حاصل کریں۔ انہوں نے کہا کہ معاشرے میں ایسے افراد اور خاندانوں کی بڑی تعداد موجود ہے جو اپنے بنیادی قانونی حقوق سے ناواقف ہیں۔ ایسے میں قانون کے طلبہ اور نوجوان قانونی ماہرین کی ذمہ داری ہے کہ وہ عوام میں قانونی شعور بیدار کریں اور ضرورت مندوں کی رہنمائی کریں۔ انہوں نے کہا کہ انسانی حقوق کی پاسداری کسی بھی مہذب معاشرے کی بنیادی ضرورت ہے اور قانون کی تعلیم کا حقیقی مقصد اس وقت پورا ہوتا ہے جب اس کے ذریعے انصاف، مساوات اور انسانی وقار کا تحفظ ممکن ہو۔ اس موقع پر ڈاکٹر مریم کامل کی علمی و پیشہ ورانہ خدمات پر روشنی ڈالتے ہوئے بتایا گیا کہ انہوں نے عثمانیہ یونیورسٹی سے ایل ایل بی امتیاز کے ساتھ مکمل کیا۔ بعد ازاں انہوں نے ایک سال تک چیف جسٹس آف انڈیا کے جوڈیشل اسٹنٹ کی حیثیت سے خدمات انجام دیں۔ اعلیٰ قانونی تعلیم کے لیے انہوں نے یونیورسٹی آف آکسفورڈ سے BCL، MPhil اور PhD in Law کی ڈگریاں حاصل کیں۔ ڈاکٹر مریم کامل اس وقت میٹرکس چیمبرس، لندن سے وابستہ بیرسٹر کی حیثیت سے خدمات انجام دے رہی ہیں اور بالخصوص میڈیا اور انفارمیشن لا، ہتکِ عزت، پرائیوسی، ڈیٹا پروٹیکشن، خفیہ معلومات اور ہراسانی سے متعلق مقدمات میں قانونی مشاورت اور پیروی کرتی ہیں۔ ڈاکٹر مریم کامل کا شمار ان قانونی ماہرین میں ہوتا ہے جنہوں نے ہندوستان اور برطانیہ، دونوں کے قانونی نظام کا قریب سے مطالعہ اور عملی تجربہ حاصل کیا ہے۔ وہ مختلف اہم میڈیا مقدمات میں بھی قانونی خدمات انجام دے چکی ہیں۔ ان کی علمی و قانونی صلاحیتوں کے اعتراف میں انہیں مختلف اعزازات اور اسکالرشپس سے بھی نوازا جا چکا ہے۔ تقریب کا ایک اہم پہلو قانون کے مختلف کالجوں سے آئے ہوئے طلبہ کے ساتھ ڈاکٹر مریم کامل کا سوال و جواب کا خصوصی سیشن تھا۔ طلبہ نے لندن کے قانونی نظام، وہاں عدالتوں کے طریقہ کار، قانونی پیشہ کے عملی تقاضوں اور ہندوستان و برطانیہ کے قانونی نظام میں پائے جانے والے فرق سے متعلق سوالات کیے۔ ڈاکٹر مریم کامل نے طلبہ کے سوالات کے جوابات دیتے ہوئے اپنے عملی تجربات سے انہیں واقف کرایا اور قانونی شعبہ میں تحقیق، مطالعہ اور پیشہ ورانہ دیانت داری کی اہمیت پر زور دیا۔ اس موقع پر ڈاکٹر راج نارائن مدیراج (صدر تلنگانہ انٹلیکچول فورم)، ڈاکٹر محمد اختر علی (سکریٹری)، پروفیسر دھرم پال، ایڈوکیٹس وحی الدین اور ڈاکٹر ساجد علی خان، کوآرڈینیٹر جی وینو گوپال کے علاوہ وکلا، ماہرین تعلیم اور مختلف قانون کالجوں کے طلبہ موجود تھے۔

**Saaz e Deccan**

روزنامہ ساز دکن حیدرآباد

## ریاستی خبریں








Sakshi | Hyd...
paper.sakshi.com
సాక్షి

# డాక్టర్ మరియం కామిల్‌కు సన్మానం

**అబిడ్స్:** తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో లండన్ కేంబ్రిజ్ యూనివర్సిటీలో పనిచేస్తున్న బారిష్టర్ డాక్టర్ మరియం కామిల్‌ను సన్మానించారు. మంగళవారం ఆమెను మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణరెడ్డి జ్ఞాపిక అందజేశారు. నగరానికి చెందిన ఆమె మానవ హక్కుల పై, మీడియా చట్టాలపై పలు కేసులు



ఛేదిస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అక్తర్ అలీ, ప్రొఫెసర్ ధరంపాల్, డాక్టర్ సాజీద్ అలీఖాన్, జి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

# హక్కుల గురించి తెలుసుకోవాలి

- బారిష్టర్ డాక్టర్ మరియం కామిల్ కు తెలంగాణ మేధావుల ఫోరం ఘన సన్మానం



మరియం కామిల్ ను సన్మానిస్తున్న మేధావుల ఫోరం నాయకులు

**దిశ, హైదరాబాద్ బ్యూరో:** ప్రతి ఒక్కరూ తమ హక్కుల గురించి తెలుసుకోవాలని హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లండన్ కేంబ్రిడ్జి యూనివర్సిటీ మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో లండన్ న్యాయస్థానంలో పనిచేస్తున్న బారిష్టర్ డాక్టర్ మరియం కామిల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయ శాస్త్రంలో నేటి న్యాయ శాస్త్ర విద్యార్థులు సమాజంలో ఉన్న నిరుపేదలకు చట్టాలపై అవగాహన కలిగించి వారిని జాగృతి పర్చాలని సూచించారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక సంవత్సరం పాటు జ్యుడీషియల్ అసిస్టెంట్‌గా సేవలందించిన ఆయన.. లండన్‌లోని ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి బీసీఎల్, ఎంఫిల్, పీహెచ్‌డీ న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారని, ప్రస్తుతం లండన్ కోర్టులో బారిస్టర్‌గా న్యాయవాద వృత్తిని కొనసాగిన్నారని తెలిపారు. ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా సన్మానం అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేధావుల కోసం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రొఫెసర్ ధరం పాల్, న్యాయవాదులు డాక్టర్ యాసర్, వశీయుద్దీన్, డాక్టర్ సాజిద్ అలీ ఖాన్, కోఆర్డినేటర్ జీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక
www.samajikatelanganadaily.com
సామాజిక తెలంగాణ
Circulated to Hyderabad
చీఫ్ ఎడిటర్ పాదిల వెంకటరమణ
మా గళం ప్రజల కోసం
09 Sep 2026 - Page 3

# బారిష్టర్ డా.మరియం కామిల్‌కు ఘన సన్మానం



**బషీర్ బాగ్, సెప్టెంబర్ 08 (సామాజిక తెలంగాణ) :**

తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో లండన్ కేంబ్రిజ్ యూనివర్సిటీ మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో లండన్ న్యాయస్థానంలో పనిచేస్తున్న బారిష్టర్ డాక్టర్. మరియం కామిల్ కు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ న్యాయశాస్త్రంలో అపారమైన అనుభవజ్ఞులు నల్సార్ లా యూనివర్సిటీ మాజీ రిజిస్టర్, హయ్యరికేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి .బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయ శాస్త్రంలో నేటి న్యాయ శాస్త్ర విద్యార్థులు సమాజంలో ఉన్న నిరుపేదలకు చట్టాల పట్ల అవగాహన కలిగించి వారిని జాగృతి పరిచాలని సూచించారు. మానవ హక్కులు ఎలా సద్వినియోగం చేసుకోవాలో వారి వాటి పరిరక్షణకై న్యాయ శాస్త్రంలో ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఈ సందర్భంగా శాలువా, పూలమాల జ్ఞాపిక ప్రశంసాపత్రంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో బారిష్టర్ డాక్టర్ మరియన్ కామిల్ ను సన్మానించి అభినందించారు. డాక్టర్ బారిష్టర్ డాక్టర్ కామెంట్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎల్ ఎల్ బి చదివి ప్రతిభతో పట్టభద్రులు అయ్యారు. అనంతరం భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక సంవత్సరం పాటు జ్యుడిషియల్ అసిస్టెంట్ గా సేవలందించారు. ఆ తర్వాత ఆక్స్ఫర్డ్ లండన్ లోని ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి బీసీఎల్ ,ఎంఫిల్ పిహెచ్డి న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు ప్రస్తుతం లండన్ కోర్టులో బారిస్టర్ గా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ ముఖ్యంగా మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో నిష్పు నాన్నతో పనిచేస్తున్నారు డాక్టర్ కామిల్ న్యాయ శాస్త్రంలో సుదీర్ఘమైన విశిష్టమైన సంప్రదాయ సంప్రదాయం కలిగిన కుటుంబానికి చెందినవారు ఈమె భర్త కూడా లండన్ కోర్టులో బారిస్టర్ గా పనిచేస్తున్నారు. ఆమె తండ్రి వాజిద్ అలీ కామిల్ తెలంగాణ హైకోర్టు మరియు భారత సుప్రీంకోర్టు న్యాయమాదిగా న్యాయమూర్తి వాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు ఆమె సోదరుడు ఇబ్రహీం అలీ ఖాన్ తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల కోసం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రొఫెసర్ ధరం పాల్, న్యాయవాదులు డాక్టర్ యాసర్, వశీయుద్దీన్, డాక్టర్ సాజిద్ అలీ ఖాన్, కోఆర్డినేటర్ జి. వేణుగోపాల్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ న్యాయ కళాశాల విద్యార్థి విద్యార్థినిలు బారిష్టర్ డా.కామిల్ లండన్ లో ఉన్న న్యాయ వ్యవస్థ పై ప్రశ్నోత్తరాలు వేసి న్యాయ శాస్త్రంపై , అక్కడి న్యాయ శాస్త్రం ఏ విధంగా ఉంటుందో దానిపై చర్చించి చర్చించారు

# TELANGANA INTELLECTUALS FORUM FELICITATES BARRISTER DR. MARIAM KAMIL, PROMINENT MEDIA LAW ADVOCATE PRACTISING IN LONDON



Hyderabad, The Telangana Intellectuals Forum, State Branch, felicitated *Barrister Dr. Mariam Kamil, a distinguished legal professional practising in the London courts, particularly in cases relating to **media law* and associated legal matters. Speaking on the occasion, *Professor V. Balakrishna Reddy*, Chairman of the Telangana State Council of Higher Education and an eminent legal scholar with extensive experience in the field of law, former Registrar of NALSAR University of Law, and former Chairman of the Higher Education-related committee, emphasised the important role of law students in society. He advised students of law to create awareness among economically weaker sections of society about their legal rights and the laws available for their protection. Professor Balakrishna Reddy further stressed the importance of understanding *human rights, their proper utilisation, and their protection*, and encouraged students to develop a strong awareness of the rights guaranteed under the legal system. On the occasion, Barrister Dr. Mariam Kamil was honoured with a *shawl, flower garland, memento and certificate of appreciation* at the office of the Telangana State Council of Higher Education. Dr. Mariam Kamil completed her *LL.B. from Osmania University* with distinction. She subsequently served for one year as a *Judicial Assistant to the Chief Justice of India. She later pursued higher studies in law at the **University of Oxford, London, where she obtained a **BCL, MPhil and PhD in Law*. She is currently practising as a *Barrister in the London courts, with particular expertise in cases concerning **media law*. Dr. Kamil comes from a distinguished family with a long-standing tradition in the legal profession. Her husband also practises as a Barrister in the London courts. Her father, *Mr. Wajid Ali Kamil, practises as an advocate before the **Telangana High Court and the Supreme Court of India. Her brother, **Mr. Ibrahim Ali Khan*, is also practising as an advocate in the Telangana High Court. The programme was attended by *Dr. Raj Narayan Mudiraj, President of the Telangana Intellectuals Forum, State Branch; **Dr. Akhter Ali, Secretary; **Professor Dharam Pal; advocates **Wasiyuddin* and *Dr. Sajid Ali Khan; Coordinator **G. Venugopal*; and others. Students from various law colleges actively participated in the programme. They interacted with Barrister Dr. Mariam Kamil through a question-and-answer session and discussed the *legal system in London*, its functioning, and various aspects of the practice of law there. The interaction provided the students with valuable insights into the differences and practical functioning of legal systems in India and the United Kingdom.

हिंदी डेली
आपकी बात- हमारे साथ
September 9, 2026
Page no:8 | hindidaily.net

# तेलंगाना मेधावी मंच द्वारा लंदन में कार्यरत प्रसिद्ध बैरिस्टर डॉ. मरियम कामिल का भव्य सम्मान

**हैदराबाद (एजन्सी),**

---------------

तेलंगाना मेधावी मंच की राज्य शाखा के तत्वावधान में लंदन की अदालतों में विशेष रूप से मीडिया कानून से संबंधित मामलों में कार्यरत प्रसिद्ध बैरिस्टर डॉ. मरियम कामिल का भव्य सम्मान किया गया।इस अवसर पर तेलंगाना राज्य उच्च शिक्षा परिषद के अध्यक्ष, प्रख्यात विधिवेत्ता, नालसार विधि विश्वविद्यालय के पूर्व रजिस्ट्रार तथा उच्च शिक्षा से संबंधित विभिन्न पदों पर कार्य कर चुके प्रोफेसर वी. बालकृष्ण रेड्डी ने कहा कि आज के विधि छात्रों की समाज के प्रति महत्वपूर्ण जिम्मेदारी है। उन्होंने विद्यार्थियों से आग्रह किया कि वे समाज के आर्थिक रूप से कमजोर और गरीब वर्गों को उनके कानूनी अधिकारों तथा कानूनों के प्रति जागरूक करें और उन्हें अपने अधिकारों के प्रति सजग बनाएं।उन्होंने आगे कहा कि प्रत्येक व्यक्ति को मानवाधिकारों के उचित उपयोग तथा उनकी सुरक्षा के संबंध में जागरूक होना चाहिए। विधि के विद्यार्थियों को संविधान एवं कानून द्वारा प्रदत्त अधिकारों की गहरी समझ विकसित करनी चाहिए, ताकि वे समाज में न्याय और अधिकारों की रक्षा में प्रभावी भूमिका निभा



सकें।इस अवसर पर तेलंगाना राज्य उच्च शिक्षा परिषद के कार्यालय में बैरिस्टर डॉ. मरियम कामिल को शॉल, पुष्पमाला, स्मृति-चिह्न एवं प्रशंसा-पत्रप्रदान कर सम्मानित किया गया।बैरिस्टर डॉ. मरियम कामिल ने उस्मानिया विश्वविद्यालय से एलएल.बी. (LL.B.) की शिक्षा प्राप्त की और उत्कृष्ट प्रदर्शन के साथ स्नातक की उपाधि हासिल की। इसके पश्चात उन्होंने एक वर्ष तक भारत के मुख्य न्यायाधीश के न्यायिक सहायक के रूप में अपनी सेवाएं प्रदान कीं।इसके बाद उन्होंने ऑक्सफोर्ड विश्वविद्यालय, लंदन से कानून के क्षेत्र में उच्च शिक्षा प्राप्त की तथा *BCL, MPhil और PhD (Law) की उपाधियां अर्जित कीं। वर्तमान में वह लंदन की अदालतों में बैरिस्टर के रूप में वकालत कर रही हैं और विशेष रूप से मीडिया कानून से संबंधित मामलों में कार्य कर रही हैं।डॉ. मरियम कामिल ऐसे प्रतिष्ठित परिवार से संबंध रखती हैं, जिसकी कानून के क्षेत्र में लंबे समय से विशिष्ट परंपरा रही है। उनके पति भी लंदन की अदालतों में बैरिस्टर के रूप में कार्यरत हैं।

उनके पिता वाजिद अली कामिल तेलंगाना उच्च न्यायालय तथा भारत के सर्वोच्च न्यायालय के समक्ष अधिवक्ता के रूप में प्रैक्टिस करते हैं। उनके भाई इब्राहिम अली खान भी तेलंगाना उच्च न्यायालय में अधिवक्ता के रूप में कार्यरत हैं।इस अवसर पर तेलंगाना मेधावी मंच के राज्य शाखा अध्यक्ष डॉ. राज नारायण मुदिराज, सचिव डॉ. अत्तर अली, प्रोफेसर धर्मपाल, अधिवक्ता वसीयुद्दीन, डॉ. साजिव अली खान तथा समन्वयक जी. वेणुगोपाल सहित अन्य गणमान्य व्यक्ति उपस्थित रहे।कार्यक्रम में विभिन्न विधि महाविद्यालयों के छात्र-छात्राओं ने भी सक्रिय रूप से भाग लिया। विद्यार्थियों ने बैरिस्टर डॉ. मरियम कामिल से लंदन की न्याय व्यवस्था, वहां की कानूनी प्रक्रिया तथा कानून के व्यावहारिक स्वरूप से संबंधित प्रश्न पूछे। इस दौरान विद्यार्थियों और डॉ. कामिल के बीच प्रश्नोत्तर एवं विचार-विमर्श हुआ, जिससे विद्यार्थियों को ब्रिटेन की न्याय व्यवस्था और वहां कानून के व्यावहारिक कार्यान्वयन के बारे में महत्वपूर्ण जानकारी प्राप्त हुई।

# బారిష్టర్ డాక్టర్.మరియం కామిల్ కు ఘన సన్మానం.

హైదరాబాద్, కానుక ప్రతినిధి: తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్వర్యంలో లండన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో లండన్ న్యాయస్థానంలో పనిచేస్తున్న బారిష్టర్ డాక్టర్. మరియం కామిల్ కు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ న్యాయశాస్త్రంలో అపారమైన అనుభవజ్ఞులు నల్సార్ లా యూనివర్సిటీ మాజీ రిజిస్టర్, హయ్యర్‌ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి .బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయ శాస్త్రంలో నేటి న్యాయ శాస్త్ర విద్యార్థులు సమాజంలో ఉన్న నిరుపేదలకు చట్టాల పట్ల అవగాహన కలిగించి వారిని జాగృతి పరిచాలని సూచి ంచారు. మానవ హక్కులు ఎలా సద్వినియోగం చేసుకోవాలో వారి వాటి పరిరక్షణకై న్యాయ శాస్త్రంలో ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఈ సందర్భంగా శాలువా, పూలమాల జ్ఞాపిక ప్రశంసాపత్రంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో బారిష్టర్ డాక్టర్ మరియమ్ కామిల్ ను సన్మానించి అభినందించారు. డాక్టర్ బారిష్టర్ డాక్టర్ కామెంట్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎల్ ఎల్ బి చదివి ప్రతిభతో పట్టభద్రులు అయ్యారు. అనంతరం భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక సంవత్సరం పాటు జ్యుడిషియల్ అసిస్టెంట్ గా



సేవలందించారు. ఆ తర్వాత ఆక్స్ఫర్డ్ లండన్ లోని ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి బీసీఎల్ ,ఎంఫిల్ పిహెచ్డి న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు ప్రస్తుతం లండన్ కోర్టులో బారిస్టర్ గా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ ముఖ్యంగా మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో నిష్ణాతురాలిగా పనిచేస్తున్నారు డాక్టర్ కామిల్ న్యాయ శాస్త్రంలో సుదీర్ఘమైన విశిష్టమైన సంప్రదాయ సంప్రదాయం కలిగిన కుటుంబానికి చెందినవారు ఈమె భర్త కూడా లండన్ కోర్టులో బారిస్టర్ గా పనిచేస్తున్నారు. ఆమె తండ్రి వాజిద్ అలీ కామిల్ తెలంగాణ హైకోర్టు మరియు భారత సుప్రీంకోర్టు న్యాయవాదిగా న్యాయమూర్తి వాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు ఆమె సోదరుడు ఇబ్రహీం అలీ ఖాన్ తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల కోసం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రొఫెసర్ ధరం పాల్, న్యాయవాదులు డాక్టర్ యాసర్, వసీయుద్దీన్, డాక్టర్ సాజిద్ అలీ ఖాన్, కోఆర్డినేటర్ జి. వేణుగోపాల్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ న్యాయ కళాశాల విద్యార్థి విద్యార్థినిలు బారిష్టర్ డా.కామిల్ లండన్ లో ఉన్న న్యాయ వ్యవస్థ పై ప్రశ్నోత్తరాలు వేసి న్యాయ శాస్త్రం పై . అక్కడి న్యాయ శాస్త్రం ఏ విధంగా ఉంటుందో దానిపై చర్చించి చర్చించారు.

INDIAN CHRONICLE
epaper.indianchronicledaily.com
09 Sep 2026 - Page 3

# Bar-at-Law Dr.Mariam Kamil Honoured



"Hyderabad, September 08 (Indian Chronicle) : Dr.Mariam Kamil, a barrister practising in media law cases before courts in London, was felicitated by the Telangana Intellectuals Forum, State Chapter, under the leadership of its president Dr.Raj Narayan Mudiraj. Telangana State Council of Higher Education Chairman and former NALSAR Registrar Prof. V.Balakrishna Reddy urged law students to create legal awareness among underprivileged sections and work towards protecting human rights. Dr.Kamil holds an LL.B. from Osmania University and a BCL, M.Phil and Ph.D.from Oxford University. She has also served as a Judicial Assistant to the Chief Justice of India. Forum secretary Dr.Akhtar Ali, Prof. Dharam Pal, advocates Dr.Yasar, Wasiyuddin and Dr.Sajid Ali Khan, and coordinator G.Venugopal attended the programme. Students also interacted with Dr. Kamil in a question-and-answer session on the London legal system.

ప్రజా విశ్వంభర
VISHWAMBHARA తెలుగు దినపత్రిక
RNI No:TGTEL/25/A1676
అక్షరం సాక్షిగా...
epaper.vishvambhara.com
09 Sep 2026 - Page 7

# బారిష్టర్ డా. మరియం కామిల్‌కు ఘన సన్మానం



విశ్వంభర, బషీర్‌బాగ్: తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో లండన్ న్యాయస్థానంలో బారిష్టర్‌గా సేవలందిస్తున్న డా. మరియం కామిల్‌ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలి చైర్మన్, న్యాయశాస్త్ర నిపుణుడు ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి ఆమెను శాలువా, పూలమాల, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు నిరుపేదలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన డా. మరియం కామిల్ అనంతరం భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి జ్యుడిషియల్ అసిస్టెంట్‌గా సేవలందించారు. ఆ తర్వాత ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి ప్రస్తుతం లండన్ కోర్టులో బారిష్టర్‌గా, ముఖ్యంగా మీడియా చట్టానికి సంబంధించిన కేసుల్లో పనిచేస్తున్నారు. కార్యక్రమంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా. రాజ్‌నారాయణ ముదిరాజ్, కార్యదర్శి డా. అక్తర్ అలీ, ప్రొఫెసర్ ధర్మపాల్, న్యాయవాదులు డా. యాసర్, వశీయుద్దీన్, డా. సాజిద్ అలీఖాన్, కోఆర్డినేటర్ జి. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. వివిధ న్యాయ కళాశాలల విద్యార్థులు డా. మరియం కామిల్‌తో లండన్ న్యాయ వ్యవస్థపై ప్రశ్నోత్తరాలు నిర్వహించారు.

# GOV. UNVEILS HIGHER EDUCATION RENEWAL JOURNAL

DC CORRESPONDENT
HYDERABAD, SEPT. 5

How universities can renew their academic systems, respond to technological and global changes, and strengthen research and innovation constitutes the latest issue of the Telangana Journal of Higher Education (TJHE), released by Governor Shiv Pratap Shukla on Saturday.

The Volume 2, Issue 1 (January-June 2026) issue, titled "Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps," is an international, peer-reviewed biannual journal published by the Telangana Council of Higher Education (TGCHE). It focuses on contemporary issues and emerging developments in higher education.

Releasing the journal, Shukla said academic platforms such as TJHE give scholars, teachers, researchers and policymakers an opportunity to deliberate on emerging challenges, exchange knowledge and explore innovative approaches to advance higher education.The Governor appreciated TGCHE chairman Prof. V. Balakista Reddy and his team for promoting research, academic scholarship and informed discourse through the journal. He also appreciated the council's initiatives to strengthen research culture and academic excellence in Telangana.

Shukla expressed the hope that TJHE would contribute to "evidence-based research and policy dialogue" and emerge as a significant scholarly platform for higher education in Telangana and beyond.

Reddy said the journal reflected TGCHE's commitment to strengthening research culture, promoting academic excellence and facilitating meaningful policy dialogue in higher education. TGCHE secretary Prof. Sriram Venkatesh was also present.

Reddy also briefed the Governor about the Research Education Advancement Conclave in Hyderabad.

हिन्दी मिलाप



लोकभवन में तेलंगाना जर्नल ऑफ हायर एजुकेशन का विमोचन करते राज्यपाल शिव प्रताप शुक्ला।

Hindi Milap Edition
Sep 06, 2026 Page No. 15
Powered by: erelego.com



# Governor unveils *Telangana Journal of Higher Education*

Governor and Chancellor Shiv Pratap Shukla on Saturday launched the Telangana Journal of Higher Education (TJHE), Issue-1 (January-June 2026), published by the Telangana State Council of Higher Education (TSCHE). Themed Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps, the international, peer-reviewed journal aims to promote research and discussion on contemporary developments in higher education. Chairman V. Balakishta Reddy, thanking Mr. Shukla for his support, said the journal reflects the Council's commitment to academic excellence and meaningful research.

हिन्दी मिलाप

# उच्च शिक्षा में सुधार और अनुसंधान पर ध्यान केंद्रित करें विश्वविद्यालय : राज्यपाल

**हैदराबाद, 5 सितंबर-(मिलाप ब्यूरो)** तेलंगाना के राज्यपाल शिव प्रताप शुक्ला ने कहा कि विश्वविद्यालयों को तकनीकी प्रगति, कौशल की बदलती आवश्यकताओं और वैश्विक विकास के अनुरूप समय-समय पर अपने शैक्षणिक और शैक्षिक ढांचे का नवीनीकरण करना चाहिए। साथ ही शैक्षिक मानकों को सुदृढ़ करने के लिए अंतर्विषयक शिक्षा, अनुसंधान और नवाचार तथा अंतरराष्ट्रीय शैक्षणिक सहयोग को बढ़ावा देना चाहिए।

आज यहाँ जारी प्रेस विज्ञप्ति के अनुसार, राज्यपाल ने आज लोकभवन में तेलंगाना जर्नल ऑफ हायर एजुकेशन के द्वितीय खंड, प्रथम अंक का विमोचन किया। तेलंगाना उच्च शिक्षा परिषद द्वारा प्रकाशित इस अंतरराष्ट्रीय, सहकर्मी-समीक्षित अर्धवार्षिक जर्नल का विषय 21वीं सदी में विश्वविद्यालय : नवीनीकरण, सुधार और रोडमैप है। राज्यपाल ने उच्च शिक्षा के समकालीन मुद्दों और उभरते घटनाक्रमों पर आधारित जर्नल पर प्रसन्नता व्यक्त करते हुए तेलंगाना उच्च शिक्षा परिषद के अध्यक्ष प्रो. वी. बालकिस्ता रेड्डी और पूरी टीम के प्रयासों की सराहना की। उन्होंने कहा कि इस जर्नल के माध्यम से उच्च शिक्षा पर अनुसंधान, शैक्षणिक छात्रवृत्ति और ज्ञानवर्धक चर्चा को बढ़ावा मिलेगा। टीजेएचई जैसे शैक्षणिक मंच विद्वानों, शिक्षकों, शोधकर्ताओं और नीति निर्माताओं को उभरती चुनौतियों पर विचार-विमर्श करने, ज्ञान का आदान-प्रदान करने तथा उच्च शिक्षा की उन्नति के लिए नए दृष्टिकोण तलाशने के मूल्यवान अवसर प्रदान करते हैं। उन्होंने उम्मीद जताई कि यह जर्नल तेलंगाना और उससे आगे उच्च शिक्षा के लिए महत्वपूर्ण मंच बनकर उभरेगा।

अवसर पर तेलंगाना उच्च शिक्षा परिषद के अध्यक्ष प्रो. वी. बालकिस्ता रेड्डी ने उच्च शिक्षा क्षेत्र को निरंतर प्रोत्साहन और समर्थन देने के लिए राज्यपाल के प्रति आभार व्यक्त किया। उन्होंने कहा कि यह जर्नल उच्च शिक्षा में सार्थक नीतिगत संवाद की सुविधा प्रदान करने के प्रति परिषद की प्रतिबद्धता को दर्शाता है। अवसर पर प्रो. वी. बालकिस्ता रेड्डी ने राज्यपाल को हैदराबाद में आगामी 26 सितंबर को आयोजित होने वाले रिसर्च एजुकेशन एडवांसमेंट कॉन्क्लेव के बारे में भी विस्तृत जानकारी दी। उन्होंने कहा कि यह कॉन्क्लेव उच्च शिक्षा संस्थानों और अन्य हितधारकों को साझा मंच पर लाएगा, ताकि राज्य में अनुसंधान, नवाचार और सहयोग के पारिस्थितिक तंत्र को मजबूत किया जा सके।

# एयरपोर्ट के पास

**हैदराबाद, 5 सितंबर-(मिलाप ब्**
आरजीआई एयरपोर्ट पुलिस थानांतर्गत र
अंतरराष्ट्रीय एयरपोर्ट के पास शमशाब
चालक को चाकू की नोक पर लूटने वाले
को गिरफ्तार कर न्यायिक हिरासत में
गया। पुलिस ने मामले में एक युवक
नाबालिगों समेत तीन आरोपियों को गिरफ
उनके कब्जे से लूटा गया सेलफोन, नकदी
वारदात में इस्तेमाल चाकू बरामद किया

पुलिस ने बताया कि दो दिन पहले त

# Governor calls for reforms and research focus in higher education

**Dr Srinivas Vooradi**

**HYDERABAD**



"Universities should periodically renew their academic and educational frameworks in response to technological advancements, evolving skill requirements and global developments," said Governor Shiv Pratap Shukla. Releasing Volume-II, Issue-I of the Telangana Journal of Higher Education (TJHE), published by the Telangana Council of Higher Education (TGCHE), at Lok Bhavan here on Saturday, the Governor has called upon universities to continuously undertake reforms in line with the changing landscape of higher education and accord greater priority to research, innovation and knowledge creation. The Governor said universities had a crucial role to play in equipping young people with the knowledge and skills required to meet the demands of the future..

The Governor also extended his greetings to teachers on the occasion of National Teachers' Day and said their contribution to nation-building and shaping future generations was invaluable. The latest issue of TJHE, themed "Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps", provides a platform for research-based discourse on contemporary issues in higher education, he said. He stressed the need to promote interdisciplinary education, research and innovation, and international academic collaborations to strengthen educational standards. Academic platforms such as TJHE could facilitate the exchange of knowledge among researchers, faculty members, educationists and policymakers and contribute to informed policy discussions on higher education, he said.

He also appreciated the journal for securing both online and print ISSN recognition through the ISSN Network. The Governor appreciated the efforts being made under the leadership of TGCHE Chairman Prof. V. Balakista Reddy to strengthen the research culture and promote academic excellence in the State. Prof. V. Balakista Reddy briefed the Governor about the Research Education Advancement Conclave in Hyderabad (REACH)-2026, scheduled to be held in Hyderabad on September 26.

The conclave would deliberate on research and innovation, institutional collaboration and the future of higher education. TGCHE Secretary Prof. Sriram Venkatesh was also present. Earlier, Vice-Chancellor of Sri Konda Laxman Telangana Horticultural University (SKLTGHU) Dr. D. Raji Reddy, , and Padma Shri awardee and Founder-Chairman of the Ushalakshmi Breast Cancer Foundation and renowned breast cancer surgeon Dr. P. Raghu Ram, , called on Governor Shri Shiv Pratap Shukla at Lok Bhavan.

# TJHE volume on higher education reforms released

ENS @Hyderabad

GOVERNOR and Chancellor Shiv Pratap Shukla released the second volume, first issue (January-June 2026) of the Telangana Journal of Higher Education (TJHE), brought out by the Telangana Council of Higher Education (TGCHE).

Themed "Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps," the international, peer-reviewed bi-annual journal focuses on contemporary issues and emerging developments in higher education.

Shukla said platforms such as TJHE would enable scholars, and policymakers to deliberate on emerging challenges.



# Governor unveils *Telangana Journal of Higher Education*

Governor and Chancellor Shiv Pratap Shukla on Saturday launched the Telangana Journal of Higher Education (TJHE), Issue-1 (January-June 2026), published by the Telangana State Council of Higher Education (TSCHE). Themed Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps, the international, peer-reviewed journal aims to promote research and discussion on contemporary developments in higher education. Chairman V. Balakishta Reddy, thanking Mr. Shukla for his support, said the journal reflects the Council's commitment to academic excellence and meaningful research.

# GOV. UNVEILS HIGHER EDUCATION RENEWAL JOURNAL

DC CORRESPONDENT
HYDERABAD, SEPT. 5

How universities can renew their academic systems, respond to technological and global changes, and strengthen research and innovation constitutes the latest issue of the Telangana Journal of Higher Education (TJHE), released by Governor Shiv Pratap Shukla on Saturday.

The Volume 2, Issue 1 (January-June 2026) issue, titled "Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps," is an international, peer-reviewed biannual journal published by the Telangana Council of Higher Education (TGCHE). It focuses on contemporary issues and emerging developments in higher education.

Releasing the journal, Shukla said academic platforms such as TJHE give scholars, teachers, researchers and policymakers an opportunity to deliberate on emerging challenges, exchange knowledge and explore innovative approaches to advance higher education.The Governor appreciated TGCHE chairman Prof. V. Balakista Reddy and his team for promoting research, academic scholarship and informed discourse through the journal. He also appreciated the council's initiatives to strengthen research culture and academic excellence in Telangana.

Shukla expressed the hope that TJHE would contribute to "evidence-based research and policy dialogue" and emerge as a significant scholarly platform for higher education in Telangana and beyond.

Reddy said the journal reflected TGCHE's commitment to strengthening research culture, promoting academic excellence and facilitating meaningful policy dialogue in higher education. TGCHE secretary Prof. Sriram Venkatesh was also present.

Reddy also briefed the Governor about the Research Education Advancement Conclave in Hyderabad.



'తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా, బాలకిష్టారెడ్డి తదితరులు

# సంస్కరణలు, పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలి: గవర్నర్

సాక్షి, హైదరాబాద్: ఉన్నత విద్యారంగంలో మార్పులకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు నిరంతరం సంస్కరణలు చేపట్టి పరిశోధన, ఆవిష్కరణలు, జ్ఞాన సృష్టికి ప్రాధాన్యమివ్వాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతను జ్ఞానం, నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయాలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. దేశ నిర్మాణంలో, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రచురించిన 'తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్'రెండో సంపుటి, ఒకటో సంచికను ఈ సందర్భంగా గవర్నర్ ఆవిష్కరించారు. ఈ జర్నల్ ఉన్నత విద్యారంగంలో సమకాలీన అంశాలపై పరిశోధనాత్మక చర్చకు దోహదపడుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, మారు తున్న నైపుణ్య అవసరాలు, ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు తమ విద్యా విధానాలను పునరుద్ధరించుకోవాలని గవర్నర్ సూచించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో పరిశోధనా సంస్కృతి, అకడమిక్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేసేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. సెప్టెంబర్ 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ హైదరాబాద్(రీచ్)'-2026 సదస్సు గురించి బాలకిష్టారెడ్డి గవర్నర్‌కు వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

**గవర్నర్‌తో ఉద్యాన వర్సిటీ వీసీ భేటీ**

సాక్షి, హైదరాబాద్: శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ డి.రాజిరెడ్డి తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లాను శనివారం లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్‌లో నిర్వహించనున్న విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి సంబంధించిన అంశాలను గవర్నర్‌కు వివరించారు. తెలంగాణలో ఉద్యాన రంగం ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై గవర్నర్‌తో చర్చించారు. ఉద్యాన పంటల సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరును వివరించారు.

తెలుగుప్రభ
మన భాష, మన పత్రిక



# పరిశోధనాత్మక చర్చలకు టీజేహెచ్ఈ వేదిక

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

## తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వాల్యూమ్ విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (తెలుగుప్రభ): ఉన్నత విద్యారంగంలో పరిశోధన, అకడమిక్ చర్చలకు మరింత ప్రాధాన్యం కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రచురిస్తున్న తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీజేహెచ్ఈ) తాజా సంచికను గవర్నర్, ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. టీజేహెచ్ఈ వాల్యూమ్ – 2, సంచిక – 1 (జనవరి – జూన్ 2026) 'యూనివర్సిటీస్ ఇన్ ది ట్వెంటీ ఫస్ట్ సెంచరీ–రెన్యువల్, రిఫార్మ్స్ అండ్ రోడ్ మ్యాప్' ప్రధాన అంశంతో వెలువడింది. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. ఉన్నత విద్యలో సమకాలీన పరిణామాలు, సవాళ్లు, సంస్కరణలు, భవిష్యత్ మార్గాలపై పరిశోధనాత్మక చర్చలకు టీజేహెచ్ఈ వేదికగా నిలుస్తోందన్నారు. పరిశోధకులు, అధ్యాపకులు, పండితులు, విధాన నిర్ణేతలు తమ ఆలోచనలు, పరిశోధన ఫలితాలను పరస్పరం పంచుకునేందుకు ఇటువంటి అకడమిక్ వేదికలు ఎంతో అవసరమన్నారు. పరిశోధనా సంస్కృతిని బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రంలో అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించేందుకు తెలంగాణ ఉన్నత విద్యామండలి చేస్తున్న కృషిని అభినందించారు. తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధారిత పరిశోధన, ఉన్నత విద్యా విధానాలపై నిర్మాణాత్మక చర్చలకు దోహదపడాలని గవర్నర్ ఆకాంక్షించారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఒక ప్రముఖ శాస్త్రీయ వేదికగా టీజేహెచ్ఈ ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధనా సంస్కృతిని బలోపేతం చేయడం, అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడం, ఉన్నత విద్యపై అర్థవంతమైన విధానపరమైన చర్చలకు వేదిక కల్పించడం మండలి ప్రధాన లక్ష్యాలని చెప్పారు. హైదరాబాద్‌లో ఈ నెల 26న నిర్వహించనున్న 'రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కాన్‌క్లేవ్' వివరాలను ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఈ సందర్భంగా గవర్నర్‌కు వివరించారు. పరిశోధన, ఆవిష్కరణలు, సంస్థాగత సహకారం, ఉన్నత విద్య భవిష్యత్తుపై చర్చించేందుకు విద్యాసంస్థలు, వివిధ భాగస్వామ్య వర్గాలను ఒకే వేదికపైకి తీసుకురావడమే కాన్‌క్లేవ్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య, పరిశోధన, ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు.

# వర్సిటీలు పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలి: గవర్నర్

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యలో పరిశోధన, ఆవిష్కరణలకు ప్రాధాన్యమివ్వాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత విద్యా మండలి ప్రచురించిన తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంచికను శనివారం లోక్‌భవన్‌లో ఆయన విడుదల చేశారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలో పరిశోధనా సంస్కృతి, అకడమిక్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేసేందుకు చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు.



జర్నల్‌ను ఆవిష్కరిస్తున్న గవర్నర్. చిత్రంలో వెంకటేశ్, బాలకిష్టారెడ్డి

## 26న పరిశోధనా సంస్థలతో సదస్సు...

ఈ నెల 26న హైదరాబాద్‌లో రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కాంక్లేవ్ ఇన్ హైదరాబాద్(రీచ్)ను నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు బాలకిష్టారెడ్డి తెలిపారు. పరిశోధనలు, ఆవిష్కరణలు, సంస్థల మధ్య సహకారం, ఉన్నత విద్య భవిష్యత్‌లో సదస్సులో చర్చిస్తామని పేర్కొన్నారు. అందుకు హైదరాబాద్‌లోని వందకుపైగా పరిశోధనా సంస్థలకు లేఖలు రాశామన్నారు. కార్యక్రమంలో విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, విద్యామండలి ఓఎస్‌డీ రాధాకృష్ణ పాల్గొన్నారు.

# 26న 'రీచ్' కాన్‌క్లేవ్ : బాలకిష్టారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని యూనివర్సిటీలను రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్లతో అనుసంధానించేందుకు రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కాన్‌క్లేవ్(రీచ్)ను నిర్వహించనున్నట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 26న జేఎన్టీయూలో ఈ కాన్‌క్లేవ్ జరుగనున్నట్టు చెప్పారు. శనివారం లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో భేటీ అయిన ఆయన, ఈ కార్యక్రమానికి గవర్నర్‌ను ఆహ్వానించారు. ఉన్నత విద్యా పరిశోధన, ఆవిష్కరణలకు సంస్థాగత సహకారం కోసం ఈ కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డీఆర్‌డీవో, నైపర్, సెస్, సీసీఎంబీ, ఇకార్, టిస్ వంటి వంద సంస్థలను ఆహ్వానించినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా గవర్నర్.. 'తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వాల్యూమ్ -2'ను ఆవిష్కరించారు.

ఆదివారం । 13 । సెప్టెంబర్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

## 16న టీజీ సీపీగెట్ తొలి జాబితా విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్): టీజీ సీపీగెట్–2026 తొలి జాబితాను ఈనెల 16న విడుదల చేయనున్నట్లు ఓయూ పీజీ అడ్మిషన్స్ డైరెక్టర్ పాండురంగా రెడ్డి శనివారం తెలిపారు. వరుసగా మూడ్రోజులు సెలవుల కారణంగా ఈనెల 14న విడుదల కావాల్సిన పీజీ సీట్లు సాధించిన అభ్యర్థుల తొలి జాబితాను వాయిదా వేసినట్లు వెల్లడించారు. వివిధ వర్సిటీల్లో 48 వేల పీజీ సీట్లకు ఎంట్రన్స్ టెస్ట్‌లో 43 వేల మంది అర్హత సాధించగా మొదటి విడదత కౌన్సెలింగ్‌కు 24 వేల మంది అభ్యర్థులు హాజరైనట్లు పేర్కొన్నారు.

## నేడు బీఈడీ రెండో జాబితా విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్): టీజీ ఎడ్‌సెట్–2026 రెండో విడత కౌన్సెలింగ్‌లో సీట్లు సాధించిన బీఈడీ విద్యార్థుల జాబితాను ఆదివారం విడుదల చేయనున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ పాండురంగా రెడ్డి శనివారం తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

ఈనాడు ఆదివారం సెప్టెంబరు 13, 2026

# నేటి నుంచి ఎంఫార్మసీ చివరి విడత కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: ఎంఫార్మసీ, ఫార్మా డి(పీబీ) కోర్సుల్లో ప్రవేశానికి ఆదివారం నుంచి పీజీ ఈసెట్ తుది విడత కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ఈ నెల 13 నుంచి 16 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని, 17 నుంచి 19వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని, 21న సీట్లు కేటాయిస్తామని ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి తెలిపారు.

బుధవారం । 30 । సెప్టెంబర్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఒత్తిడి, వివక్ష, వేధింపులు...

## ఉన్నత విద్యా సంస్థల్లో వేళ్లూనుకున్న సామాజిక రుగ్మతలు!

- పీడిస్తున్న కుల, లింగ వివక్ష
- ర్యాంకులు, మార్కులను బట్టి సిబ్బంది ట్రీట్మెంట్
- మానసిక సమస్యలు, ఆత్మహత్య ఆలోచనలు
- ఎన్టీఎఫ్ మధ్యంతర సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ:** దేశంలో ఉన్నత విద్య భారమైపోతోందా? ఒత్తిడిని తట్టుకోలేకే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారా? అందరి విషయంలో కాకపోయినా గత ఆరునెలల్లో కనీసం 15 శాతం మంది విద్యార్థులు ఏదో ఒక దశలో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు అంటోంది సుప్రీంకోర్టు నియమించిన నేషనల్ టాస్క్‌ఫోర్స్ (ఎన్టీఎఫ్). ఈ సమయావధిలో ఆత్మహత్య ఆలోచనలు చేసిన విద్యార్థులు తొమ్మిది శాతం వరకూ ఉన్నారని తెలిపింది. దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల బలవన్మరణాలపై తరచూ వార్తలొస్తున్నాయి. ఢిల్లీ, బాంబేల్లో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడటంపై పెద్ద దుమారమే రేగుతోంది. విద్యార్థుల ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్య సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా ఏర్పాటైన నేషనల్ టాస్క్‌ఫోర్స్ ఈ అంశంపై దేశవ్యాప్తంగా ఒక సర్వే నిర్వహించింది. గత ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఎన్టీఎఫ్ అక్టోబరు 31వ తేదీ లోగా తుది నివేదికను సమర్పించనుంది. ఇప్పటికే సమర్పించిన మధ్యంతర నివేదిక ప్రకారం.... దేశంలో ఉన్నత విద్య వ్యవస్థలో సామాజిక వివక్ష వేళ్లూనుకుపోయింది. అంతేకాకుండా వైద్య, ఇంజినీరింగ్ కోర్సుల్లో లైంగిక వేధింపులు ఎక్కువగా ఉంటున్నాయని, వైద్య, న్యాయ, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో సిబ్బంది స్వయంగా లింగ వివక్ష చూపుతున్నారని తేల్చింది. విద్యాపరమైన సాయం అందించే విషయంలోనే కాకుండా, హాస్టళ్లలో కర్ఫ్యూలు విధించడం, కులాలకు తగ్గట్టుగా వ్యవహరించడం సామాన్యమైపోయాయి అని ఈ ఆ నివేదిక తెలిపింది. నీట్-యూజీ, జేఈఈ ర్యాంకులు, మార్కుల ఆధారంగా కుల ఆధారిత అవహేళన, వివక్షలు జరుగుతున్నాయని స్పష్టం చేసింది. అడ్మిషన్లు మొదలుకొని గ్రేడ్లు, భాష అంతరాలు, సిబ్బంది వ్యవహారాలన్నింటిలోనూ ఇది కొనసాగుతోందని తెలిపింది. సర్వేలో భాగంగా ఎన్టీఎఫ్ సుమారు 2.43 లక్షల మంది విద్యార్థులను ప్రశ్నించింది. వీరిలో 67 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన వారు. విద్యార్థుల స్పందనల ప్రకారం స్థాయీ బేధాలు కొన్ని ఉన్నా కనీసం 34 శాతం మంది తాము క్యాంపస్‌లలో పరాయివాళ్లుగా ఫీలవుతున్నట్లు స్పష్టం చేశారు. గడచిన ఆరు నెలల కాలంలో ఏదో ఒక దశలో కొన్ని వారాల పాటు మానసికంగా కుంగిపోయిన సందర్భాలున్నాయని 15 శాతం మంది విద్యార్థులు చెప్పగా.. ఏడాదిగా తరచూ లేదా అప్పుడప్పుడు ఆత్మహత్య ఆలోచనలు కలుగుతున్నట్లు తొమ్మిది శాతం మంది తెలిపారు. అయితే సీరియస్ అంశాల విషయంలో తాము విద్యా సంస్థల నిర్వాహకులను నమ్ముతున్నట్లు 56 శాతం మంది తెలపడం విశేషం. మానసికంగా కుంగిపోయిన సందర్భాల్లో సంస్థలు తమకు ఎలాంటి కౌన్సిలింగ్ సేవలు అందించలేదని చెప్పిన వాళ్లు 32 శాతం మంది. ఆసక్తికరంగా... ఎంచుకున్న కోర్సు, ఉద్యోగాలకు సంబంధించిన ఆందోళనలు విద్యార్థుల్లో సహజమేనని విద్యా సంస్థల అధికారులు చెబుతున్నారు! ఉన్నత విద్యా సంస్థల్లో చేరుతున్న వారి సంఖ్య 2011- 2022 మధ్యకాలంలో ఎక్కువైనప్పటికీ నేషనల్ క్రైమ్ రికార్డ్స్' బ్యూరో లెక్కల ప్రకారం ప్రతి లక్ష మంది విద్యార్థులకు ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా 26.37 నుంచి 30.02కు పెరిగినట్లు ఒక అధికారి తెలిపారు. విద్యార్థుల్లో ఎక్కువమంది అటెండెన్స్‌ను కఠినంగా అమలు చేయడంపై ఫిర్యాదు చేశారని, వైద్యవిద్యార్థుల విషయంలో పనివేళలు ఎక్కువగా ఉండటం, విపరీతమైన పోటీ, ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్లేస్‌మెంట్‌కు అర్హత సాధించేందుకు కఠినాతికఠినమైన ప్రమాణాలు.. విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేసిన మిగిలిన అంశాలని తెలిపారు. రాష్ట్రాల యూనివర్సిటీల్లో సిబ్బంది కొరత కారణంగా బోధనాంశాల విషయంలో సరైన మద్దతు లభించడం లేదని, అరకొర ప్రాక్టికల్ ట్రెయినింగ్ విద్యార్థులు డెంటల్, నర్సింగ్, మెంటల్ హెల్త్ రంగాల్లో ప్రాక్టీస్ చేయడం కష్టసాధ్యం చేస్తున్నాయని విద్యార్థులు తెలిపారు.

హైదరాబాద్ ● బుధవారం 30 సెప్టెంబరు 2026
ఆంధ్రజ్యోతి

# ప్రశాంతంగా టీజీసెట్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీసెట్) ప్రశాంతంగా జరుగుతోంది. ఉస్మానియా యూనివర్సిటీ సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన పరీక్షలకు అభ్యర్థుల నుంచి విశేషమైన స్పందన వస్తోంది. సోమవారం మొదటి, రెండు సెషన్లలో జరిగిన పరీక్షలకు 84.79శాతం హాజరు నమోదవ్వగా, మంగళవారం మూడు, నాలుగు సెషన్లలో కూడా 86.55శాతం హాజరు నమోదైంది. మూడు, నాలుగు సెషన్లకు కలిపి 13,063 అభ్యర్థులకుగాను 11,304 మంది పరీక్షకు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయని, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు.

# ఎంసీఏ ఎంట్రన్స్ దరఖాస్తుకు గడువు పెంపు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు చివరి తేదీని అక్టోబరు 10 వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఇంటర్మీడియట్ లేదా, డిగ్రీలో మ్యాథ్స్‌ను ఒక సబ్జెక్టు చదివి ఉండాలన్నారు. డిగ్రీలో 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు www.braouonline.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 040-23680222/333/555లో సంప్రదించాలన్నారు.

దిశ మంగళవారం, సెప్టెంబర్ 29, 2026

# నాలుగేండ్లు చదవాల్సిందే

- తెలంగాణలో ఎంబీబీఎస్ ప్రవేశాల్లో స్థానికత నిబంధనపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

**దిశ, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణలో ఎంబీబీఎస్ ప్రవేశాలకు సంబంధించిన స్థానికత నిబంధనపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత ఇచ్చింది. స్థానిక కోటాలో ప్రవేశం పొందాలంటే నీట్ పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివి ఉండాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిబంధనను సమర్థించింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఈ నిబంధనను పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. జెల్ల అంకిత దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పీఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపి, ప్రభుత్వ ఉత్తర్వులు చట్టబద్ధమైనవేనని తేల్చింది. ఈ అంశంపై గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పునే తాజా ధర్మాసనం పునరుద్ఘాటించింది. తెలంగాణలో నాలుగేళ్లు చదవని విద్యార్థులకు స్థానిక కోటా వర్తింపజేయడం లేదంటూ పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించగా, ప్రభుత్వ నిబంధనలను తప్పుబడుతూ



వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఎంబీబీఎస్ సీటుకు సగటున రూ.కోటి వరకు ఖర్చు చేస్తోందని, ఆ ప్రయోజనాలు రాష్ట్రంలోనే చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందాలనే ఉద్దేశంతో నిబంధన తీసుకొచ్చామని ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వివరించారు. ఈ వాదనలు, రాష్ట్రపతి ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ప్రభుత్వ నిబంధనను సమర్థించింది.

## విద్యార్థినికి రూ. 3.32 లక్షల ఫీజు వాపస్ ఇవ్వండి

- గురునానక్ హోమియోపతి కాలేజీకి హైకోర్టు ఆదేశం

**దిశ, తెలంగాణ బ్యూరో:**

అధికారుల తప్పిదంతో అడ్మిషన్ రద్దయిన తర్వాత విద్యార్థిని చెల్లించిన ట్యూషన్ ఫీజును కళాశాల వద్దే ఉంచుకోవడం 'అన్‌జస్ట్ ఎన్‌రిచ్‌మెంట్' కిందకే వస్తుందని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం తప్పిదంతో ప్రవేశం కోల్పోయిన దొనె శబరి ప్రియకు రూ.3.32 లక్షల ఫీజును తిరిగి చెల్లించాలని గురునానక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీని ఆదేశించింది. జస్టిస్ జువ్వాడి శ్రీదేవి సోమవారం ఈ మేరకు తీర్పు వెలువరించారు. ఉత్తర్వుల ప్రతి అందిన ఆరు వారాల్లోగా మొత్తం ఫీజును తిరిగి ఇవ్వాలని స్పష్టం చేశారు. 2025 అక్టోబర్ 27న నిర్వహించిన కౌన్సెలింగ్‌లో శబరి ప్రియకు ఇబ్రహీంపట్నంలోని గురునానక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో మేనేజ్‌మెంట్ కోటాలో బీహెచ్ఎంఎస్ సీటు కేటాయించారు. అలాట్‌మెంట్ ఆర్డర్ ఆధారంగా ఆమె రూ.3.32 లక్షల ఫీజు చెల్లించి తరగతులకు హాజరయ్యారు. అయితే 2026 జనవరి 23న నీట్‌లో 144 మార్కులు అవసరం కాగా, 128 మార్కులే వచ్చాయని పేర్కొంటూ యూనివర్సిటీ ఆమె ప్రవేశాన్ని రద్దు చేసింది. అధికారుల తప్పిదానికి విద్యార్థిని ఆర్థికంగా నష్టపరచడం సమంజసం కాదని హైకోర్టు పేర్కొంది. కోర్సు కొనసాగించే అవకాశం లేనందున ఫీజును కళాశాల వద్ద ఉంచుకోవడం చట్టబద్ధం కాదని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను పరిష్కరించింది.

నవతెలంగాణ
మంగళవారం 29 సెప్టెంబర్ 2026



# త్వరలోనే వర్సిటీల్లో అధ్యాపకుల నియామకాలు

## కసరత్తు చేస్తున్న విద్యాశాఖ

నవతెలంగాణ-ఉస్మానియా యూనివర్సిటీ

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల నియామకాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని, ఈ మేరకు విద్యాశాఖ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. గత శనివారం హైదరాబాద్ ఫైనాన్స్ డిస్ట్రిక్ట్‌లో మాజీ ప్రధాని భారతరత్న డా. మన్మోహన్‌సింగ్ పార్క్‌లో విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా పలువురు వీసీలను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ మేరకు హామీ ఇచ్చినట్టు సమాచారం. కార్యక్రమానికి హాజరైన పలువురు వీసీలను గమనించిన సీఎం.. నేరుగా వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల నియామకాలపై వెంటనే కార్యాచరణ చేపట్టాలని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి సీఎంను కోరారు. దీనికి సంబంధించిన నివేదికను ఇప్పటికే ప్రభుత్వానికి అందజేశామని, జీవోలో పేర్కొన్న ప్రక్రియలో చేయాల్సిన మార్పులపై ప్రభుత్వ కార్యదర్శులతోపాటు సీఎం కార్యాలయంలో విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న ముఖ్య కార్యదర్శి ఎస్. శ్రీధర్‌కు వివరించినట్టు తెలిపారు. అక్కడే ఉన్న ఓయూ వీసీ ప్రొ. కుమార్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. అల్తాఫ్ హుస్సేన్, మహిళా విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. సూర్యా ధనుంజయ్ కూడా అధ్యాపకుల నియామకాల ఆవశ్యకతను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై త్వరలో అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చినట్టు సమాచారం. దాంతో ఇప్పటికే ఉన్న జీవో 21కు పలు సవరణలు చేసి, ఈ వారంలో అన్ని పాలక మండళ్లను సమావేశపరిచి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే, నియామకాలకు సంబంధించి విద్యాశాఖ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

మన తెలంగాణ
మంగళవారం 29, సెప్టెంబర్ 2026

# వరుసగా నాలుగేళ్లు చదివితే స్థానికత

## స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు



మన తెలంగాణ/హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం తెలుగు రాష్ట్రాల్లో పదే పదే స్థానికతకు సంబంధించిన కేసులు వస్తూనే ఉన్నాయి. తాజాగా మరోసారి సుప్రీంకోర్టుకు ఈ వ్యవహారం వెళ్లగా సర్వోన్నత న్యాయస్థానం మరోసారి క్లారిటీ ఇచ్చింది. తెలంగాణలో స్థానికత రిజర్వేషన్ పొందాలంటే వరుసగా నాలుగేళ్ల పాటు విద్యాభ్యాసం నిబంధన తప్పనిసరి అని పేర్కొంది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును జస్టిస్ పీఎస్ నరసింహ బెంచ్ గుర్తుచేసింది. తెలంగాణలో ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల్లో స్థానికత రిజర్వేషన్ (లోకల్ రిజర్వేషన్) కోసం 4 ఏళ్ల విద్యాభ్యాసం అనే నిబంధన పాటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జెల్ల అంకిత అనే అభ్యర్థి స్థానిక రిజర్వేషన్ కోసం నాలుగేళ్ల విద్యాభ్యాసం నిబంధనను చాలెంజ్ చేస్తూ.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఎంబీబీఎస్ అర్హత పరీక్ష (నీట్ యూజీ ఎగ్జామ్)కు ముందు వరుసగా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదువుకుంటేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం స్థానిక రిజర్వేషన్ కోసం జారీ చేసిన జీవోను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం సమర్థించింది. స్థానికత నిబంధన ఏకపక్షంగా ఉందన్న పిటిషనర్ వాదనను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

మంగళవారం । 29 । సెప్టెంబర్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# రాష్ట్రం దాటితే.. 'స్థానికత' దూరం!

- నాలుగేళ్ల నిబంధన, రాష్ట్రపతి ఉత్తర్వులే కీలకమన్న సుప్రీంకోర్టు
- ఏపీలో ఇంటర్ చదివిన తెలంగాణ విద్యార్థినికి చుక్కెదురు

సాక్షి, న్యూఢిల్లీ: ఉన్నత చదువుల కోసం పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన తెలంగాణ విద్యార్థినికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. వైద్య విద్య తదితర కోర్సుల ప్రవేశాల్లో స్థానికత నిర్ధారణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు, రాష్ట్రపతి ఉత్తర్వులే తుది నిర్ణయమని స్పష్టం చేసింది. వరుసగా నాలుగేళ్లు ఎక్కడ చదివితే అక్కడే స్థానికులు అవుతారన్న నిబంధన అమల్లో ఉన్నప్పుడు, దానికి విరుద్ధంగా ప్రత్యేక మినహాయింపులు కోరడం కుదరదని తేల్చిచెప్పింది. ఏపీలో ఇంటర్మీడియెట్ చదివిన తనకు తెలంగాణలో స్థానికత కల్పించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధేలతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది.



**అసలేం జరిగింది?**

ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు 12 ఏళ్ల పాటు తెలంగాణలోనే చదివిన అంకిత.. రెండేళ్ల ఇంటర్మీడియెట్‌ను ఏపీలో పూర్తి చేసింది. ప్రవేశాల సమయంలో స్థానికత నిర్ధారణకు వచ్చే సరికి అంకితకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇంటర్, అంతకుముందు రెండేళ్లు అంటే వరుసగా నాలుగేళ్లు ఎక్కడ చదివితే వారినే స్థానికులుగా పరిగణిస్తామన్న నిబంధనల ప్రకారం ఆమెకు తెలంగాణలో స్థానిక కోటాకు అర్హత లేకుండా పోయింది. దీనిపై ముందుగా ఆమె తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, స్థానికతకు సంబంధించిన నిబంధనలను హైకోర్టు సమర్థించింది. దీంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ కేవలం ఉన్నత విద్యాభ్యాసం కోసమే రెండేళ్లు ఏపీకి వెళ్లిందని తెలిపారు. విద్యార్థిని తండ్రి, తాత కూడా తెలంగాణలోనే నివసిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో స్థానికతను నిరాకరిస్తే అటు ఏపీలో, ఇటు తెలంగాణలో ఎక్కడా స్థానికత వర్తించకుండా ఆమె నష్టపోతుందని వాదించారు.

**రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించలేం: సుప్రీంకోర్టు**

వాదనలు విన్న ధర్మాసనం స్థానికతకు సంబంధించిన ప్రభుత్వ జీవోను హైకోర్టు ఇప్పటికే సమర్థించిన విషయాన్ని గుర్తుచేసింది. ఈ జీవోను వర్తింపజేస్తే, అందులోని 'నాలుగేళ్ల నిబంధన' ప్రకారమే ప్రక్రియ నడుస్తుందని తేల్చిచెప్పింది. 'తండ్రి ఎక్కడ ఉంటున్నారనే దానితో సంబంధం లేదు. చదువు కోసం మీరు రాష్ట్రం దాటి వెళ్లారు. ఇక్కడ రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లో ఉంటాయి. ఆ ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పుడు వాటిని కాదని మీకు ఎలాంటి ప్రత్యేక ప్రయోజనం కల్పించలేం. అది రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించడమే అవుతుంది' అని జస్టిస్ పీఎస్ నరసింహ స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం పిటిషనర్‌కు ఇతర ప్రత్యామ్నాయం ఏదీ లేదంటూ ధర్మాసనం కేసును కొట్టివేసింది.

## అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆన్‌లైన్ కోర్సులలో ప్రవేశాలు

బంజారాహిల్స్: డా.బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు అకడమిక్ డైరెక్టర్ ప్రొ. జి.పుష్పా చక్రపాణి ఓ ప్రకటనలో తెలిపారు. బి.కామ్ (తెలుగు మాధ్యమం ); బి. కామ్ (ఇంగ్లిష్ మీడియం) ఎం.కామ్ (ఇంగ్లిష్ మాధ్యమం), ఎం.ఏ. తెలుగు ,ఎం.బీ.ఏ. (ఇంగ్లిష్ మాధ్యమం) కోర్సుల్లో అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు, నమోదు, ట్యూషన్ ఫీజు చెల్లింపు తదితర వివరాలు వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు. విదేశాల్లో నివసించే ఎన్నారై అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా పైకోర్సులలో చేరొచ్చని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం వర్సిటీ వెబ్‌సైట్, టోల్‌ఫ్రీ నం.18005990101 లేదా 040-23680222 / 333/ 555లో సంప్రదించొచ్చన్నారు.

# తెలంగాణ దాటితే స్థానికత వర్తించనట్టే

**వైద్య విద్యకు 'నాలుగేళ్ల స్థానికత' తప్పనిసరి**

**9 నుంచి 12వ తరగతి వరకూ రాష్ట్రంలో చదవాల్సిందే**

**రాష్ట్ర ప్రభుత్వ జీవోని సమర్థించిన సుప్రీం**

**ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ చదివిన తెలంగాణ విద్యార్థినికి నిరాశ**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో వైద్య విద్యలో ప్రవేశానికి 'నాలుగేళ్ల స్థానికత' తప్పనిసరి అని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈ మేరకు 2017లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ నిబంధనలను సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో స్థానిక అభ్యర్థి కోటా కింద అర్హత పొందాలంటే రాష్ట్రంలో 9 నుంచి 12వ తరగతి వరకూ వరుసగా నాలుగేళ్లు చదివి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో 33ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. నీట్‌కు ముందు నాలుగేండ్లు స్థానికంగా చదవాల్సిందేనని ఆ జీవోలోని నిబంధన 3(ఏ)లో స్పష్టంగా పేర్కొంది. అయితే.. ఏపీలో ఇంటర్మీడియట్ చదివిన తనకు తెలంగాణలో స్థానికత కల్పించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ జెల్లా అంకిత అనే విద్యార్థిని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తెలంగాణ సర్కారుతో పాటు కాలోజీ నారాయణ రావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌ను ఈ వ్యాజ్యంలో ప్రతివాదులుగా

మిగతా 14వ పేజీలో...

# తెలంగాణ దాటితే 'స్థానికత' వర్తించనట్టే

(మొదటిపేజీ తరువాయి)

చేర్చారు. ఆ పిటిషన్ సోమవారం జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ నేతృత్వంలోని జస్టిస్ అలోక్ ఆరాధేలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పిటిషనర్ తరఫున న్యాయవాది వరుణ్ సింగ్ వాదనలు వినిపించారు. అంకిత తెలంగాణలోనే జన్మించిందని, ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకూ రాష్ట్రంలోనే పూర్తిచేసిందని ధర్మాసనానికి తెలిపారు. మెరుగైన విద్య కోసమే ఇంటర్మీడియట్‌ను ఏపీలో పూర్తి చేసిందని చెప్పారు. దీనివల్ల వైద్య విద్య అడ్మిషన్ సమయంలో స్థానికత సమస్య తలెత్తిందని తెలిపారు. విద్యార్థిని తండ్రి, తాత అందరూ తెలంగాణలోనే నివసిస్తున్నారని.. అంకితకు స్థానికతను నిరాకరించడం సరికాదని వాదించారు. ఆమెకు ఇప్పుడు అటు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఆంధ్రప్రదేశ్‌లో, 10వ తరగతి వరకూ చదివిన తెలంగాణలో.. ఎక్కడా స్థానికత వర్తించడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థిని తీవ్రంగా నష్టపోతోందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీన్ని చాలా భిన్నమైన, ప్రత్యేకమైన కేసుగా పరిగణించాలని అభ్యర్థించారు. వాదనలు విన్న ధర్మాసనం.. తండ్రి, తాత ఎక్కడ ఉంటున్నారనేది స్థానికత అంశంలో అప్రస్తుతతమని తెలిపింది. చదువు కోసం తెలంగాణ నుంచి వేరే రాష్ట్రానికి వెళ్లారా? లేదా? అనేదే ఇక్కడ ముఖ్యమని వ్యాఖ్యానించింది. ఈ సమయంలో రాష్ట్రపతి ఉత్తర్వులు వర్తిస్తాయని పేర్కొంది. రాష్ట్రపతి ఉత్తర్వులను కాదని, ఎటువంటి ప్రత్యేక వెసులుబాటూ కల్పించలేమని తేల్చిచెప్పింది. అలా చేస్తే.. అది రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించడమే అవుతుందని స్పష్టం చేసింది. "హైకోర్టు ఇచ్చిన తీర్పును, ఉత్తర్వులను మేము సమర్థిస్తున్నాము, వాటిలో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి కారణం కనిపించట్లేదు. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నాం. ఈ కేసుకు సంబంధించి ఇతర అనుబంధ పిటిషన్లు ఏవైనా ఉంటే, వాటిపై సైతం విచారణను ముగించినట్లే భావించాలి" అని సుప్రీంకోర్టు పేర్కొంది.

# జేఎన్‌టీయూ హెచ్ కళాశాల పేరు మార్పు

**జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌గా మార్పుచేస్తూ ఉత్తర్వులు జారీ**



హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ పేరును జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌గా మారుస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ జయలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. క్యాంపస్ కళాశాల పేరు గతంలో జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అని ఉండగా, మరో రెండు విభాగాల(ఎస్ఐటీ, ఐఎస్‌టీ)ను కలిపి 2022 డిసెంబరులో పేరు మార్చారు. అయితే, జేఎన్‌టీయూహెచ్ యూసీహెచ్‌ఈఎస్‌టీ పేరు పొడవుగా ఉండడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో కొత్త పేరు మారకపోవడంతో, పాతపేరునే కొనసాగించాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి తెలిపారు.

# అడ్మిషన్ రద్దైనా ఫీజు ఇవ్వకపోవడం అన్యాయం

**» 6 వారాల్లో చెల్లించాలని కాలేజీకి హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అభ్యర్థి అడ్మిషన్‌ను కాళోజీ హెల్త్ యూనివర్సిటీ స్వయంగా రద్దు చేసిన నేపథ్యంలో ట్యూషన్ ఫీజును తిరిగి చెల్లించకపోవడం అన్యాయమని హైకోర్టు పేర్కొంది. ప్రవేశం రద్దయిన తర్వాత విద్యార్థిని చెల్లించిన ఫీజు తిరిగి ఇవ్వకుండా కాలేజీ లబ్ధి పొందలేదని స్పష్టంచేసింది. ఆ అభ్యర్థి చెల్లించిన ట్యూషన్ ఫీజు రూ.3.32 లక్షలను ఆరువారాల్లో వాపసు చేయాలని గురునానక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు ఆదేశాలు జారీచేసింది. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన దొనె శబరి ప్రియ అనే విద్యార్థినికి ఆ కాలేజీలో ఆయుష్ విభాగంలో గ్రాడ్యుయేట్ సీటు వచ్చింది. ఆ తర్వాత నీట్‌లో తగినన్ని మార్కులు రాలేదని పేర్కొంటూ కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆమె ప్రవేశాన్ని రద్దు చేసింది. అడ్మిషన్ రద్దయినా తాను చెల్లించిన ఫీజు తిరిగి ఇవ్వకపోవడంపై ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం కాలేజీ తీరును తప్పుపట్టారు. ఫీజును తిరిగి చెల్లించాలని ఆదేశించింది.

ప్రభాత వెలుగు
మంగళవారం | హైదరాబాద్
29.09.2026
www.v6velugu.com

# విదేశాలకు నై.. క్యాంపస్ కొలువులకు జై!

## అమెరికా వీసా రూల్స్, జాబ్ మార్కెట్‌పై తీవ్ర అనిశ్చితి ఎఫెక్ట్

- ఇంజినీరింగ్ కాలేజీల్లో పెరిగిన ప్లేస్‌మెంట్ రిజిస్ట్రేషన్లు
- యూఎస్‌లో రిస్క్ కంటే ఇండియాలో ఉద్యోగమే సేఫ్ అంటున్న స్టూడెంట్లు
- మరోవైపు మూడేండ్లుగా క్యాంపస్‌లకు తగ్గిన కంపెనీల రాక
- ఆఫర్ లెటర్లిచ్చి హ్యాండిస్తున్న కొన్ని సంస్థలు.. ఆందోళనలో విద్యార్థులు




**హైదరాబాద్, వెలుగు:** ఇంజినీరింగ్ పట్టా చేతికి రాగానే అప్పులు చేసైనా అమెరికా ఫ్లైట్ ఎక్కేద్దామనుకునే విద్యార్థులు ఇప్పుడు రూట్ మార్చుతున్నారు. విదేశీ ప్రయాణాలను టెంపరరీగా పక్కనపెట్టి, కాలేజీలోనే క్యాంపస్ కొలువును కొట్టేసే పనిలో పడ్డారు. అమెరికాలో వీసా రూల్స్, అంతర్జాతీయ జాబ్ మార్కెట్‌లో నెలకొన్న తీవ్ర అనిశ్చితి వల్ల ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో ఆందోళన మొదలైంది. ఎంఎస్ పేరుతో లక్షల రూపాయలు పోసి విదేశాలకు వెళ్లి ఉద్యోగం రాక అగచాట్లు పడే కంటే.. క్యాంపస్ ఇంటర్వ్యూలలోనే సెలెక్ట్ కావడం సేఫ్ అని భావిస్తున్నారు. దీంతో రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. మరోపక్క అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో మూడేండ్ల నుంచి క్యాంపస్‌లకు కంపెనీలు తగ్గిపోతున్నాయి.

### క్యాంపస్ ప్లేస్‌మెంట్లకే మొగ్గు

రాష్ట్రంలో ఏటా లక్షకు పైగా విద్యార్థులు ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాలేజీలన్నీ క్యాంపస్ రిక్రూట్మెంట్ విభాగాలను ఏర్పాటు చేసి, సెకండియర్ నుంచే వారిని ఉద్యోగాల కోసం సిద్ధం చేస్తున్నాయి. బీటెక్ థర్డ్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ నుంచే కాలేజీ యాజమాన్యాలు స్టూడెంట్లను సెలెక్ట్ చేసే పనిలో పడుతున్నాయి. ఫైనలియర్ ఫస్ట్ సెమిస్టర్ నాటికి లిస్టులు రెడీ చేసి.. స్టూడెంట్ల నుంచి రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నాయి. కానీ, ప్రతి కాలేజీలో సుమారు 15 నుంచి 25 శాతం మంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలను పెద్దగా పట్టించుకునే వాళ్లు కాదు. వాళ్లంతా విదేశాల్లో ఎంఎస్ చేసేందుకు జీఆర్ఈ, ఐఈఎల్టీఎస్, టోఫెల్ లాంటి పరీక్ష లు సిద్ధమవుతుంటారు. కానీ, ప్రస్తుతం అమెరికాలో సర్కారు మార్పుతో పాటు హెచ్1బీ వంటి వీసా నిబంధనలు మరింత కఠినతరం కావచ్చన్న అంచనాలు విద్యార్థులను పునరాలోచనలో పడేశాయి. దీంతో తొందరపడి అమెరికా వెళ్లి ఇబ్బంది పడకుండా వేచి చూసే ధోరణిని అవలంబిస్తున్నారు. అర్హులైన వారిలో ఏకంగా 95 శాతానికి పైగా విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో పాల్గొనేందుకు పోటీపడుతున్నారు. ముందు ఇక్కడే 2-3 ఏండ్లు ఉద్యోగం చేసి అనుభవం సంపాదిస్తే.. ఆ తర్వాత విదేశాలకు వెళ్లినా కెరీర్‌కు ఢోకా ఉండదనే పక్కా ప్లాన్‌తో ఉన్నారు. విదేశాల్లో ఎక్కువ జీతం వచ్చినా.. స్వదేశంలో తొలుత రూ.5 లక్షలు ప్యాకేజీలు వచ్చినా బెటర్ అనే భావనలో పడ్డారు.

### మూడేండ్లుగా తగ్గుతున్న క్యాంపస్ ఇంటర్వ్యూలు..

విద్యార్థులు పెద్దసంఖ్యలో క్యాంపస్ కొలువుల వైపు చూస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో కంపెనీల తీరు కొంత ఆందోళనకరంగానే మారింది. మూడేండ్లుగా ఇంజినీరింగ్ కాలేజీల్లో రిక్రూట్‌మెంట్లు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గతంలో ఒక్కో కాలేజీకి ప్రాంగణ నియామకాల కోసం 50 నుంచి 80 కంపెనీల దాకా వరుస కట్టేవని.. కానీ, గడిచిన మూడేండ్ల నుంచి కేవలం 20 నుంచి 30 కంపెనీలే వస్తున్నాయని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చిన కంపెనీల్లోనూ కొన్ని సంస్థలు సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఆఫర్ లెటర్లు చేతిలో పెడుతున్నా.. తీరా విధుల్లో చేరే సమయానికి జాయినింగ్ లెటర్లు ఇవ్వకుండా నెలల తరబడి తిప్పుకుంటున్నాయి. కాగా, ఈ తరహా సమస్య కేవలం సాధారణ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలకే పరిమితం కాకుండా, దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీల్లోనూ ఎదురవుతుండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. క్యాంపస్ సెలక్షన్లలో ఉద్యోగాలు ఇచ్చామని చెప్పి, తీరా జాయినింగ్ విషయంలో కాలయాపన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న దాదాపు 20 ప్రముఖ కంపెనీలను ఐఐటీలు ఇప్పటికే బ్లాక్ లిస్టులో పెట్టేశాయి. ప్రస్తుతం విదేశీ టూర్లు రద్దు చేసుకునే వాళ్లూ క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు పోటీ పడుతుండటంతో.. ఉద్యోగాలకు భారీగా పోటీ నెలకొన్నదని చెప్పవచ్చు.

ప్రభాత వెలుగు
మంగళవారం | హైదరాబాద్
29.09.2026
www.v6velugu.com

# స్థానికత విషయంలో నాలుగేండ్ల నిబంధన తప్పనిసరి

- రాష్ట్రపతి ఉత్తర్వులను పాటించాల్సిందే: సుప్రీంకోర్టు
- తెలంగాణ జీవోను సవాల్ చేస్తూ జెల్ల అంకిత దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ, వెలుగు:** తెలంగాణ స్థానికత అంశంపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత ఇచ్చింది. రిజర్వేషన్ పొందాలంటే నాలుగేండ్ల రూల్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందేనని తేల్చి చెప్పింది. ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఒక జీవో తెచ్చింది. దీని ప్రకారం.. ఒక విద్యార్థి స్థానిక కోటా కింద సీటు పొందాలంటే, నీట్ అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేండ్లు తెలంగాణలో చదువుకొని ఉండాలనే నిబంధన చేర్చింది. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈ జీవోను సవాల్ చేస్తూ.. జెల్ల అంకిత అనే విద్యార్థిని ఈ నెల 20న సుప్రీంలో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిని సోమవారం జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధే ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు అడ్వకేట్ వాదనలు వినిపిస్తూ.. విద్యార్థిని తెలంగాణలో జన్మించిందని, టెన్త్ వరకు అక్కడే చదువుకుందని వివరించారు. స్టూడెంట్ పేరెంట్స్ , తాతయ్య సైతం తెలంగాణకే చెందిన వారని తెలిపారు. అయితే.. ఉన్నత చదువుల కోసం రెండేండ్లు ఏపీలో విద్యనభ్యసించిందని నివేదించారు. ఈ ఒక్క కారణంతో విద్యార్థినికి స్థానిక రిజర్వేషన్లు నిరాకరించడం సరికాదని వాదించారు. వీటిపై జస్టిస్ నరసింహ స్పందిస్తూ... ఇది విభిన్నమైన కేసని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ.. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జీవోలు జారీ చేసిందని, వాటి ప్రకారమే ముందుకు వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కోర్టు గుర్తు చేసింది. స్థానికతపై తెలంగాణ ప్రభుత్వ జీవోను సమర్థిస్తూ.. పిటిషన్ కొట్టివేస్తున్నట్టు వెల్లడించింది.

# తెలుగు అకాడమీలో తెలుగు పరిచయ కోర్సు

- భాష రాని ఉద్యోగులకు 48 రోజుల ప్రత్యేక శిక్షణ
- అక్టోబర్ 5 నుంచి సాయంత్రం వేళల్లో తరగతులు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో పనిచేస్తూ తెలుగు మాట్లాడటం, చదవడం, రాయడం రాని ఉద్యోగుల కోసం తెలుగు అకాడమీ ప్రత్యేక కోర్సును ప్రారంభిస్తోంది. పాలనలో అధికార భాషగా తెలుగును సమర్థంగా అమలు చేయాలన్న ప్రభుత్వ విధానంలో భాగంగా 'తెలుగు పరిచయ కోర్సు'ను నిర్వహించనుంది. ఎంపికైన ఉద్యోగులకు 48 పని దినాల పాటు శిక్షణ ఇస్తారు. కనీస విద్యార్హత పదో తరగతిగా నిర్ణయించారు. ఆసక్తి ఉన్న ఉద్యోగులు మంగళవారం నుంచి అక్టోబర్ 4లోగా దరఖాస్తు చేసుకోవాలి. అక్టోబర్ 5 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7.30 గంటల వరకు క్లాసులు నిర్వహిస్తారు. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ కోర్సును మళ్లీ ప్రారంభిస్తున్నట్లు తెలుగు అకాడమీ డైరెక్టర్ భట్టు రమేశ్ తెలిపారు.

# సీటు రద్దయితే ఫీజు వాపస్ ఇవ్వాల్సిందే

- విద్యార్థికి రూ.3.32 లక్షలు ఆరు వారాల్లో తిరిగివ్వాలి
- గురునానక్ కాలేజీకి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, వెలుగు:** మేనేజ్‌మెంట్ కోటా కింద ఇచ్చిన అడ్మిషన్‌ను నీట్ మార్కుల ఆధారంగా రద్దు చేస్తే విద్యార్థి చెల్లించిన ఫీజును కాలేజీ వద్ద ఉంచుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది. అడ్మిషన్ రద్దయినప్పుడు విద్యార్థికి ఫీజు తిరిగి ఇవ్వాల్సిందేనని పేర్కొంది. నగరంలోని గురునానక్ హోమియోపతి మెడికల్ కాలేజీలో గత ఏడాది అక్టోబర్ 27న ఇచ్చిన అడ్మిషన్‌ను జనవరి 3న రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ ఆదిలాబాద్‌కు చెందిన డి. శబరిప్రియ హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి.. విద్యార్థి చెల్లించిన రూ.3.32 లక్షలను ఆరు వారాల్లో తిరిగి ఇవ్వాలని కాలేజీని ఆదేశించారు.

ఈనాడు
మంగళవారం సెప్టెంబరు 29, 2026

# సీటు రద్దయినపుడు ఫీజు వెనక్కి ఇవ్వాల్సిందే: హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: మేనేజ్‌మెంట్ కోటా కింద కేటాయించిన అడ్మిషన్‌ను నీట్ మార్కుల ఆధారంగా రద్దు చేసినపుడు చెల్లించిన ఫీజు మొత్తాన్ని విద్యార్థికి వాపసు ఇవ్వాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. అడ్మిషన్ కోసం చెల్లించిన ఫీజును... రద్దయ్యాక కూడా ఉంచుకుని కాలేజీ అనుచిత లబ్ధి పొందడానికి వీల్లేదంది. గురునానక్ హోమియోపతి మెడికల్ కాలేజీలో గతేడాది అక్టోబరు 27న ఇచ్చిన అడ్మిషన్‌ను జనవరి 3న రద్దు చేస్తూ..కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆదిలాబాద్‌కు చెందిన డి.శబరిప్రియ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇటీవల జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారణ చేపట్టి అడ్మిషన్ రద్దు చేశాక పిటిషనర్ చెల్లించిన ఫీజు రూ.3.32 లక్షలను 6 వారాల్లో వాపసు ఇవ్వాలంటూ గురునానక్ హోమియోపతి మెడికల్ కాలేజీకి ఆదేశాలు జారీ చేశారు.

# 10 వరకు తెలంగాణలోనే చదివా.. స్థానికత వర్తింపజేయండి



- సుప్రీంకోర్టుకు ఓ విద్యార్థిని మొర
- కుదరదన్న సర్వోన్నత న్యాయస్థానం

ఈనాడు, దిల్లీ: "ఎల్‌కేజీ నుంచి 10వ తరగతి వరకు తెలంగాణలోనే చదువుకున్నా. ఇంటర్‌మీడియట్ రెండేళ్లు మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో చదివా. అందువల్ల నన్ను తెలంగాణలో స్థానికురాలిగా పరిగణించి 2026-27 ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వండి. ఏడేళ్లలో వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదివిన వారిని ప్రభుత్వ ఉద్యోగాల కోసం స్థానికులుగా పరిగణించాలని 2018 ఆగస్టు 30న జారీ చేసిన జీవో నంబరు 124ను దృష్టిలో ఉంచుకొని వీలు కల్పించండి" అని జెల్ల అంకిత అనే విద్యార్థిని చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్ష రాయడానికి ముందు నాలుగేళ్లు తప్పనిసరిగా తెలంగాణలో చదువుకున్న వారికే స్థానికత వర్తిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం 2025 సెప్టెంబరు 8న జారీ చేసిన జీవో నంబరు150 ప్రకారం... ఆ వెసులుబాటును కల్పించలేమని స్పష్టం చేసింది. సోమవారం ఈ పిటిషన్‌పై విచారించిన జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... "అమ్మాయి తెలంగాణలో పుట్టింది. 10వ తరగతి వరకు అక్కడే చదువుకుంది. నాణ్యమైన కోచింగ్ కోసం కేవలం రెండేళ్లు మాత్రమే ఏపీకి వెళ్లింది. ఆమె తల్లిదండ్రులు, తాత, అవ్వ తెలంగాణలోనే ఉన్నారు. ఇది ప్రత్యేకమైన కేసు" అని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. అందుకు జస్టిస్ పీఎస్ నరసింహ స్పందిస్తూ.. "మీరు రాష్ట్ర ప్రభుత్వ జీవోను సవాల్ చేశారా" అని ప్రశ్నించారు. ఆ జీవోను ఇదివరకే సుప్రీంకోర్టు సమర్థించిందని గుర్తుచేశారు. అందులో పేర్కొన్న నాలుగేళ్ల నిబంధన(రూల్) మీకూ వర్తిస్తుందని.. ప్రత్యామ్నాయమార్గాలేవీ లేవని స్పష్టంచేశారు. అందుకు న్యాయవాది బదులిస్తూ.. "తెలంగాణలో పుట్టి, 10వ తరగతి వరకు అక్కడే చదివిన విద్యార్థి హక్కులను తీసేయడం ఏకపక్షం కిందికి వస్తుంది. ఇప్పుడు ఆ అమ్మాయి అటు ఆంధ్రా, ఇటు తెలంగాణకు కాకుండా పోయింది" అని పేర్కొన్నారు. తండ్రి ఉద్యోగరీత్యా బదిలీ కావడంతో ఈ అమ్మాయి ఏపీకి వెళ్లారా? అని జస్టిస్ నరసింహ అడగ్గా న్యాయవాది లేదని బదులిచ్చారు. చదువు కోసం ఈ అమ్మాయి మాత్రమే వెళ్లారని వివరించారు. అందుకు జస్టిస్ నరసింహ స్పందిస్తూ... 'తండ్రి బదిలీ కాకపోయినా మీరు సొంతంగా నిర్ణయం తీసుకొని ఏపీకి వెళ్లడం అన్నది చాలా విభిన్నమైన పరిస్థితి. అందువల్ల మీరు వెసులుబాటు అడగలేరు. అలా చేస్తే అది రాష్ట్రపతి ఉత్తర్వుల ఉద్దేశాన్ని దెబ్బతీస్తుంది" అని పేర్కొంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
26.09.2026
www.v6velugu.com

# ఐదేళ్ల లా కోర్సు వయసుపై క్లారిటీ ఇవ్వండి

- **బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సుప్రీంకోర్టు ఆదేశం**

**న్యూఢిల్లీ:** ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ లా కోర్సుల ప్రవేశాలకు సంబంధించి గరిష్ఠ వయో పరిమితి రూల్‌ను ఎత్తివేసే అంశంపై తమ వైఖరిని తెలపాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) ను సుప్రీం కోర్టు ఆదేశించింది. ఐదేళ్ల ఎల్ఎల్‌బీకి 22 ఏళ్లు, మూడేళ్ల కోర్సుకు 45 ఏళ్ల గరిష్ఠ వయసు పరిమితి విధిస్తూ గతంలో బీసీఐ తీసుకున్న నిర్ణయంపై 2017 మార్చిలోనే సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ వయసు నిబంధనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ మోహనాలతో కూడిన ధర్మాసనం విచారించింది. లా కోర్సుల్లో ప్రవేశాలకు కనీస అర్హతలను నిర్ణయించే అధికారాలున్నప్పటికీ, గరిష్ఠ వయో పరిమితి విధించే అధికారం బీసీఐకి ఉందా అని పిటిషనర్ తరపు న్యాయవాది ప్రశ్నించారు. దీనిపై బీసీఐ స్పందిస్తూ.. ఐదేళ్ల లా కోర్సులు ఎక్కువ శాతం రెసిడెన్షియల్ కావడంతోనే వయో పరిమితి పెట్టామని, ఎక్కువ వయసున్న విద్యార్థులు నాన్‌రెసిడెన్షియల్ అయిన మూడేళ్ల లా కోర్సును ఎంచుకోవచ్చని తెలిపింది. కాగా, కోర్సు రెసిడెన్షియల్ స్వభావం ఆధారంగా గరిష్ఠ వయసును నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని జస్టిస్ బాగ్చి ప్రశ్నించారు. అన్ని కోర్సులు రెసిడెన్షియల్ కావని, కలకత్తా యూనివర్సిటీ ఇందుకు ఉదాహరణ అని పేర్కొంటూ.. ఇది ప్రాతిపదిక కాబోదన్నారు. ఈ అంశంపై కోర్టే తగిన ఉత్తర్వులు ఇవ్వొచ్చని బీసీఐ తెలపడంతో తదుపరి విచారణను ధర్మాసనం రెండు వారాలకు వాయిదా వేసింది.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, శనివారం 26 సెప్టెంబర్ 2026

# తెలంగాణ స్కాలర్‌షిప్‌తో ఏపీలో చదివితే.. ఉన్నత విద్యలో ప్రవేశానికి స్థానికత వర్తిస్తుందా?

- రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాళోజీ వర్సిటీని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం అందించిన పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌తో ఏపీలోని డెంటల్ కాలేజీలో బీడీఎస్ పూర్తిచేసిన వరంగల్ విద్యార్థి వీ సాహిత్ ఎండీఎస్ కోర్సులో చేరేందుకు స్థానికత వర్తిస్తుందా అని హైకోర్టు ప్రశ్నించింది. దీనిపై కౌంటర్లు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయాన్ని ఆదేశించింది. ఏపీలోని అమలాపురంలో ఉన్న కోనసీమ డెంటల్ కాలేజీలో బీడీఎస్ పూర్తిచేసిన తనకు తెలంగాణలో ఎండీఎస్‌లో చేరేందుకు స్థానికత వర్తింపజేయకపోవడాన్ని సవాలు చేస్తూ సాహిత్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారమే స్థానిక కోటా వర్తింపజేయాలంటూ 2024 డిసెంబర్‌లో ఇదే హైకోర్టు తీర్పు వెలువరించిందని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి స్కాలర్‌షిప్ పొందినంత మాత్రాన స్థానికత వర్తించదని పేర్కొన్నారు. అనంతరం పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 2024లో ప్రభుత్వం జారీచేసిన జీవో 62లోని అంశాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, అందువల్ల ప్రస్తుతం ఈ నిబంధనలను సవాలు చేస్తున్నామని తెలిపారు. దీంతో ఈ అంశంపై కౌంటర్లు దాఖలు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాళోజీ మెడికల్ యూనివర్సిటీని ఆదేశించిన ధర్మాసనం.. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

మన తెలంగాణ
శుక్రవారం 25, సెప్టెంబర్ 2026

# డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

మనతెలంగాణ/మహేశ్వరం: తెలంగాణ ప్రభుత్వం డిగ్రీలో ప్రవేశిలకు స్పాట్ అడ్మిషన్ ప్రకటన విడుదల చేసింది.ఇందులో భాగంగా లోకల్ విద్యార్థులకు 24,25,26 తేదిలలో నాన్‌లోకల్ విద్యార్థులకు 28.29,తేదిల లోపు స్పాట్ అడ్మిషన్ల ( ద్వారా డిగ్రీలో చేరేందుకు అవకాశం కల్పించిది,ఇందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంగీరమేష్ తమ కళాశాలలో సైన్సు విభాగంలో దోస్త్ అడ్మిషన్ ద్వారా ఫిజికల్ సైన్స్ లైఫ్‌సైన్సెస్‌గ్రూపులలో భాగంగా మిగిలిన ఖాళీలను స్పాట్ అడ్మిషన్లలో భాగంగా వినియోగించుకోవాలని డిగ్రీలో చేరేందుకు ఇదే చివరి అవకాశం కాబట్టి ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.డిగ్రీ కోర్సులో చేరేందుకు ఇంటర్‌పాలసైన విద్యార్థులను ఈనెల 26వ తేది ఉదయం 11గంటలకు తమ ఒరిజనల్ సర్టిఫికెట్స్ తీసుకొని కళాశాల చేరేందుకు సంప్రదించాలని తెలిపారు.

ఫోటో2 మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు . ప్రిన్సిపల్ సంగీ రమేష్

THE NEW INDIAN EXPRESS
TELANGANA
02 HYDERABAD
THURSDAY 24.09.2026

## TGCHE chairman unveils new book

Hyderabad: Telangana Council of Higher Education (TGCHE) chairman Prof V Balakista Reddy on Wednesday unveiled a book titled, "The Next Twenty Years: Management Education, Technology and Viksit Bharat 2047", authored by Prof P Narayana Reddy, Director General of ICBM-School of Business Excellence, Hyderabad, and Treasurer of the Association of Indian Management Schools (AIMS). The book calls for a rethink of teaching, learning and leadership practices in higher education.

ప్రభాత
వెలుగు
బుధవారం | హైదరాబాద్
23.09.2026
www.v6velugu.com

# రెండు విడతల్లో దోస్త్ డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

## 24, 25 తేదీల్లో సర్కారీ, వర్సిటీ కాలేజీల్లో ప్రవేశాలు

**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీ కాలేజీల్లో మిగిలిన సీట్ల భర్తీకి దోస్త్ స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను విద్యాశాఖ ప్రకటించింది. రెండు విడతల్లో ఈ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. తొలి విడతలో ప్రభుత్వ, యూనివర్సిటీ, ఎయిడెడ్ కాలేజీల్లోని రెగ్యులర్ కోర్సుల ఖాళీలను ఈ నెల 23న నోటీస్ బోర్డులు, వెబ్‌సైట్లలో ప్రదర్శిస్తారు. 24, 25 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థుల వివరాలను సెప్టెంబర్ 26లోగా దోస్త్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. రెండో విడతలో భాగంగా సెప్టెంబర్ 28, 29నసీట్ల భర్తీకి 'వన్‌టైమ్ స్పెషల్ స్పాట్ రౌండ్' నిర్వహిస్తారు. కాలేజీలు సెప్టెంబర్ 30లోగా అడ్మిషన్ల వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.425 కాలేజీలో చెల్లించాలి. స్పాట్ అడ్మిషన్ల విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ వర్తించదు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • బుధవారం 23 సెప్టెంబరు 2026

## 24, 25 తేదీల్లో 'దోస్త్' స్పాట్ అడ్మిషన్లు

హైదరాబాద్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : దోస్త్ కౌన్సెలింగ్‌లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్ల తేదీలను ప్రకటించారు. కాలేజీలవారీగా ఖాళీ సీట్ల వివరాలు అన్ని కాలేజీల్లో 23న ప్రదర్శిస్తారు. వీటిని విద్యార్థులు దోస్త్ అధికారిక వెబ్‌సైట్‌లోనూ చూసుకోవచ్చు. ఈ నెల 24, 25న స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుందని దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిస్టారెడ్డి తెలిపారు. స్పాట్ అడ్మిషన్‌లో పాల్గొనేవారు తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించాలని, రూ.425 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

బుధవారం । 23 । సెప్టెంబర్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

## నేడు, రేపు దోస్త్ స్పాట్ అడ్మిషన్లు




సాక్షి, హైదరాబాద్: డిగ్రీ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈనెల 23, 24 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు దోస్త్-2026 అధికారులు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్లను సంప్రదించి ప్రవేశాలు పొందాలని సూచించారు. కాలేజీ, కోర్సు, కేటగిరీ వారీగా ఖాళీల వివరాలను ఈనెల 23న దోస్త్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీ కాలేజీలు, ప్రైవేట్ ఎయిడెడ్ కాలేజీలు, ప్రైవేట్ ఎయిడెడ్ అటానమస్ కాలేజీల్లో రెగ్యులర్ కోర్సులకు సంబంధించిన వివరాలు ఇందులో ఉంటాయి. అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఈనెల 26న చేరిన విద్యార్థుల వివరాలను కాలేజీలు దోస్త్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. స్పాట్ అడ్మిషన్లు చేపట్టిన తర్వాత కూడా మిగిలిన సీట్ల భర్తీకి ప్రత్యేక స్పాట్ అడ్మిషన్ రౌండ్‌ను ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్నారు. ఇందులో ప్రభుత్వ, యూనివర్సిటీ, ప్రైవేట్ ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, అటానమస్ కాలేజీలు పాల్గొంటాయి. ముందుగా స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు. స్థానిక అభ్యర్థులు, రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులు అందుబాటులో లేని సీట్లను అనంతరం స్థానికేతరులకు కేటాయిస్తారు. చేరిన విద్యార్థుల వివరాలను ఈనెల 30న దోస్త్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. స్పాట్ అడ్మిషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో కాలేజీకి వ్యక్తిగతంగా హాజరు కావాలి. సర్టిఫికెట్లను పరిశీలించిన తర్వాత జిరాక్స్ కాపీలను కాలేజీలో సమర్పించాలి. ఇప్పటికే ఏదైనా కాలేజీలో అడ్మిషన్ పొందిన అభ్యర్థులను స్పాట్ అడ్మిషన్లకు పరిగణనలోకి తీసుకోరు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అర్హత బోర్డుల నుంచి ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు అర్హులుగా పేర్కొన్నారు.

## ఎం ఫార్మసీ, ఫార్మా-డి రెండో విడత సీట్ల కేటాయింపు

సాక్షి, హైదరాబాద్: ఎంఫార్మసీ, ఫార్మా-డి కోర్సుల్లో ప్రవేశానికి రెండో విడత సీట్ల కేటాయింపు పూర్తయింది. 2026-27 ప్రవేశాల్లో భాగంగా టీజీ పీజీఈసెట్ నిర్వహించిన ఈ విడతలో 2,691 మంది అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోగా.. 1,667 మందికి సీట్లు కేటాయించారు. కన్వీనర్ కోటాలో 1,591 సీట్లు అందుబాటులో ఉన్నట్టు అధికారులు తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి, సెప్టెంబర్ 26లోగా కేటాయించిన కాలేజీలో రిపోర్టు చేయాలన్నారు.

ఈనాడు
బుధవారం సెప్టెంబరు 23, 2026

# రేపటి నుంచి దోస్త్ స్పాట్ ప్రవేశాలు

## స్థానికేతరులకూ అవకాశం

ఈనాడు, హైదరాబాద్: దోస్త్ ద్వారా డిగ్రీలో చేరేందుకు ఈ నెల 24 నుంచి స్పాట్ ప్రవేశాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. రెండు విడతలుగా స్పాట్ ప్రవేశాలు జరుగుతాయని, తొలి విడతలో ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో సీట్లను భర్తీ చేస్తామని పేర్కొన్నారు. స్పాట్ ప్రవేశాల్లో రాష్ట్ర విద్యార్థులతోపాటు ఇతర రాష్ట్రాల వారు సీట్లు పొందొచ్చు. ఒకవేళ సీటుకు పోటీ ఎదురైతే తొలి ప్రాధాన్యం స్థానికులకే ఇస్తామని కన్వీనర్ తెలిపారు. స్పాట్ ప్రవేశాల ద్వారా సీట్లు పొందిన వారు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అనర్హులని స్పష్టంచేశారు. దాదాపు 2.50 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**ఇదీ షెడ్యూల్...:** ✦ ఈ నెల 23న: దోస్త్ వెబ్‌సైట్లో కళాశాలల వారీగా ఖాళీ సీట్లను పొందుపరుస్తారు.

✦ **24-25వ తేదీ వరకు:** తొలి విడత స్పాట్ కింద అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలల్లో రెగ్యులర్ కోర్సుల్లో ప్రవేశాలు పొందొచ్చు.

✦ **28, 29 తేదీల్లో:** అన్ని రకాల కళాశాలల్లో రెండో విడత స్పాట్ ప్రవేశాల కింద రెగ్యులర్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో ప్రవేశాలు పొందొచ్చు.

# సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందే

## డిగ్రీ కళాశాలలకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అందలేదన్న కారణంగా విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్‌లను ఉంచుకోవడానికి వీల్లేదని, తక్షణం వెనక్కి ఇవ్వాల్సిందేనని హైదరాబాద్ నల్లకుంటలోని జాహ్నవి డిగ్రీ కాలేజీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నల్లకుంట స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ప్రతివాదిగా చేర్చుతూ, ఈ ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలని ఆదేశించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్/పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ బకాయిలను చూపుతూ సర్టిఫికెట్‌లను ఇవ్వకపోవడాన్ని సవాలు చేస్తూ సికింద్రాబాద్‌కు చెందిన షేక్ ముత్తాహిర్ అహ్మద్, మరో ఇద్దరు విద్యార్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు.

# రాష్ట్రంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్లు 10,500

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు వైద్య కళాశాలల్లో ఈసారి అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ సీట్ల వివరాల(సీట్ మ్యాట్రిక్స్)ను జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) మంగళవారం వెల్లడించింది. ఈ క్రమంలో రాష్ట్రానికి సంబంధించిన మొత్తం 36 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈసారి పెరిగిన 110 సీట్లతో కలిపి 4,400 సీట్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసింది. ఇక ప్రయివేటులో మొత్తం 30 వైద్య కళాశాలలు ఉండగా, కొత్తగా అందుబాటులోకి వచ్చిన 950 సీట్లతో కలిసి 6,100 సీట్లు ఉన్నాయని, మొత్తంగా ప్రభుత్వ, ప్రయివేటులో కలిపి రాష్ట్రంలో ఈసారి అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ సీట్లు 10,500 అని ఎన్ఎంసీ స్పష్టం చేసింది. ఇక ఈ ఏడాది దేశవ్యాప్తంగా కొత్తగా పెంచిన ఎంబీబీఎస్ సీట్లు 13,638 ఉన్నాయి. ప్రభుత్వ, ప్రయివేటులో కలిపి దేశవ్యాప్తంగా 839 వైద్య కళాశాలల్లో ఈసారి 1,40,664 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

నవతెలంగాణ బుధవారం 23 సెప్టెంబర్ 2026




# దోస్త్ స్పాట్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

- తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ప్రకటన

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

డిగ్రీలో చేరేందుకు దోస్త్ స్పాట్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఎ.శ్రీదేవసేన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 23న ఆయా కాలేజీల్లో ఉన్న ఖాళీల వివరాలను నోటీస్ బోర్డుల్లో పెడతారు. 24, 25 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లను తీసుకుంటారు. 26న అడ్మిషన్ల వివరాలను ఆయా కాలేజీలు పోర్టల్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. అదే విధంగా ఈ నెల 28, 29 తేదీల్లో స్పెషల్ స్పాట్ అడ్మిషన్ చేపడతారు. వీటి వివరాలను ఈ నెల 30న పోర్టల్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులు దోస్త్ వెబ్ సైట్ లో చూడొచ్చు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, బుధవారం 23 సెప్టెంబర్ 2026



## ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా

# విద్యార్థుల సర్టిఫికెట్లన్నీ ఇవ్వాల్సిందే:హైకోర్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే తెలంగాణ): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో సంబంధంలేకుండా విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లన్నీ వెనక్కి ఇవ్వాల్సిందేనని హైకోర్టు నల్లకుంటలోని జాహ్నవి డిగ్రీ కాలేజీ యాజమాన్యాన్ని ఆదేశించింది. గతంలో జారీచేసిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో నల్లకుంట పోలీసులను సుమోటోగా ప్రతివాదిగా చేర్చుతూ కోర్టు ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలని ఆదేశాలు జారీచేసింది. ముగ్గురి పిటిషన్లపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

దిశ బుధవారం, సెప్టెంబర్ 23, 2026

# దోస్త్ స్పెషల్ స్పాట్ షెడ్యూల్ రిలీజ్

- నేడు వెబ్‌సైట్‌లో సీట్ల ఖాళీల వివరాలు

**దిశ, తెలంగాణ బ్యూరో:**



రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో ఖాళీ సీట్ల భర్తీకి దోస్త్ 2026-27 ప్రత్యేక స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొ. వీ.బాలకిష్టారెడ్డి, కాలేజీ విద్య కమిషనర్ మంగళవారం ప్రకటించారు. స్పాట్ అడ్మిషన్ల కోసం అభ్యర్థులు నేరుగా ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని సూచించారు. నేడు కాలేజీల నోటీస్ బోర్డులు, అధికారిక వెబ్‌సైట్‌లో సీట్ల ఖాళీల వివరాల ప్రదర్శించనున్నారు. ఈ నెల 24 నుంచి 25 వరకు ప్రభుత్వ, యూనివర్సిటీ, ప్రైవేట్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. ఈ నెల 26న అడ్మిషన్ పొందిన విద్యార్థుల వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. ఈ నెల 28 నుంచి 29 వరకు అన్ని రకాల కాలేజీల్లో (ప్రభుత్వ, యూనివర్సిటీ, ఎయిడెడ్, ప్రైవేట్ అన్-ఎయిడెడ్, అటానమస్) రెగ్యులర్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు సంబంధించి వన్-టైమ్ స్పెషల్ స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయి. ఈ నెల 30 వరకు స్పెషల్ స్పాట్ అడ్మిషన్ల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశం పొందే అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించ దు. విద్యార్థులు కాలేజీల్లో నేరుగా హాజరై ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలనకు చూపించి, జిరాక్స్ కాపీలను సమర్పించాల్సి ఉంటుంది. అడ్మిషన్లలో స్థానిక అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యత ఇస్తారు. స్థానికత, రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులు లేని పక్షంలో నాన్-లోకల్ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తారు. స్పాట్ అడ్మిషన్ పొందే అభ్యర్థులు సంబంధిత కళాశాలలో రూ.425 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇప్పటికే వివిధ కాలేజీల్లో అడ్మిషన్ పొందిన అభ్యర్థులు ఈ స్పాట్ అడ్మిషన్లకు అనర్హులని పేర్కొన్నారు.

THE HINDU
Hyderabad
Wednesday, September 23, 2026
HYDERABAD

# Special DOST spot admissions slated for Sept. 24-25, 28-29

**The Hindu Bureau**
HYDERABAD

The Telangana Council of Higher Education and Commissioner of Collegiate Education will conduct a one-time special spot admission under the Degree Online Services Telangana (DOST) for the 2026-27 academic year.

As per the schedule announced on Tuesday, details of vacancies on the college notice boards will be displayed on September 23. The same can be checked on https://dost.cgg.gov.in/

Spot admissions in all government degree colleges, university colleges, private aided colleges (regular courses), and private aided autonomous colleges (regular courses) is slated to be held on September 24 and 25.

The following day, the various institutions will upload the data of all admitted students on DOST portal.

**All categories**

On September 28 and 29, the one-time special spot admissions round for all categories of institutions will be held, to fill up the remaining seats and priority will be given to local candidates, after which seats for non-local candidates will be open.

Telangana Today
Wednesday
September 23, 2026
HYDERABAD

# DOST spot admissions

CITY BUREAU
Hyderabad

The Telangana Council of Higher Education (TGCHE) on Tuesday released a spot admission schedule for degree colleges. As per the schedule, a college-wise vacancies list will be hosted on the website https://dost.cgg.gov.in on Wednesday. All colleges, including government and private, can hold spot admissions on September 24 and 25, and upload an admission list on the DOST portal on September 26. Candidates have to pay the DOST pot admissions registration fee of Rs 425. Spot admissions are scheduled for September 28 and 29.

THE NEW INDIAN EXPRESS

TELANGANA

02 HYDERABAD WEDNESDAY 23.09.2026

## DOST spot admissions from September 24

Hyderabad: TGCHE and the Commissioner of Collegiate Education have announced a one-time special spot admission round to fill vacant degree seats under DOST-2026-27. Vacancies will be displayed on September 23, with admissions on September 24 and 25. A broader round covering regular, self-finance and restructured courses will be held on September 28 and 29. Candidates must carry original certificates.

ఈనాడు ఆదివారం సెప్టెంబరు 20, 2026

# దోస్త్ స్పాట్ ప్రవేశాలకు సీఎం ఆమోదం!

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) ద్వారా డిగ్రీ సీట్ల భర్తీకి స్పాట్ ప్రవేశాలు జరుపుకొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చజెండా ఊపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి పంపిన దస్త్రంపై ఆయన తాజాగా సంతకం చేసినట్లు తెలిసింది. ఇప్పటివరకు రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో 2 లక్షల మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా..ఇంకా దాదాపు 2.50 లక్షల సీట్లు ఖాళీగా ఉన్నాయి. గతేడాది మాదిరిగానే..ఈ సారి కూడా స్పాట్ ప్రవేశాల కోసం స్థానికేతరులకు అవకాశం కల్పించాలని..విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్‌రెడ్డి అందుకు అనుమతిస్తూ దస్త్రంపై సంతకం చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ వారంలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల చేయనున్నారు.

ఆదివారం । 20 । సెప్టెంబర్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# అంబేడ్కర్ వర్సిటీ డిగ్రీ పాత బ్యాచ్‌ల విద్యార్థులకు రీఅడ్మిషన్

బంజారాహిల్స్ (హైదరాబాద్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ పాత బ్యాచ్‌ల విద్యార్థులకు వారి కోర్సు పూర్తి చేసుకోవడానికి ప్రత్యేక అవకాశం (స్పెషల్ రీఅడ్మిషన్) కల్పిస్తున్నట్లు విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ వై.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంవత్సరం 1990 నుంచి 2014 బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు స్పెషల్ రీఅడ్మిషన్ పొందడానికి యూనివర్సిటీ అవకాశం కల్పిస్తోందన్నారు. గతంలో విశ్వవిద్యాలయంలోని కోర్సుల్లో చేరి, సకాలంలో పూర్తి చేయలేకపోయిన (ఓల్డ్ బ్యాచ్) విద్యార్థులకు వాటిని పూర్తి చేయడానికి ప్రత్యేక అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. స్పెషల్ రీఅడ్మిషన్ పొందాలని అనుకునే విద్యార్థులందరూ జూబ్లీహిల్స్‌లోని విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్, విద్యార్థి సేవల విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. విద్యార్థులకు ఇదే చివరి అవకాశం అన్నారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు విశ్వవిద్యాలయ కాల్ సెంటర్ 18005990101 లేదా హెల్ప్‌డెస్క్ 040-23680222/333/555 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# ఇంజనీరింగ్ కాలేజీలపై విజి'లెన్స్'

## ఒకే రోజు 15 కాలేజీల్లో అధికారుల తనిఖీలు

- ఫ్యాకల్టీ వివరాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై ఆరా

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ కళాశాలల్లో అవకతవకలపై విజిలెన్స్ అధికారులు ఫోకస్ పెట్టారు. విజిలెన్స్ డీజీ డీఎస్ చౌహాన్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారుల బృందాలు శనివారం హైదరాబాద్ పరిధిలోని 15 ఇంజనీరింగ్ కళాశాలల్లో సోదాలు చేపట్టాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను పక్కదారి పట్టించేందుకు కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు ప్రయత్నిస్తున్నాయన్న వార్తల నేపథ్యంలో విజిలెన్స్ అధికారుల సోదాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సోదాల్లో భాగంగా విజిలెన్స్ అధికారులు ఆయా కాలేజీల్లో సిబ్బంది వివరాలు, అందులో బోధన సిబ్బంది అర్హత పత్రాలు, హాజరు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య, రోజువారీగా హాజరవుతున్న వారి వివరాలు, కళాశాలల్లో మౌలిక వసతులు, ల్యాబ్ సదుపాయాలు, ఏఐసీటీఈ ప్రమాణాల ప్రకారం అన్ని సక్రమంగా ఉన్నాయా? లేదా? తదితర అంశాలను విజిలెన్స్ అధికారులు ప్రధానంగా పరిశీలించినట్టు తెలిసింది. జీహెచ్ఎంసీ పరిధితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇకపై ఈ తరహా సోదాలు కొనసాగనున్నట్టు విజిలెన్స్ వర్గాల ద్వారా తెలిసింది. నిబంధనల అతిక్రమణపై తొలుత కళాశాలల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయడంతోపాటు అవసరం మేరకు చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేసిన తర్వాత సదరు కాలేజీలు విద్యార్థుల నుంచి ఫీజులు కట్టించుకున్న వారు తిరిగి వారికి చెల్లించారా? లేదా? అన్న వివరాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టనున్నారు. కాలేజీల్లో ఫీజుల పెంపుదల కోసం సదరు కాలేజీలు సమర్పించిన వివిధ లేఖలను కూడా విజిలెన్స్ బృందం తనిఖీలు చేయనున్నట్లు సమాచారం. విజిలెన్స్ విచారణలో గుర్తించిన లోపాలపై ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ ● ఆదివారం 20 సెప్టెంబరు 2026

# ఇంజనీరింగ్ కళాశాలల్లో విజిలెన్స్ తనిఖీలు

హైదరాబాద్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అడ్మిషన్లు, విద్యార్థుల వాస్తవ సంఖ్య, హాజరు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు కళాశాలల నిర్వహణకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇందుకోసం 67 అంశాలతో ప్రత్యేకంగా రూపొందించిన ప్రశ్నావళి ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు. ఒక్కో కళాశాలలో ఎస్పీ లేదా డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో 10 నుంచి 12 మంది సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. స్కాలర్‌షిప్‌లు పొందుతున్న విద్యార్థుల పేర్లు అడ్మిషన్ రిజిస్టర్లలో ఉన్నాయా? వారు వాస్తవంగా తరగతులకు హాజరవుతున్నారా?అనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యా సంస్థల్లో తనిఖీలు నిర్వహించారు. సీవీఆర్, శ్రీ ఇందు కళాశాలల్లోనూ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శనివారం 19 సెప్టెంబర్ 2026

# ప్రైవేట్ వర్సిటీలను లాభార్జన కోసం నిర్వహించకూడదు

## ఆడిట్ ఖాతాలను సమర్పించాలని సుప్రీం కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: ప్రైవేట్ యూనివర్సిటీలను లాభం కోసం నిర్వహించకూడదని సుప్రీం కోర్టు గురువారం తెలిపింది. ప్రజల విద్యా లక్ష్యాలను పూర్తి చేసే ఉద్దేశం వాటికి ఉండాలని పేర్కొంది. కేవలం లాభాలు సంపాదించుకొనే వ్యాపారంలా విద్యను చూసే సంస్థలను అనుమతించొద్దని ప్రభుత్వాలను కోరింది. అన్ని విశ్వవిద్యాలయాల ఆడిట్ చేసిన ఖాతాలను ఆరు వారాల్లోగా తమకు సమర్పించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఆ ఖాతాల్లో మిగులు ఆదాయం, వ్యయం, వసూలు చేసిన రుసుముల వివరాలు ఉండాలని స్పష్టం చేసింది. అమిటీ యూనివర్సిటీ కాలేజీ రికార్డుల్లో తన పేరు మార్చుకోవాలని ప్రయత్నించిన ఓ విద్యార్థిని తనను యాజమాన్యం వేధించిందని దాఖలు చేసిన కేసులో కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
19.09.2026
www.v6velugu.com

# పీజీలో కామర్స్‌కే టాప్ ప్రయారిటీ

- సీపీగెట్ ఫస్ట్ ఫేజ్‌లో 17,586 మందికి సీట్లు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని వర్సిటీలు, అనుబంధ కాలేజీల్లో పీజీ అడ్మిషన్లకు సంబంధించి సీపీగెట్ ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయింది. మొత్తం 47,237 సీట్లు అందుబాటులో ఉండగా, 23,122 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. వీరిలో 17,586 మందికి సీట్లు కేటాయించినట్లు సీపీగెట్ కన్వీనర్ పాండు రంగారెడ్డి తెలిపారు. విద్యార్థులు కామర్స్, సైన్స్ కోర్సులపై ఎక్కువ ఆసక్తి చూపారు. అత్యధికంగా ఎంకామ్‌లో 1,857 మందికి సీట్లు లభించాయి. ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఫోరెన్సిక్ సైన్స్, జెనెటిక్స్ అండ్ మైక్రోబయాలజీలో 1,223 మంది, న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్‌లో 1,169 మంది, ఎంఏ ఇంగ్లీష్‌లో 1,159 మంది, ఎంఎస్సీ కెమిస్ట్రీలో 1,131 మంది, బాటనీలో 1,012 మంది సీట్లు పొందారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 21లోగా కేటాయించిన కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని అధికారులు సూచించారు.

హైదరాబాద్ ● శనివారం 19 సెప్టెంబరు 2026 ఆంధ్రజ్యోతి

# ప్రైవేటు వర్సిటీలను లాభాల కోసం నడపద్దు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: ప్రైవేటు విశ్వవిద్యాలయాలను విద్యకు సంబంధించిన విశాల ప్రయోజనాల కోసం తప్ప లాభాల కోసం నడపకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఫీజుల ద్వారా వచ్చిన ఆదాయం, జీతాలు ఇతరత్రా రూపాల్లో చేసిన వ్యయం, మిగులు నిధులు, ప్రవేశాలు, ఉద్యోగుల భర్తీ, విద్యా ప్రమాణాలకు సంబంధించిన ఆడిట్ నివేదికలను ఆరు వారాల్లో సమర్పించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. కాలేజీ రికార్డుల్లో పేరు మార్పిడి విషయమై ఓ విద్యార్థిని అమిటీ యూనివర్సిటీ వేధిస్తోందంటూ దాఖలైన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు ఇచ్చింది.

ప్రభాత **వెలుగు**
శుక్రవారం | హైదరాబాద్
18.09.2026
www.v6velugu.com

ఓపెన్, డిస్టెన్స్ డిగ్రీతో ఎల్ఎల్బీ చేసినా

# అడ్వొకేట్‌గా ఎన్‌రోల్‌కు ఓకే

- **తాత్కాలికంగా అనుమతి ఇచ్చిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ:** ఓపెన్, డిస్టెన్స్ డిగ్రీ చేసినోళ్లూ అడ్వొకేట్ గా ఎన్ రోల్ చేసుకోవచ్చని, అయితే ఎల్ఎల్ బీ మాత్రం రెగ్యులర్ గా చేసి ఉండాలని సుప్రీంకోర్టు తాజాగా తేల్చి చెప్పింది. ఇలా న్యాయవాద కోర్సును పూర్తిచేసిన వారిని తాత్కాలికంగా ఎన్‌రోల్ చేయాలని తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్‌ను ఆదేశించింది. ఈమేరకు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) రూపొందించిన రూల్స్ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్-2008లోని రూల్ 5 అమలుకు సంబంధించిన వివాదంపై తుది విచారణ పెండింగ్‌లో ఉండగా ఈ ఆదేశాలు ఇచ్చింది. పలువురు అభ్యర్థులు హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీలు పొంది, అనంతరం బీసీఐ గుర్తింపు పొందిన యూనివర్సిటీల్లో రెగ్యులర్‌గా మూడేండ్ల ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. అయితే, బ్యాచిలర్ డిగ్రీలను ఓపెన్ లేదా డిస్టెన్స్ విధానంలో చదివారనే కారణంతో వారి ఎన్‌రోల్‌మెంట్ కు బార్ కౌన్సిల్ నిరాకరించింది. మరో అభ్యర్థి 2006లో మధురై కామరాజ్ యూనివర్సిటీ నుంచి డిస్టెన్స్ విధానంలో బీకాం పూర్తి చేసి, 2020లో ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కాలేజీలో రెగ్యులర్‌గా ఎల్ఎల్‌బీ చేశారు. ఆయన ఎన్‌రోల్‌మెంట్‌ను తెలంగాణ బార్ కౌన్సిల్ తిరస్కరించగా, 2024లో హైకోర్టు ఆ నిర్ణయాన్ని సమర్థించింది. దీంతో సదరు విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా.. అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నంతకాలం ఎన్‌రోల్‌మెంట్‌ను నిరాకరించడం అభ్యర్థులకు నష్టం కలిగిస్తుందని సుప్రీం బెంచ్ అభిప్రాయపడింది. విద్యార్హత పత్రాల పరిశీలన, ఇతర రూల్స్‌కు లోబడి వారికి తాత్కాలిక ఎన్‌రోల్‌మెంట్ కల్పించాలని బార్ కౌన్సిల్‌ను ఆదేశించింది. బాధిత అభ్యర్థుల శాశ్వత ఎన్‌రోల్‌మెంట్ తుది తీర్పునకు లోబడి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

శుక్రవారం । 18 । సెప్టెంబర్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

### టీజీ సీపీగేట్-2026

# తొలివిడత జాబితా విడుదల

- 17,586 మంది అభ్యర్థులకు పీజీ సీట్ల కేటాయింపు

ఉస్మానియా యూనివర్సిటీ: టీజీ సీపీగేట్-2026 మొదటి విడత కౌన్సెలింగ్‌లో వివిధ పీజీ కోర్సుల్లో సీట్లు సాధించిన అభ్యర్థుల తొలి జాబితాను గురువారం విడుదల చేశారు. ఓయూతో పాటు రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలలో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీతో పాటు ఇతర పీజీ కోర్సులలో మొత్తం 47,237 సీట్లకు 23,102 మంది అభ్యర్థులు వెబ్‌ఆప్షన్స్ ఎంపిక చేసుకోగా మొదటి విడతలో 17,586 మందికి సీట్లను కేటాయించినట్లు ఓయూ పీజీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ.పాండురంగారెడ్డి తెలిపారు. వివిధ పీజీ కోర్సుల్లో సీటు సాధించిన విద్యార్థులు ఈ నెల 21 వరకు ఆయా వర్సిటీల పరిధిలోని కాలేజీల్లో రిపోర్టు చేయాలన్నారు. ఈ నెల 22న రెండో విడత కౌన్సెలింగ్‌కు ప్రకటన విడుదల చేయనున్నట్లు డైరెక్టర్ పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఉస్మానియా వెబ్‌సైట్ చూడవచ్చు.

# డిసెంబర్ 14 నుంచి యూజీసీ నెట్

- జనవరి 22 నుంచి జేఈఈ మెయిన్స్
- పరీక్షల తాత్కాలిక షెడ్యూల్‌ను విడుదల చేసిన ఎన్‌టీఏ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా వివిధ జాతీయ స్థాయి ప్రవేశ, అర్హత పరీక్షల క్యాలెండర్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. 2026 డిసెంబర్ నుంచి 2027 మార్చి విద్యా సంవత్సరానికి సంబంధించి యూజీసీ-నెట్, జేఈఈ మెయిన్ (సెషన్1), సీయూఈటీ-పీజీ, సీఎమ్ఏటీ, ఎన్ఐఎఫ్‌టీ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల తాత్కాలిక క్యాలెండర్‌ను ప్రకటించింది. జేఈఈ మెయిన్స్-2027 సెషన్ 1 జనవరి 22 నుంచి 24, 28 నుంచి 30 తేదీల మధ్య జరగనుంది. దీనికి జనవరి 31ని బఫర్ తేదీగా కేటాయించారు. యూజీసీ నెట్ పరీక్ష డిసెంబర్ 14 నుంచి 19 వరకు జరగనుంది. ఈ పరీక్షలకు డిసెంబర్ 20, 21 బఫర్ తేదీలుగా నిర్ణయించారు. జాయింట్ సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ పరీక్షను డిసెంబర్ 20, 21 తేదీల్లో, నిఫ్ట్ ప్రవేశ పరీక్షను జనవరి 10న, కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ (సీఎమ్ఏటీ)ను ఫిబ్రవరి 7న, సీయూఈటీ పీజీ పరీక్షలను మార్చి 1 - 25 వరకు నిర్వహించాలని నిర్ణయించింది. అయితే, ఇవన్నీ తాత్కాలికమేనని, పరిపాలనాపరమైన, విద్యాపరమైన లేదా ఏదైనా లాజిస్టికల్ కారణాలుంటే ఈ తేదీల్లో మార్పులుంటాయి. అధికారిక నోటిఫికేషన్లు, దరఖాస్తు ప్రక్రియ, ఇతర సమగ్ర వివరాలకోసం ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చు.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
శుక్రవారం 18 సెప్టెంబర్ 2026
www.ntnews.com

# 17,586 మందికి సీపీగెట్ సీట్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ) : ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ సీపీగెట్-2026 మొదటి విడత సీట్ల కేటాయింపును కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి గురువారం విడుదల చేశారు. కన్వీనర్ సీట్లు 47,237 కాగా.. వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్న అభ్యర్థులు 23,122 మంది. వీరిలో మొదటి విడతలో 17,586 మంది సీట్లు పొందినట్టు తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో నిర్ణీత ఫీజు చెల్లించాలని, రసీదు డౌన్‌లోడ్ చేసుకొని https://www.cpgetadmissions.com, https://www.cpgetadmissions.com ద్వారా ఈ నెల 21లోగా కేటాయించిన కాలేజీలో రిపోర్టింగ్ పూర్తిచేయాలని సూచించారు. కాలేజీలో ఒరిజినల్ టీసీ మాత్రమే సమర్పించాల్సి ఉంటుందని, ఎస్సెస్సీ, డిగ్రీ మెమోలతోపాటు కులం, ఈడబ్ల్యూఎస్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లను కేవలం ఫిజికల్ వెరిఫికేషన్ కోసం మాత్రమే ఒరిజినల్ పరిశీలిస్తారని స్పష్టంచేశారు.

సాక్షి
బుధవారం
16-9-2026

# 28 నుంచి టీజీసెట్-2026 పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ: అసిస్టెంట్ ప్రొఫెసర్స్, లెక్చరర్ ఉద్యోగాల అర్హత పరీక్ష టీజీసెట్–2026 (తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్) 29 సబ్జెక్టులకు ఈ నెల 28, 29, 30 తేదీలలో జరగనుంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 24 నుంచి హాల్ టికెట్లను తెలంగాణ సెట్.ఓఆర్‌జీ లేదా ఉస్మానియా.ఏసీ.ఇన్ అనే వెబ్‌సైట్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొ.శ్రీనివాస్ తెలిపారు. పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్లో చూడవచ్చు.

ఈనాడు బుధవారం సెప్టెంబరు 16, 2026

## ఎప్ సెట్ బైపీసీ కౌన్సెలింగ్ ప్రారంభం

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో మంగళవారం ఎప్ సెట్ బైపీసీ విద్యార్థులకు కౌన్సెలింగ్ ప్రారంభమైంది. బీ ఫార్మసీ, ఫార్మా డీ, బయో టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్, బయో మెడికల్ ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మొదటిరోజు ఉద్యోగులు విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు. మొత్తం 480మందికిగాను 420 మంది హాజరయ్యారు. ఈ కౌన్సెలింగ్ 17వ తేదీ వరకు కొనసాగుతుందని ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ తెలిపారు.

## ఆన్‌లైన్‌లో డిగ్రీ.. పీజీ

**డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వినూత్న పంథా**

ఈనాడు, హైదరాబాద్

దూరవిద్య విధానంలో ఉన్నత విద్య అందిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆన్‌లైన్‌లో పీజీ, డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టింది. విదేశాలు, ఇతర రాష్ట్రాల్లోని



అంబేడ్కర్ విశ్వవిద్యాలయం

విద్యార్థుల కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో బీకామ్ డిగ్రీ, ఎంకామ్ పీజీ, ఎంఏ(తెలుగు) కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభించారు. ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలు, గల్ఫ్ దేశాలకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల వారిలో చాలామంది తమకు డిగ్రీ, పీజీ చదివేందుకు అవకాశం కల్పించాలని కోరడంతో యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా కోర్సులు, సిలబస్ రూపొందించారు.

**విశ్వవ్యాప్తంగా సేవలందించాలన్న లక్ష్యంతో.**.: రాష్ట్ర విభజన అనంతరం పదో షెడ్యూలు నిబంధనల మేరకు 2024 తర్వాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పరిధి తెలంగాణ రాష్ట్రానికే పరిమితమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దుల్లోని స్టడీ సెంటర్లలో విద్యార్థులుగా నమోదు చేసుకున్న మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు అంబేడ్కర్ వర్సిటీలో ప్రవేశాలు కల్పించని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. దీంతో ఇతర రాష్ట్రాలే కాదు.. విదేశాల్లోని వారికి ఉన్నత విద్య అందించాలని అధికారులు నిర్ణయించారు. ఆన్‌లైన్ కోర్సులపై వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, అకడమిక్ విభాగం ఆచార్యులు, సాంకేతిక నిపుణులు చర్చించారు. కేంద్ర విద్యాశాఖ 'స్వయం' 'మూక్'ల ద్వారా అందిస్తున్న ఆన్‌లైన్ పాఠాలకు భిన్నంగా బోధన ఉండాలని తీర్మానించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా ఆడియో, వీడియో పాఠాలుండాలని, వారం పది రోజులకు ఒకసారి విద్యార్థుల గ్రహణశక్తికి పరీక్షలు పెట్టాలని నిర్ణయించారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆచార్యులు సిలబస్‌ను రూపొందించగా.. ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను నిపుణులు తయారు చేశారు.

### డిజిటల్ వర్సిటీగా రూపొందించేందుకు...



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయాన్ని డిజిటల్ వర్సిటీగా రూపొందించేందుకు తొలుత ఆన్‌లైన్‌లో డిగ్రీ, పీజీ కోర్సులను ప్రారంభించాం. విద్యార్థుల స్పందన బాగుంది. బీఏతో సహా మరో నాలుగు కోర్సులకు అనుమతులు ఇవ్వాలని ఇటీవలే యూజీసీ అధికారులకు లేఖ రాశాం. అనుమతులు రాగానే వాటికి కూడా ప్రవేశాల షెడ్యూలు ప్రకటిస్తాం.

**-ప్రొ.జి.పుష్పాచక్రపాణి, అకడమిక్ విభాగాధిపతి**

నమస్తే తెలంగాణ హైదరాబాద్, సోమవారం 14 సెప్టెంబర్ 2026

# 21నుంచి బీఎడ్ క్లాసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): బీఎడ్ మొదటి సెమిస్టర్ క్లాసులు ఈనెల 21 నుంచి ప్రారంభంకానున్నాయని ఎడ్‌సెట్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు విడుతల వెబ్ కౌన్సెలింగ్ ముగియడంతో ఈనెల 21 నుంచి తరగతులు ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. ఎడ్‌సెట్ రెండో విడుత సీట్లను ఆదివారం కేటాయించినట్టు పేర్కొన్నారు. రెండో విడుతలో సీట్లు దక్కించుకున్న వారు ఈనెల 19లోపు రిపోర్ట్ చేయాలని సూచించారు.

## 15నుంచి లాసెట్ కౌన్సెలింగ్

లాసెట్ తుది విడుత వెబ్ కౌన్సెలింగ్ ఈనెల 15 నుంచి ప్రారంభమవుతుందని ప్రవేశాల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. మూడు, ఐదేండ్ల లా కోర్సులతోపాటు, ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లోని సీట్ల భర్తీకి ఈ కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈనెల 15నుంచి 17 వరకు రిజిస్ట్రేషన్, 19నుంచి 21 వరకు వెబ్‌ఆప్షన్ల ఎంపికకు అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. సీట్లు పొందిన వారు 29లోపు కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

మన తెలంగాణ
సోమవారం 14, సెప్టెంబర్ 2026

# రేపటి నుంచి లాసెట్ తుది విడత కౌన్సెలింగ్

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో న్యాయకళాశాలల్లో మూడేళ్లు, ఐదేళ్ల ఎల్‌ఎల్‌బి, ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం మంగళవారం నుంచి టిజి లాసెట్, పిజిఎల్‌సెట్ తుది విడత కౌన్సెలింగ్ ప్రారంభం కానున్నది. ఈనెల 15 నుంచి 17 వరకు అర్హులైన అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని, స్లాట్ బుక్ చేసుకోవాలి.

ప్రభాత వెలుగు
సోమవారం | హైదరాబాద్
14.09.2026
www.v6velugu.com

# ఎడ్‌సెట్ సెకండ్ ఫేజ్‌లో 7,049 మందికి సీట్లు

## 19లోగా కాలేజీల్లో రిపోర్ట్‌కు గడువు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని బీఎడ్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్ రెండో విడత సీట్ల కేటాయింపు పూర్తయింది. కన్వీనర్ కోటాలో 10,238 సీట్లకు 7,049 మంది అభ్యర్థులకు (స్లైడింగ్‌తో కలిపి) సీట్లు అలాట్ అయినట్టు అడ్మిషన్ల కన్వీనర్ పాండురంగా రెడ్డి ఆదివారం తెలిపారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో మొత్తం 9,917 మంది అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోగా, వారిలో 7,049 మందికి సీట్లు లభించాయి. కాగా, సెకండ్ ఫేజ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఫీజు రశీదు, జాయినింగ్ రిపోర్టుతో ఈ నెల 19 వరకూ కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు.

ప్రభాత
వెలుగు
సోమవారం | హైదరాబాద్
14.09.2026
www.v6velugu.com

### డిగ్రీ ప్రిన్సిపాల్

# ప్రమోషన్లకు బదిలీ బ్రేక్

## ముగిసిన ప్యానెల్ ఇయర్.. నిరాశలో సీనియర్ లెక్చరర్లు

- స్టేట్‌లో 77 కాలేజీల్లో ఇన్‌చార్జీల పాలన
- ఒకేసారి భర్తీ చేద్దామనుకున్నా దక్కని మోక్షం
- బదిలీల తర్వాతే ప్రమోషన్లు ఇచ్చే యోచనలో విద్యాశాఖ




**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని సర్కారు డిగ్రీ కాలేజీల్లో ప్రిన్సిపాల్ పదోన్నతుల కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న అర్హులైన లెక్చరర్లకు ఈ ఏడాది తీవ్ర నిరాశే మిగిలింది. బదిలీల ప్రక్రియ కొలిక్కి రాకపోవడం, మరోవైపు ప్యానెల్ ఇయర్ గడువు ముగియడంతో ఆ ప్రమోషన్లకు బ్రేక్ పడింది. దీంతో ప్రిన్సిపాల్ పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయింది. బదిలీలు పూర్తికాకుండానే ప్రమోషన్లు ఇస్తే సీనియర్ లెక్చరర్లకు అన్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో కొత్త ప్రిన్సిపాల్స్ నియామకం వచ్చే ఏడాదికి వాయిదా పడింది. ప్రస్తుత ప్యానెల్ ఇయర్ ఆగస్టు 31 నాటితో ముగిసిపోవడంతో ఈ విద్యా సంవత్సరంలో ప్రమోషన్స్ లభించే అవకాశం లేకుండా పోయింది.

**77 కాలేజీల్లో ఇన్‌చార్జీలే**

రాష్ట్రవ్యాప్తంగా. మొత్తం 152 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉండగా.. ప్రస్తుతం 75 మంది మాత్రమే రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ పనిచేస్తున్నారు. మరో 77 కాలేజీల్లో ప్రిన్సిపాల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అసలు ప్రిన్సిపాల్ పోస్టులే మంజూరు కాలేదు. దీంతో ఒక్కో ప్రిన్సిపాల్ మూడు, నాలుగు కాలేజీలకు ఇన్‌చార్జీలుగా కొనసాగుతూ విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. దూర ప్రాంతాలకు వెళ్లి రావడం వారందరికీ తీవ్ర ఇబ్బందికరంగా మారింది. అయితే, యూజీసీ నిబంధనల ప్రకారం ప్రిన్సిపాల్ కావాలంటే 15 ఏండ్ల సర్వీస్‌తోపాటు పీహెచ్‌డీ కలిగి ఉండాలి. ప్రతిపేటా డిపార్ట్‌మెంటల్ ప్రమోషనల్ కమిటీ (డీపీసీ) నిర్వహిస్తున్నప్పటికీ, అర్హులైన వారు పూర్తిస్థాయిలో లభించకపోవడంతో ఖాళీలు అలాగే ఉండిపోతున్నాయి. ఈ ఏడాది అర్హులైన వారు ఎక్కువగా ఉండటంతో రాష్ట్రంలోని అన్ని ఖాళీలను ఒకేసారి భర్తీ చేసేందుకు కళాశాల విద్యాశాఖ కసరత్తు చేసింది. దీంట్లో భాగంగా జూన్‌లోనే నోటిఫికేషన్ జారీ చేసి, అర్హులైన 150 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి స్క్రూటినీ కూడా పూర్తి చేసింది. అయితే, డీపీసీ సమావేశం కాకపోవడం, ఆగస్టు 31తో ప్రమోషన్ ప్యానెల్ గడువు ముగియడంతో మళ్లీ యథావిధిగా ఇన్‌చార్జీల పాలనే కొనసాగే దుస్థితి ఏర్పడింది.

**జీవో 38కి జనగణన అడ్డంకి!**

ఉద్యోగుల బదిలీల కోసం ప్రభుత్వం ఇప్పటికే జీవో 38ని జారీ చేసింది. అయితే, దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన జనగణన డ్యూటీల కారణంగా విద్యాశాఖలో బదిలీల ప్రక్రియ ముందుకు సాగలేదు. ఒకవేళ బదిలీలు చేయకుండానే ఇప్పుడు ప్రమోషన్లు ఇస్తే.. ప్రస్తుతం పనిచేస్తున్న సీనియర్లకు నష్టం జరిగే ప్రమాదం ఉందని కొందరు ప్రిన్సిపాల్స్ విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయారు. ప్రమోషన్ పొందే జూనియర్లకు మంచి ప్లేస్‌లు దక్కే అవకాశం ఉండి, సీనియర్లు నష్టపోతారనే వాదన రావడంతో అధికారులు ప్రమోషన్లను ఆపినట్టు తెలుస్తోంది. ప్రస్తుత ప్యానెల్ ఇయర్ గడువు ముగిసిపోవడం, బదిలీల ప్రక్రియ పూర్తి కావడానికి ఇంకా సమయం పట్టేలా ఉండటంతో.. ఈ లోపు ప్రమోషన్లు ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ముందుగా బదిలీలు పూర్తి చేసి, ఆ తర్వాతే మిగిలిన స్థానాలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించారు. ఈ లెక్కన కొత్త ప్రిన్సిపాల్స్ బాధ్యతలు చేపట్టాలంటే వచ్చే ఏడాది వరకు వేచి చూడక తప్పదు. అయితే, గతంలో బదిలీలతో సంబంధం లేకుండానే ప్రమోషన్లు ఇచ్చారని, కావాలనే కొందరు అధికారులు ఈ ప్రక్రియను ఆలస్యం చేశారంటూ సీనియర్ లెక్చరర్లు ఆరోపిస్తున్నారు.

సోమవారం । 14 । సెప్టెంబర్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# రేపటి నుంచి లా కోర్సుల చివరి విడత కౌన్సెలింగ్ ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ: ఈనెల 15 నుంచి వివిధ లా కోర్సుల చివరి విడత కౌన్సెలింగ్ ప్రారంభంకానున్నట్లు టీజీ సెట్స్ అడ్మిషన్స్-2026 కన్వీనర్ ప్రొ.పాండురంగారెడ్డి ఆదివారం తెలిపారు. ఎల్ఎల్బీ 3 సం, 5 సం., ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు టీజీలాసెట్, పీజీఎ ల్ సెట్-2026లో అర్హత సాధించిన అభ్య ర్థులు ఈ నెల 15, 16, 17 తేదీలలో ఆన్లై న్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ నె ల 19 నుంచి 21 వరకు వెబ్ఆప్షన్స్, 25న సీట్లు సాధించిన అభ్యర్థుల జాబితా, 29 నుంచి కాలేజీల్లో రిపోర్టు చేయాలన్నారు.

# DEFENCE, RURAL DEVPT AMONG NEW UG COURSES

## 10 colleges across state to offer the new courses in the first phase

EXPRESS NEWS SERVICE
@ Hyderabad

THE Telangana Council of Higher Education (TGCHE) has introduced undergraduate programmes in emerging and employment-oriented areas in 10 colleges in the state in the current academic year (2026–27), beginning with courses in defence and security sciences and land, agriculture and rural development.

According to TGCHE, the BA in Defence and Security Sciences is being offered in 10 colleges in the first phase across the state. The programme is intended to provide students with specialised exposure to defence-related subjects and create a pool of graduates who could explore opportunities in the expanding defence and aerospace sectors.

The council has also introduced the BA in Land, Agriculture and Rural Development in a few colleges this academic year. The new programmes are being introduced in a phased manner, considering the availability of faculty, curriculum and study material.

Talking to *TNIE*, TGCHE Chairman Prof V Balakista Reddy said, "The council was extending academic support to institutions taking up the new programmes. This includes providing course material, supporting faculty development and facilitating guest faculty wherever required. Since the programmes are being introduced for the first time, existing faculty members are also being trained to handle the new subjects. The Defence and Security Sciences programme will have five subjects. Three will deal with defence-related areas, while the remaining subjects will cover languages and other components."



Rather than introducing the courses across a large number of institutions at once, the council plans to assess their implementation and the response from colleges and students before expanding them further. More institutions are expected to adopt the programmes in the coming academic years.

The move comes as higher education institutions are increasingly being encouraged to offer programmes linked to emerging sectors and changing employment requirements. The council is also working on integrating artificial intelligence into teaching and learning, including the development of AI tutors.

Courses in areas such as maritime technology and space technology are also being considered for introduction in the 2027-28 academic year. The proposed expansion is expected to depend on the availability of trained faculty and academic infrastructure, as well as the experience gained from implementing the new programmes in the first set of colleges, he added.

### ROBOTIC SURGERY TRAINING MAY BE MANDATORY FOR PG STUDENTS

Hyderabad: Health Minister Damodar Rajanarasimha said the Telangana government was considering a proposal to introduce six months of mandatory training in robotic surgery for postgraduate medical students. He was speaking at the state-level multi-speciality robotic surgery workshop at the Marri Chenna Reddy Telangana Institute of Medical Sciences (MCR TIMS), Sanathnagar, on Sunday. Rajanarasimha said the government would approach the National Medical Commission (NMC) for permission to incorporate the training into the three-year postgraduate programme. The proposal is part of the state's plan to create a trained pool of surgeons as it expands robotic surgery services across government hospitals. The government is examining a hub-and-spoke model as well as the possibility of establishing robotic surgery facilities at the district level, he added. Narendra Kumar, director of MCR TIMS, highlighted that surgeons from 35 medical colleges and 47 hospitals were being trained in robotic surgery at Nizam's Institute of Medical Sciences (NIMS) and MNJ Cancer Institute. The aim, he said, was to ensure that advanced surgical technology was not restricted to a few tertiary hospitals in Hyderabad. The health minister said Telangana had made significant progress in robotic surgery, with NIMS completing nearly 1,000 procedures.

# సొసైటీ స్థలాలు అమ్మేస్తున్నారు

- కాగితాల్లోనే భూములు.. లీజు భవనాల్లోనే డిగ్రీ కళాశాలలు
- అధికార యంత్రాంగం ఉదాసీనతతో విద్యార్థులకు ఇబ్బందులు




ఈనాడు, హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యం కళాశాల సొసైటీ పేరిట రింగ్‌రోడ్డు సమీపంలో ఎకరం స్థలం చూపింది. ఐదేళ్ల తర్వాత సొంత స్థలంలో భవనం నిర్మించి అందులోకి తరలిపోవాలన్నది విద్యాశాఖ నిబంధన. అయితే ఆ కళాశాల దశాబ్దాలుగా లీజు భవనంలోనే నడుస్తోంది. ఇటీవల ఆ కళాశాలను వేరే వ్యక్తులు కొనుగోలు చేయగా సొసైటీ పేరిట ఉన్న స్థలం ఎన్నో ఏళ్ల క్రితమే అమ్ముకున్నట్లు తేలింది. కేవలం ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో పదుల సంఖ్యలోని కళాశాలల యాజమాన్యాలు సొసైటీ పేరిట చూపిన స్థలాలను అమ్మేసుకున్నాయి. మరికొందరు తమ కుటుంబ సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అటు రాష్ట్ర ఉన్నత విద్యామండలి, ఇటు వర్సిటీ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో అధిక శాతం ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఏళ్ల తరబడి అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి.

## తూతూమంత్రపు తనిఖీలు..

రాష్ట్రంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు 2012 నుంచి నిషేధం ఉన్నా.. గతంలో ప్రారంభ సమయంలో ఐదేళ్లు మాత్రమే అద్దె/లీజు భవనాల్లో నడుపుకొనేందుకు వీలుంది. ఆ లోపు సొంత భవనాలు నిర్మించుకుంటామని అందుకు పట్టణ/నగర ప్రాంతాల్లో ఎకరం విస్తీర్ణం, గ్రామీణ ప్రాంతాల్లో రెండు ఎకరాల విస్తీర్ణమున్న స్థలాలను కళాశాల సొసైటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలి. విచిత్రమేంటంటే.. దశాబ్దాలు గడుస్తున్నా కళాశాలలు సొంత భవనాల్లోకి తరలిపోలేదు. ఓయూ పరిధిలో 450 ప్రైవేటు డిగ్రీ కళాశాలలున్నాయి. వాటిలో 90 శాతం లీజు భవనాల్లోనే నడుస్తున్నాయి. కనీసం 50 నుంచి 100 కళాశాలల యాజమాన్యాలు నాన్ ప్రాఫిట్ సొసైటీ పేరిట ఉన్న స్థలాలను విక్రయించుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రతి మూడేళ్లకు ఒకసారి వర్సిటీలు కళాశాలలను తనిఖీ చేస్తున్నాయి. ఆ సందర్భంగా మౌలిక వసతులతోపాటు భవనం లీజు పత్రాలు, సొసైటీ పేరిట కేటాయించిన స్థలాలు ఉన్నాయో? లేవో? పరిశీలించాలి. అయితే స్థలాలను విక్రయించినప్పుడు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లను తనిఖీల సమయంలో తమకు ఒక రోజు ఇవ్వాలని ముందుగానే కొనుగోలుదారుతో ఒప్పందం కుదుర్చుకుంటున్నట్లు సమాచారం. దాంతో తనిఖీల సందర్భంగా దాన్ని చూపుతున్నారు. ఈ విషయం కొందరు ఆచార్యులకు తెలిసినా.. కళాశాలలు ముట్టజెప్పే మామూళ్లు తీసుకొని మిన్నకుండి పోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అద్దె భవనాల కారణంగా విశాలమైన తరగతి గదులు, ఇతర వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

### పత్రాలను పరిశీలిస్తున్నాం

**- ఆచార్య ఎం.కుమార్, వైస్ ఛాన్సలర్, ఓయూ**

కొన్ని కళాశాలలు సొసైటీ పేరిట ఉన్న స్థలాలను విక్రయించుకుంటున్నట్లు మా దృష్టికి వచ్చింది. అందుకే ఒరిజనల్ ధ్రువపత్రాలతో పాటు స్థలాలను విక్రయించినా ప్రస్తుతం అవి ఎవరి పేరిట ఉన్నాయో తెలుసుకునేందుకు ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లు(ఈసీ)ని కూడా సమర్పించాలని ఆదేశించాం. వాటిని పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కళాశాలలపై చర్యలు తీసుకుంటాం.

# లాసెట్, పీజీ ఎల్‌సెట్ షెడ్యూల్ విడుదల

ఈనాడు, హైదరాబాద్: లాసెట్, పీజీ ఎల్‌సెట్-2026కు సంబంధించిన ప్రవేశాలకు తుది విడత వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను కన్వీనర్ ఐ.పాండురంగారెడ్డి ఆదివారం విడుదల చేశారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ఈ నెల 15-17 వరకు..వెబ్‌ఆప్షన్లు 19-21 వరకు ఇచ్చుకోవచ్చని సూచించారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను 25న ప్రకటిస్తామని..కళాశాలల్లో రిపోర్టింగ్‌కు 29వ తేదీ వరకు గడువు ఉంటుందని తెలిపారు.

# బీఎడ్ రెండో దశ సీట్ల కేటాయింపు

ఈనాడు, హైదరాబాద్: ఎడ్‌సెట్-2026 బీఎడ్ కోర్సుల రెండో దశ సీట్ల కేటాయింపు వివరాల్ని కన్వీనర్ ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి ఆదివారం విడుదల చేశారు. కన్వీనర్ కోటాలో మొత్తం 10,238 సీట్లు ఉండగా.. 9,917 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 7,049 మందికి సీట్లు కేటాయించారు. సీట్లు వచ్చిన అభ్యర్థులు ఫీజు చెల్లించి ఈ నెల 19లోపు సంబంధిత కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు. 21 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

## పీజీఈసెట్‌లో భారీగా మిగిలిన సీట్లు

ఎంఈ, ఎంటెక్, ఎం-ఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన పీజీఈసెట్‌లో సీట్లు భారీగా మిగిలాయి. కన్వీనర్ కోటాలో రెండో విడతలో 3617 సీట్లు ఉండగా 3144 మందికి ప్రవేశాలు ఖరారు చేశారు. మొదటి, రెండు విడతల్లో కలిపి మొత్తం 3495 సీట్లు భర్తీ కాలేదు. మొదటి విడతలో 55% మంది మాత్రమే చేరగా.. రెండో విడతలో ఎంతమంది చేరతారన్నది ఈనెల 16న తేలనుంది.

హైదరాబాద్ • బుధవారం 9 సెప్టెంబరు 2026
ఆంధ్రజ్యోతి

## పీజీఈసెట్ తుదివిడత

# కౌన్సెలింగ్‌లో జాప్యం.!

- సీట్ అలాట్‌మెంట్ రేపటికి వాయిదా

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పోస్ట్ గ్రాడ్యుయేటెడ్ ఇంజనీరింగ్ (ఎంటెక్) కోర్సుల్లో ప్రవేశాల కోసం ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ప్రక్రియలో తీవ్ర జాప్యం నెలకొంది. తాజాగా ఈనెల 10తేదీ సాయంత్రం 5గంటల తర్వాత సీట్ అలాట్‌మెంట్‌ను విడుదల చేస్తామని అధికారులు పీజీఈసెట్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. జూన్ 25న ప్రవేశాల కౌన్సెలింగ్ నోటిఫికేషన్ జారీ అయింది. అయితే, ఆగస్టు 25న ప్రారంభమైన తుదివిడత కౌన్సెలింగ్ షెడ్యూలు మేరకు ఈ నెల 5 సీట్ల కేటాయింపులు ప్రకటించాల్సి ఉంది. నాలుగు రోజులుగా ఎదురుచూస్తున్న అభ్యర్థులకు కేటాయింపులు వాయిదా పడడంతో నిరాశ తప్పలేదు. కౌన్సెలింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయని కారణంగా తరగతులు ఆలస్యంగా ప్రారంభం అవుతున్నాయని, దీంతో తాము ప్లేస్‌మెంట్ అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందని అభ్యర్థులు వాపోతున్నారు.

మన తెలంగాణ
బుధవారం 9, సెప్టెంబర్ 2026

# విద్యాభివృద్ధిలో అధ్యాపకులే కీలకం

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి



మన తెలంగాణ/విద్యానగర్: సమాజంతో మమేకమై విద్యాభివృద్ధి కోసం మరింతగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అధ్యాపకులకు సూచించారు.తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎల్ ఎఫ్) రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులకు సమస్యలు ఉంటాయనీ, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ కు సైతం ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. అదేసమయంలో వృత్తి ధర్మాన్ని పాటించాలన్నారు. టీచర్స్ దేశానికి టార్చ్ బేరర్స్ లాంటి వారనీ, ఉపాధ్యాయుల చేతిలో దేశ నిర్మాణం రూపుదిద్దుకుంటుందనీ గుర్తు చేశారు. డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్, ప్రముఖ ఎంబ్రియాలజిస్ట్ ఉపేంద్ర మాట్లాడిన ఈ సదస్సులో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. విజయ్, జాయింట్ సెక్రటరీ పుట్టపాగ విజయ్, నర్సింహారావు, నచందు, సురేందర్, హైదరాబాద్ కార్యదర్శి అశోక్ రెడ్డి, జావేద్, లెనిన్, రాజన్న, సైదులు సహ అధ్యాపకులు, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభాత
వెలుగు
ఆదివారం | హైదరాబాద్
06.09.2026
www.v6velugu.com

# ఉన్నత విద్యలో సంస్కరణలు, పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలి

○ గవర్నర్ శివప్రతాప్ శుక్లా

**హైదరాబాద్, వెలుగు:** ఉన్నత విద్యారంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా యూనివర్సిటీలు నిరంతరం సంస్కరణలు చేపట్టాలనీ, పరిశోధనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యమివ్వాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రచురించిన 'తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్' (టీజేహెచ్ఈ) వాల్యూమ్2 సంచికను గవర్నర్ ఈ సందర్భంగా విడుదల చేశారు. టెక్నాలజీ, నైపుణ్యాలకు తగినట్లుగా విద్యా విధానాలను పునరుద్ధరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అకడమిక్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేసేందుకు చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు. ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కాంక్లేవ్2026' విశేషాలను చైర్మన్ బాలకిష్టారెడ్డి గవర్నర్‌కు వివరించారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొన్నారు.



**గవర్నర్‌ను కలిసిన హార్టికల్చర్ వర్సిటీ వీసీ**

హార్టికల్చర్ వర్సిటీ వీసీ రాజి రెడ్డి శుక్రవారం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. అక్టోబర్‌లో నిర్వహించనున్న హార్టికల్చర్ వర్సిటీ కాన్వొకేషన్‌కు సంబంధించిన విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో ఉద్యాన రంగం ప్రస్తుత పరిస్థితి, అభివృద్ధి అవకాశాలు, భవిష్యత్ కార్యాచరణపై గవర్నర్‌కు వివరించారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, విద్యా, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల గురించి గవర్నర్‌కు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ భగవాన్ పాల్గొన్నారు.

ఈనాడు
ఆదివారం సెప్టెంబరు 6, 2026

# వర్సిటీలు పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలి: గవర్నర్



జర్నల్‌ను ఆవిష్కరిస్తున్న గవర్నర్. చిత్రంలో వెంకటేశ్, బాలకిష్టారెడ్డి

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యలో పరిశోధన, ఆవిష్కరణలకు ప్రాధాన్యమివ్వాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత విద్యా మండలి ప్రచురించిన తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంచికను శనివారం లోక్‌భవన్‌లో ఆయన విడుదల చేశారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలో పరిశోధనా సంస్కృతి, అకడమిక్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేసేందుకు చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు.

## 26న పరిశోధనా సంస్థలతో సదస్సు...

ఈ నెల 26న హైదరాబాద్‌లో రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కాంక్లేవ్ ఇన్ హైదరాబాద్(రీచ్)ను నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు బాలకిష్టారెడ్డి తెలిపారు. పరిశోధనలు, ఆవిష్కరణలు, సంస్థల మధ్య సహకారం, ఉన్నత విద్య భవిష్యత్‌లో సదస్సులో చర్చిస్తామని పేర్కొన్నారు. అందుకు హైదరాబాద్‌లోని వందకుపైగా పరిశోధనా సంస్థలకు లేఖలు రాశామన్నారు. కార్యక్రమంలో విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, విద్యామండలి ఓఎస్‌డీ రాధాకృష్ణ పాల్గొన్నారు.

మన తెలంగాణ
ఆదివారం 6, సెప్టెంబర్ 2026

# పరిశోధనా సంస్కృతి బలోపేతానికి ఉన్నత విద్యామండలి కృషి అభినందనీయం

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



**మనతెలంగాణ**/హైదరాబాద్ : రాష్ట్రంలో పరిశోధనా సంస్కృతిని బలోపేతం చేయడం, అకడమిక్ ఎక్సలెన్స్‌ను ప్రోత్సహించడం కోసం ఉన్నత విద్యామండలి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అభినందించారు. తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టిజెహెచ్‌ఇ)ను ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్‌లతో కలిసి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శనివారం లోక్‌భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, ఈ జర్నల్ ఉన్నత విద్యా విధానాలపై నిర్మాణాత్మక చర్చలకు దోహదపడుతూ, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్నత విద్యారంగానికి ఒక ప్రముఖ శాస్త్రీయ వేదికగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యారంగంలో పరిశోధన, అకడమిక్ స్కాలర్‌షిప్, సమకాలీన అంశాలపై విజ్ఞాన పూర్వక చర్చలను ప్రోత్సహించేందుకు జర్నల్ ద్వారా చైర్మన్ వి. బాలకిష్టా రెడ్డి, ఆయన బృందం చేస్తున్న కృషిని అభినందించారు. ఉన్నత విద్యకు సంబంధించిన అభివృద్ధి చెందుతున్న సవాళ్లపై పండితులు, అధ్యాపకులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు పరస్పరం చర్చించేందుకు, జ్ఞానాన్ని పంచుకునేందుకు, ఉన్నత విద్యాభివృద్ధికి వినూత్న మార్గాలను అన్వేషించేందుకు ఈ జర్నల్ వంటి అకడమిక్ వేదికలు ఎంతో విలువైన అవకాశాలను కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ, ఉన్నత విద్యారంగానికి గవర్నర్ అందిస్తున్న ప్రోత్సాహం, సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధనా సంసృతిని బలోపేతం చేయడం, అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడం, ఉన్నత విద్యారంగంలో అర్థవంతమైన విధానపరమైన చర్చలకు వేదిక కల్పించడం పట్ల రాష్ట్ర ఉన్నత విద్యామండలికి ఉన్న నిబద్ధతకు ఈ జర్నల్ ప్రతిబింభం అని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, ఆదివారం 6 సెప్టెంబర్ 2026

## ఎర్త్ సైన్స్ వర్సిటీ పరిధిలోకి మధిర కాలేజీ

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అనుమతిచ్చిన మధిర ఇంజినీరింగ్ కాలేజీని సాంకేతిక విద్యాశాఖ వదలించుకోనున్నది. ఈ కాలేజీని సాంకేతిక విద్యాశాఖ నుంచి కొత్తగూడెంలోని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి బదలాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. మధిరలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటుచేస్తూ ఇటీవలే ప్రభుత్వం జీవో జారీచేసింది. సాంకేతిక విద్యామండలికి కేవలం డిప్లొమాలు ఇచ్చే అధికారం మాత్రమే ఉన్నది. కొత్తగూడెంలోని ఎర్త్ సైన్స్ వర్సిటీకి బదలాయించాలని ప్రతిపాదించింది.

## 26న 'రీచ్' కాన్క్లేవ్ : బాలకిష్టారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని యూనివర్సిటీలను రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్లతో అనుసంధానించేందుకు రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కాన్క్లేవ్(రీచ్)ను నిర్వహించనున్నట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 26న జేఎన్టీయూలో ఈ కాన్క్లేవ్ జరుగనున్నట్టు చెప్పారు. శనివారం లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో భేటీ అయిన ఆయన, ఈ కార్యక్రమానికి గవర్నర్‌ను ఆహ్వానించారు. ఉన్నత విద్యా పరిశోధన, ఆవిష్కరణలకు సంస్థాగత సహకారం కోసం ఈ కాన్క్లేవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డీఆర్డీవో, నైపర్, సెస్, సీసీఎంబీ, ఐకార్, టిస్ వంటి వంద సంస్థలను ఆహ్వానించినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా గవర్నర్.. 'తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వాల్యూమ్ –2'ను ఆవిష్కరించారు.

THE HINDU
Telangana
Sunday, September 6, 2026
HYDERABAD



## Governor unveils *Telangana Journal of Higher Education*

Governor and Chancellor Shiv Pratap Shukla on Saturday launched the Telangana Journal of Higher Education (TJHE), Issue-1 (January-June 2026), published by the Telangana State Council of Higher Education (TSCHE). Themed Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps, the international, peer-reviewed journal aims to promote research and discussion on contemporary developments in higher education. Chairman V. Balakishta Reddy, thanking Mr. Shukla for his support, said the journal reflects the Council's commitment to academic excellence and meaningful research.

STATE

DECCAN CHRONICLE | HYDERABAD | SUNDAY | 6 SEPTEMBER 2026

# GOV. UNVEILS HIGHER EDUCATION RENEWAL JOURNAL

DC CORRESPONDENT
HYDERABAD, SEPT. 5

How universities can renew their academic systems, respond to technological and global changes, and strengthen research and innovation constitutes the latest issue of the Telangana Journal of Higher Education (TJHE), released by Governor Shiv Pratap Shukla on Saturday.

The Volume 2, Issue 1 (January-June 2026) issue, titled "Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps," is an international, peer-reviewed biannual journal published by the Telangana Council of Higher Education (TGCHE). It focuses on contemporary issues and emerging developments in higher education.

Releasing the journal, Shukla said academic platforms such as TJHE give scholars, teachers, researchers and policymakers an opportunity to deliberate on emerging challenges, exchange knowledge and explore innovative approaches to advance higher education.The Governor appreciated TGCHE chairman Prof. V. Balakista Reddy and his team for promoting research, academic scholarship and informed discourse through the journal. He also appreciated the council's initiatives to strengthen research culture and academic excellence in Telangana.

Shukla expressed the hope that TJHE would contribute to "evidence-based research and policy dialogue" and emerge as a significant scholarly platform for higher education in Telangana and beyond.

Reddy said the journal reflected TGCHE's commitment to strengthening research culture, promoting academic excellence and facilitating meaningful policy dialogue in higher education. TGCHE secretary Prof. Sriram Venkatesh was also present.

Reddy also briefed the Governor about the Research Education Advancement Conclave in Hyderabad.

THE NEW SUNDAY EXPRESS
TELANGANA
HYDERABAD
SUNDAY 06.09.2026

# TJHE volume on higher education reforms released

ENS @Hyderabad

GOVERNOR and Chancellor Shiv Pratap Shukla released the second volume, first issue (January-June 2026) of the Telangana Journal of Higher Education (TJHE), brought out by the Telangana Council of Higher Education (TGCHE).

Themed "Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps," the international, peer-reviewed bi-annual journal focuses on contemporary issues and emerging developments in higher education.

Shukla said platforms such as TJHE would enable scholars, and policymakers to deliberate on emerging challenges.

ఆదివారం । 6 । సెప్టెంబర్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# సెంటర్ అ'టెన్షన్'

**లీకేజీలకు ఆస్కారం లేని పరీక్ష కేంద్రాల కోసం వేట**

**ఏఐసీటీఈకి లేఖ రాసిన ఎన్టీఏ**

**సెంటర్ల వసతులపై పూర్తి సమాచారం ఈ నెల 15లోగా ఇవ్వండి**

**అన్ని వర్సిటీలు, కాలేజీలకు ఏఐసీటీఈ ఆదేశాలు**

**పది అంశాలపై స్పష్టమైన ఆరా**



సాక్షి, హైదరాబాద్: జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. నీట్ పేపర్ లీక్, తాజాగా జైపూర్‌లో పీజీ నీట్ కేంద్రంలో గందరగోళం, పలు కేంద్రాల్లో తరచూ సాంకేతిక అంతరాయాలు విమర్శలకు దారి తీస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల ఎంపికపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశవ్యాప్తంగా 14 వేల విద్యా కేంద్రాల నుంచి సమగ్ర సమాచారం తెప్పించాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియకు సహకరించాలని అఖిల భారత సాంకేతిక విద్యా మండలిని కోరింది. కంప్యూటర్ ఆధారిత పరీక్షల నిర్వహణకు అనువుగా మౌలిక వసతులున్న విద్యా సంస్థలను గుర్తించి, తమకు జాబితా పంపాలని విజ్ఞప్తి చేసింది. దీంతో ఏఐసీటీఈ దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కాలేజీలకు తాజాగా లేఖలు రాసింది. ఈ నెల 15వ తేదీ లోగా సమగ్ర సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. ఏఐసీటీఈ పాలసీ అండ్ ప్లానింగ్ అకాడమీ బ్యూరో సలహాదారు ఎన్‌హెచ్ సిద్ధ లింగస్వామి ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు.

### ఇవీ ఏఐసీటీఈ కోరిన వివరాలు

పరీక్ష ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండే కేంద్రాలనే నీట్, జేఈఈ వంటి పరీక్షలకు ఎంపిక చేయాలని ఎన్టీఏ భావించింది. గత కొన్నేళ్లుగా ఎదురవుతున్న సమస్యలను ఈ సంస్థ విశ్లేషించింది. వీటి ఆధారంగా మొత్తం పది మౌలిక వసతుల కల్పన ఉన్న సంస్థలనే గుర్తించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 14 వేల కాలేజీలు, వర్సిటీలకు పది అంశాలతో కూడిన సమాచార సేకరణ ప్రతులు అందాయి. ఇందులో ముఖ్యమైన సమాచారం ఈ విధంగా ఉంది.

- సంస్థలో పనిచేస్తున్న కంప్యూటర్ల సంఖ్య
- ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఐటీ మౌలిక వసతులు
- కంప్యూటర్ సిస్టమ్స్ వివరాలు
- నెట్‌వర్కింగ్ సదుపాయాల పరిస్థితి
- ఇంటర్నెట్ కనెక్టివిటీ సామర్థ్యం
- విద్యుత్ బ్యాకప్ సదుపాయాలు
- సీసీ కెమెరాలు, ఇతర అనుబంధ భద్రతా సౌకర్యాలు
- ఖాళీగా లేదా ప్రస్తుతం వినియోగంలో లేని స్థలం
- ఆ స్థలాన్ని ప్రత్యేక సీబీటీ పరీక్షా కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం ఏ మేర ఉంది

### తరచూ ఎదురయ్యే సమస్యలు

ఈ మధ్య ఎన్టీఏ నిర్వహించిన పలు జాతీయ స్థాయి పరీక్షల్లో అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయాలు, సాంకేతిక సమస్యలు, సాఫ్ట్‌వేర్ లోపాలు వంటి కారణాలతో పరీక్షలు వాయిదా పడటం లేదా కొందరు అభ్యర్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- ఆగస్టు 22న జైపూర్‌లో జరిగిన పీజీ నీట్‌లో విద్యుత్ వైఫల్యం కారణంగా 49 మంది అభ్యర్థులు పరీక్ష రాయలేకపోయారు. వీరికి రీటెస్ట్ నిర్వహించాల్సి వచ్చింది.
- సీయూఈటీ-యూజీ 2026లో సాఫ్ట్‌వేర్ సాంకేతిక లోపం కారణంగా 3,765 మంది విద్యార్థులు పరీక్షకు దూరమయ్యారు. వారికి కూడా మళ్లీ పరీక్ష నిర్వహించారు.

కంప్యూటర్లు మాత్రమే కాకుండా నిరంతర విద్యుత్, నెట్‌వర్క్ సామర్థ్యం, ఇంటర్నెట్ వేగం, పర్యవేక్షణ వ్యవస్థలు అందుబాటులో లేకపోవడమే ఇలాంటి పరిస్థితికి కారణంగా తెలుస్తోంది.



'తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా, బాలకిష్టారెడ్డి తదితరులు

# సంస్కరణలు, పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలి: గవర్నర్

సాక్షి, హైదరాబాద్: ఉన్నత విద్యారంగంలో మార్పులకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు నిరంతరం సంస్కరణలు చేపట్టి పరిశోధన, ఆవిష్కరణలు, జ్ఞాన సృష్టికి ప్రాధాన్యమివ్వాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతను జ్ఞానం, నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయాలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. దేశ నిర్మాణంలో, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రచురించిన 'తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్'రెండో సంపుటి, ఒకటో సంచికను ఈ సందర్భంగా గవర్నర్ ఆవిష్కరించారు. ఈ జర్నల్ ఉన్నత విద్యారంగంలో సమకాలీన అంశాలపై పరిశోధనాత్మక చర్చకు దోహదపడుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, మారు తున్న నైపుణ్య అవసరాలు, ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు తమ విద్యా విధానాలను పునరుద్ధరించుకోవాలని గవర్నర్ సూచించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో పరిశోధనా సంస్కృతి, అకడమిక్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేసేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. సెప్టెంబర్ 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ హైదరాబాద్(రీచ్)'-2026 సదస్సు గురించి బాలకిష్టారెడ్డి గవర్నర్‌కు వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

**గవర్నర్‌తో ఉద్యాన వర్సిటీ వీసీ భేటీ**

సాక్షి, హైదరాబాద్: శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ డి.రాజిరెడ్డి తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లాను శనివారం లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్‌లో నిర్వహించనున్న విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి సంబంధించిన అంశాలను గవర్నర్‌కు వివరించారు. తెలంగాణలో ఉద్యాన రంగం ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై గవర్నర్‌తో చర్చించారు. ఉద్యాన పంటల సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరును వివరించారు.

THE NEW INDIAN EXPRESS

HYDERABAD

TELANGANA

WEDNESDAY 02.09.2026

## Birmingham varsity explores ties with TG varsity

Hyderabad: Representatives of the University of Birmingham on Tuesday met TGCHE Chairman Prof Balakista Reddy to discuss possible collaborations with public universities in the state. The discussions covered student and faculty exchange programmes, joint research and publications, and partnerships in multidisciplinary programmes.



సిద్ధార్థకు అవార్డును ప్రదానం చేస్తున్న టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

# హెచ్‌సీయూ స్పోర్ట్స్ డైరెక్టర్‌కు ధ్యాన్‌చంద్ ఎక్సలెన్స్ అవార్డు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : హెచ్‌సీయూలో స్పోర్ట్స్ డైరెక్టర్ సిద్ధార్థ ఆనందేసికి మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డు-2026 లభించింది. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో క్రీడల అభివృద్ధికి సిద్ధార్థ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ తదితరులు పాల్గొని ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థను పలువురు హెచ్‌సీయూ ఆచార్యులు, అధికారులు అభినందనలు తెలిపారు.

వెలుగు
బుధవారం | హైదరాబాద్
02.09.2026
www.v6velugu.com

# తెలంగాణ వర్సిటీలతో కలిసి పనిచేసేందుకు బర్మింగ్‌హామ్ రెడీ

- టీజీసీహెచ్ఈతో యూకే వర్సిటీ ప్రతినిధుల కీలక చర్చలు



**హైదరాబాద్, వెలుగు:** యూకేలోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్ తెలంగాణ యూనివర్సిటీలతో కలిసి పనిచేసేందుకు ముందుకు వచ్చింది. విద్య, పరిశోధన, అత్యాధునిక సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకునే దిశగా ఆ వర్సిటీ ప్రతినిధులు తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ ఈ)తో జరిపిన చర్చలు ఫలించాయి. బర్మింగ్‌హామ్ వర్సిటీ డిప్యూటీ ప్రోవైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ మార్క్ లీ, ఆ వర్సిటీ గ్లోబల్ రీజినల్ డైరెక్టర్ శ్రీ దేవేష్ ఆనంద్ తదితరులు టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డితో సమావేశమయ్యారు. 125 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ వర్సిటీతో విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి, సంయుక్త పరిశోధనలు, క్లీన్ ఎనర్జీ, ఏఐ గవర్నెన్స్, ఎథిక్స్, స్పోర్ట్స్ సైన్స్, మెడిసిన్ తదితర కీలక అంశాలపై భేటీలో విస్తృతంగా చర్చించారు. ప్రపంచ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కొత్త యూజీ కరిక్యులమ్‌లో తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌లు, నైపుణ్య ఆధారిత కోర్సులు తెస్తున్నామని ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి వారికి వివరించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్ భారత క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని , డిసెంబర్‌లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న రైజింగ్ తెలంగాణ సమిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు.

THE NEW INDIAN EXPRESS

TELANGANA

HYDERABAD TUESDAY 01.09.2026

## TG higher edu journal gets print ISSN

Hyderabad: The Telangana Council of Higher Education (TGCHE) has secured a print ISSN (3139-292X) for its publication, the Telangana Journal of Higher Education (TJHE), from the ISSN International Centre. The journal already has an e-ISSN (3108-0693). With both print and electronic versions now registered with the global ISSN Network and listed on the ISSN Portal, TGCHE said TJHE's international visibility has strengthened.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 1 సెప్టెంబర్ 2026

## సీపీగెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్లో మార్పులు

హైదరాబాద్, ఆగస్టు 31 (నమస్తే తెలంగాణ) : పీజీ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించే సీపీగెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ మార్చారు. రిజిస్ట్రేషన్ గడువును సెప్టెంబర్ 2 వరకు పొడిగించారు. 8 నుంచి 10 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చని, 14న సీట్లు కేటాయిస్తామని ప్రవేశాల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు.

# స్కిల్స్ వర్సిటీలోకి పాలిటెక్నిక్‌ల విలీనం తాత్కాలికంగా నిలిపివేత?

ఈనాడు, హైదరాబాద్: యువతకు నైపుణ్య శిక్షణతోపాటు మెరుగైన ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో పాలిటెక్నిక్ కళాశాలల్ని స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలన్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిసింది. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాల్లో నెలకొన్న సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. ఈ నేపథ్యంలో కమిటీ సిఫార్సుల మేరకు ముందుకు వెళ్లేందుకు తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు సమాచారం. ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్‌లను స్కిల్స్‌వర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ జూన్ 16న సాధారణ పరిపాలన శాఖ జీవో 97 జారీచేసింది. ఇటీవల జరిగిన మంత్రి మండలి ఈ మేరకు ఆమోదం తెలిపింది.

## సందేహాలు నివృత్తి చేసేందుకు...

స్కిల్స్‌వర్సిటీ పరిధిలోకి తీసుకురావాలన్న నిర్ణయంపై పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు, సాంకేతికవిద్య బోర్డు ఉద్యోగులు ఆందోళన వ్యక్తంచేశారు. విలీన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయా సంఘాలు పలుమార్లు కార్మికశాఖ మంత్రి, ఇతర అధికారులతో సమావేశమై చర్చించారు. అయితే విలీనం కారణంగా పాలిటెక్నిక్ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని, అప్రెంటిస్‌షిప్ కింద వివిధ పరిశ్రమల్లో అవకాశాలు వస్తాయని ప్రభుత్వం పేర్కొంది. నెలకు రూ.2వేల స్టైపెండ్ అందిస్తామని స్పష్టం చేసింది. కేవలం విద్యావిభాగం నుంచి శక్తిశాఖలోకి మారుతారని, లేటరల్ ఎంట్రీ, ప్రవేశపరీక్ష ఇతరత్రా వెసులుబాట్లలో ఎలాంటి మార్పులు ఉండబోవని వెల్లడించింది. అధ్యాపకుల ప్రస్తుత పే, పీఆర్‌సీ, ఇతర సర్వీసు నిబంధనల్లో మార్పుల ఉండబోవని తెలిపింది. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడంతోపాటు వారితో చర్చలు నిర్వహించి.. ప్రభుత్వానికి సిఫార్సులు చేయాలని ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఆధ్వర్యంలో అగస్టు 24న సాధారణ పరిపాలనశాఖ జీవో 1239 జారీచేసింది. చర్చలు, అధ్యయనం నిర్వహించి 30 రోజుల్లోగా నివేదిక అందించాలని కోరింది.

## TJHE print edition gets ISSN

**DC CORRESPONDENT**
HYDERABAD, AUG. 31

The Telangana Journal of Higher Education (TJHE), the flagship journal of the Telangana Council of Higher Education (TGCHE), secured a print ISSN, giving its print edition a formal international publication identifier.

The ISSN International Centre has assigned Print ISSN 3139-292X to the journal, which already has e-ISSN 3108-0693, TGCHE said.

It has completed one-and-a-half ye-ars of publication as a peer-reviewed, biannual journal. Its three iss-ues so far have covered Technology and Higher Education; Internationalisation of Higher Education; and Universities in the Twenty-First Cen-tury: Renewal, Reforms and Road-maps.

# TGCHE journal gets print ISSN

**The Hindu Bureau**
HYDERABAD

The Telangana Council of Higher Education (TGCHE) has received the print ISSN, a unique identification code, for its peer-reviewed biannual journal Telangana Journal of Higher Education.

The ISSN International Centre, it said, has confirmed the code as ISSN 3139 292X. The print ISSN complements the journal's existing e-ISSN 3108 0693, and both are recorded in ISSN network.

So far, the journal has published three issues covering Technology and Higher Education, Internationalisation of Higher Education, and Universities in the Twenty-First Century: Renewal, Reforms and Roadmaps. The next issue will focus on AI and Higher Education.

Following allocation of the print ISSN, Telangana Journal of Higher Education has been included in ROAD (Directory of Open Access Scholarly Resources), an aggregation service supported by UNESCO.